అశ్విని	అశ్విని	భరణి	కృత్తిక	రోహి	మృగ	ఆర్ద్ర	పునర్వసు	పుష్యమి	ఆశ్రేష
మఘ	మఘ	పుబ్బ	ఉత్తర	హస్త	చిత్త	స్వాతి	విశాఖ	అనూరాధ	జ్యేష్ఠ
మూల	మూల	పూ.షా	ఉ.షా	శ్రవణం	ధనిష్ఠ	శతభిషం	పూ.భా.	ఉ.భా.	రేవతి
భరణి	భరణి	కృత్తిక	రోహి	మృగ	ఆర్ద్ర	పునర్వసు	పుష్యమి	ఆశ్రేష	మఘ
పుబ్బ	పుబ్బ	ఉత్తర	హస్త	చిత్త	స్వాతి	విశాఖ	అనూరాధ	జ్యేష్ఠ	మూల
పూ.షా.	పూ.షా	ఉ.షా	శ్రవణం	ధనిష్ఠ	శతభిషం	పూ.భా.	ఉ.భా.	రేవతి	అశ్విని
కృత్తిక	కృత్తిక	రోహిణి	మృగ	ఆర్ద్ర	పునర్వసు	పుష్యమి	ఆశ్రేష	మఘ	పుబ్బ
ఉత్తర	ఉత్తర	హస్త	చిత్త	స్వాతి	విశాఖ	అనూరాధ	జ్యేష్ఠ	మూల	పూ.షా
ఉ.షా.	ఉ.షా	శ్రవణం	ధనిష్ఠ	శతభిషం	పూ.భా.	ఉ.భా.	రేవతి	అశ్విని	భరణి
రోహిణి	రోహిణి	మృగ	ఆర్ద్ర	పునర్వసు	పుష్యమి	ఆశ్రేష	మఘ	పుబ్బ	ఉత్తర
హస్త	హస్త	చిత్త	స్వాతి	విశాఖ	అనూరాధ	జ్యేష్ఠ	మూల	పూ.షా	ఉ.షా
శ్రవణం	శ్రవణం	ధనిష్ఠ	శతభిషం	పూ.భా.	ఉ.భా.	రేవతి	అశ్విని	భరణి	కృత్తిక
మృగ	మృగ	ఆర్ద్ర	పునర్వసు	పుష్యమి	ఆశ్రేష	మఘ	పుబ్బ	ఉత్తర	హస్త
చిత్త	చిత్త	స్వాతి	విశాఖ	అనూరాధ	జ్యేష్ఠ	మూల	పూ.షా	ఉ.షా	శ్రవణం
ధనిష్ఠ	ధనిష్ఠ	శతభిషం	పూ.భా.	ఉ.భా.	రేవతి	అశ్విని	భరణి	కృత్తిక	రోహిణి
ఆర్ద్ర	ఆర్ద్ర	పునర్వసు	పుష్యమి	ఆశ్రేష	మఘ	పుబ్బ	ఉత్తర	హస్త	చిత్త
స్వాతి	స్వాతి	విశాఖ	అనూరాధ	జ్యేష్ఠ	మూల	పూ.షా	ఉ.షా	శ్రవణం	ధనిష్ఠ
శతభిషం	శతభిషం	పూ.భా.	ఉ.భా.	రేవతి	అశ్విని	భరణి	కృత్తిక	రోహిణి	మృగ
పునర్వసు	పునర్వసు	పుష్యమి	ఆశ్రేష	మఘ	పుబ్బ	ఉత్తర	హస్త	చిత్త	స్వాతి
విశాఖ	విశాఖ	అనూరాధ	జ్యేష్ఠ	మూల	పూ.షా	ఉ.షా	శ్రవణం	ధనిష్ఠ	శతభిషం
పూ.భా.	పూ.భా.	ఉ.భా.	రేవతి	అశ్విని	భరణి	కృత్తిక	రోహిణి	మృగ	ఆర్ద్ర
పుష్యమి	పుష్యమి	ఆశ్రేష	మఘ	పుబ్బ	ఉత్తర	హస్త	చిత్త	స్వాతి	విశాఖ
అనూరాధ	అనూరాధ	జ్యేష్ఠ	మూల	పూ.షా	ఉ.షా	శ్రవణం	ధనిష్ఠ	శతభిషం	పూ.భా.
ఉ.భా.	ఉ.భా.	రేవతి	అశ్విని	భరణి	కృత్తిక	రోహిణి	మృగ	ఆర్ద్ర	పునర్వసు
ఆశ్రేష	ఆశ్రేష	మఘ	పుబ్బ	ఉత్తర	హస్త	చిత్త	స్వాతి	విశాఖ	అనూరాధ
జ్యేష్ఠ	జ్యేష్ఠ	మూల	పూ.షా	ఉ.షా	శ్రవణం	ధనిష్ఠ	శతభిషం	పూ.భా.	ఉ.భా.
రేవతి	రేవతి	అశ్విని	భరణి	కృత్తిక	రోహిణి	మృగ	ఆర్ద్ర	పునర్వసు	పుష్యమి

గమనిక : శుభ ముహూర్తమునకుగాని, ఇతర సకల విషయములకు పంచాంగములోని నక్షత్రము జన్మ లేక నామ నక్షత్రమునకు ఎదురు వరుసలో చూచిన శుభ తారలు క్షేమమును కలగుజేయును. మధ్య అనునవి మధ్యమ ఫలమునిచ్చును.

గోచార విభాగము

పరిచయము : మొత్తము ఐదు రకములైన గోచారములున్నవి. అవి నిత్య, సంవత్సర, మూర్తి, వేధ, అంగ గోచారములు సహజముగా అందరు ఒక సంవత్సర గోచారమునే చూచెదరు. రాశుల నిర్ణయములో సౌరమానము ననుసరించు వారికి సౌర మాస రీత్యా మరియు చాంద్రమాసము ననుసరించు మనకు చాంద్రమాస రీత్యా బేధము కనిపించును. మన ప్రాంత నిర్ణయానుసారము చాంద్రమాసమును బట్టి ఏర్పడిన రాశులనే జన్మ లేక నామ రాశులుగా యోచించి ఫలితములు చూచుకొనవలెను. చంద్రుడు సుమారు రెండున్నర రోజుల కొకసారి రాశి మారును. కాని సూర్యుడు ఒక మాసము వరకు ఒకే రాశిలో యుండును. అయితే సూర్యుడు రాశిలో యున్నప్పుడు జననమొందిరో అదియే జన్మరాశిగా కొందరు నిర్ణయించి ఫలితములు వ్రాయుదురు. కాని ప్రాంతీయ ఆచారమును అనుసరించి చూచుట శ్రేయస్కరము.

తారాబలము : సమస్త కార్యములకు తారాబలముల నెఱుంగు విధము చెప్పబడును. జన్మనక్షత్రముగాని లేక నామనక్షత్రముగాని ఆ నక్షత్రము మొదలుకొని నిత్య నక్షత్రమువరకు లెక్కించి ఆ సంఖ్యను తొమ్మిదిచే భాగింపగా మిగిలిన శేషము ముందు జెప్పబోయెడి జన్మతార మొదలగు ఆ తొమ్మిది తారలు జన్మతార, సంపత్తార, విపత్తార, క్షేమతార, ప్రత్యక్తార, సాధనతార, నైధనతార, మిత్రతార, పరమమైత్ర తారయని చెప్పబడెను.

జన్మతార దేహకష్టములను సంపత్తార సంపదయును, విపత్తార దారిద్ర్యమును, క్షేమతార కుశలమును, ప్రత్యక్తార ప్రయోజన హానిని, సాధనతార ప్రయోజన సాధనమును, నైధన తార మరణమును, మిత్రతార సుఖ సంపదలను, పరమమైత్రతార లాభమును కలుగజేయును.

తారా దోష పరిహార దానాని : పైన చెప్పబడిన తొమ్మిది తారలలో మొదటిదగు జన్మతారయును మూడవది విపత్తారయు, ఐదవదగు ప్రత్యక్తారయు, ఏడవదియగు నైధన తారయు ఈ నాలుగు తారలు అశుభకరములనియు నీ తారాదోష పరిహారార్థము జన్మతారకు శాకము, విపత్తారకు గుడము, ప్రత్యక్తారకు లవణము, నైధనతారకు తిలసహితంబగు సువర్ణమును, బ్రాహ్మణునికి దానమీయవలయును.

చంద్రబలము : జన్మరాశి మొదలుకొని చంద్రుడున్న రాశివరకు లెక్కించిన సంఖ్యచే ద్వాదశ రాశులయందు సంచరించు చంద్రుడిచ్చు శుభాశుభములు తెలియబడును.

పైన చెప్పిన క్రమము జన్మరాశి మొదలుకొని చంద్రరాశివరకు లెక్కించిన సంఖ్యలో జన్మరాశికి 2-9-5 సంఖ్యలుగల స్థానములందున్న చంద్రుడు శుక్లపక్షమునందును, 4-8-12 స్థానములందున్న చంద్రుడు కృష్ణపక్షమునందు, 1-3-7-10-11 స్థానములందున్న చంద్రుడు రెండు పక్షములందును శుభకరుడనియు, ఇందుకు వ్యత్యయము గానున్న చంద్రుడు అశుభకరుడనియు చెప్పబడియున్నది.

స్త్రీకి పెనిమిటి యుండగా స్వాతంత్ర్యముండనట్లే శుక్లపక్షమునందు వృద్ధి చంద్రుడగుటవలనను, తారకు బలములేనందునను, శుక్లపక్షమందు చంద్రబలము, కృష్ణపక్షమందు తారా బలములు ముఖ్యములు. కృష్ణపక్షమందు తారయొక్క బలము గ్రహించదగినది ఏమనగా భర్త మిక్కిలి బలహీనుడుగనున్న, ప్రయాణము వెళ్ళిన వాడైనను గృహసంబంధమైన సమస్త ధర్మములను భార్యయే చేయును. స్త్రీ పురుషులకు తారాబల గ్రహబలము ముఖ్యతను చెప్పబడును. పురుషులకు సూర్యబలము, స్త్రీలకు గురుబలము, స్త్రీ, పురుషులకు తారాబల, చంద్రబలములును ముఖ్యమైనవని చెప్పబడెను.

సంవత్సర గ్రహచార ఫలములు (12 స్థానములలో నవగ్రహముల ఫలితములు)

సూర్యుడు : 1. మనోసంకటము, అకాల భోజనము, బంధు, మిత్ర, సాధు విరోధము, శరీర అలసత్వము; 2. నీచులతోను, దుర్మార్గులతో కలయిక, తలనొప్పి, వ్యవసాయ, వ్యాపారములలో నష్టము; 3. ఆరోగ్యము, మనోల్లాసము, బంధు మిత్ర సమాగమము, ధనప్రాప్తి, పుత్ర సౌఖ్యము, ఇష్టకార్యసిద్ధి; 4. హృదయ వేదన, ఇంటిలో కలహము, ప్రయాణ విఘ్నములు, సుఖము లేకుండుట, అకాల భోజనము; 5. సోమరితనము, హృదయ సంకటము, ధననష్టము, స్నేహితులచే కష్టము, బుద్ధి మాంద్యము. 6. సౌఖ్యము, యత్నకార్యసిద్ధి, శారీరక సుఖము, సంతోషము, వస్తు వాహన, వస్త్ర లాభము, ధన ధాన్యాది లాభము; 7. బంధు మిత్ర ద్వేషము, భార్యాపీడ, పుత్ర అనారోగ్యము, ఉత్సాహ భంగ కార్యములు; 8. శత్రు కలహము, దుష్టకార్య దోషము, ప్రయాణ బాధ, దుఃఖ సంభాషణ శ్రవణము, మానసిక వ్యధ; 9. ఆకస్మిక కలహము, అనుకోకుండా ద్రవ్యనష్టము, పుణ్యానాశనము, నష్టము, ద్రవ్యము తగ్గిపోవును. మనోవిచారము; 10. ద్రవ్యలాభము, ఆరోగ్యము, బంధుమిత్ర సమాగమము, రాజ గౌరవము,సౌఖ్యము; 11. శుభకార్యలాభము, ధనప్రాప్తి, శారీరక మానసికారోగ్యము, ఆనందము, సుఖము; 12. స్థానచలనము, బంధు అనారోగ్యము, ద్రవ్యనష్టము, ప్రాణాపాయస్థితి, దుఃఖము.

చంద్రుడు : 1. శరీర సుఖము, ఆరోగ్యము, సంతోషము, ద్రవ్యలాభము, గౌరవము, భోజనసౌఖ్యము, మనోల్లాసము; 2. మనోక్లేశము, ధనవ్యయము, వస్తునష్టము, అనారోగ్యము, సకల దోషములు కలుగును; 3. ద్రవ్యలాభము, వస్త్రప్రాప్తి, మానసిక సౌఖ్యము, ధైర్యము, స్త్రీ సంభాషణము, తృప్తి, ఆనందము; 4. బుద్ధి భ్రంశము, బంధువైరము, మనోచాంచల్యము, యత్నకార్య భంగము, ఆందోళన; 5. వాతరోగం, సోమరితనం, మనోవ్యధ, భయం, ధన, వస్తు, వాహన నష్ట సంభవం; 6. స్వస్థాన ప్రాప్తి, ఆరోగ్యము, ధనలాభము, కీర్తి సంతోషము, పుణ్యాకార్య లాభము, శుభకార్య జయము; 7. మానసిక ప్రశాంతత, గౌరవ మర్యాదలు, సౌభాగ్యము, ధనలాభము, శారీరక సౌఖ్యము, సంతోషము; 8. అజీర్ణము, దుఃఖము, బాధ, మోకాళ్ళ నొప్పులు, మనోవేదన, దోషాహార భోజనము, ప్రయాణములు; 9. వస్తు నష్టము పుత్రవైరము, విదేశీ వాసము, అనారోగ్యము, అలసట, ఉద్యోగ ఇబ్బందులు, పోట్లాటలు; 10. ఇష్టసిద్ధి, ఆరోగ్యము, బంధు మిత్ర సమాగమము, సంతోషము, యత్నకార్యసిద్ధి; 11. మానసిక సౌఖ్యము, ఆనందము, ధన, వస్తు, వాహన, వస్త్ర లాభములు,శుభకార్య ప్రాప్తి, ధాన్యలాభము; 12. మనోక్లేశము, అవమానము, బంధుజన ద్వేషము, ధననష్టము, శరీర అలసత్వము, ప్రమాదములు.

కుజుడు : 1. అనారోగ్యము, కత్తితో గాయము, భార్యా, బంధు విరోధములు, దుష్టులతో బాధలు,దుఃఖము; 2. శరీర హాని, మనోక్లేశము, సర్వకార్య భంగము, దుర్మార్గ సహవాసము, భయము; 3. ధనలాభము, ఆరోగ్యము, అభీష్టప్రాప్తి, సుఖము, ధాన్య, వస్త్ర లాభము, శుభకార్యసిద్ధి; 4. భాగ్యహాని, క్రూర భయం, బంధు విరోధము, ద్రవ్యనాశనము, అనారోగ్యము అలసట; 5. అనారోగ్యము, అకాల భోజనము, దుష్ట కార్య యత్నము, దుఃఖము, మానసిక వత్తిడి; 6. ధన, భూ, వస్త్ర

లాభము, కీర్తి, మనోల్లాసము, పుణ్యాకార్యసిద్ధి, సంతోషము; 7. అన్న, వస్త్రముల లోటు, బంధువైరము తద్వారా మనోక్లేశము, దుష్ట సంభాషణ శ్రవణము; 8. దేశాంతర వాసము, కార్యహాని, దగ్గు దమ్ము, స్థాన నాశనము, ఋణబాధలు, మానసిక చింత; 9. శారీరక అనారోగ్యము, అజీర్ణము, స్థాన భ్రంశము, కడుపునొప్పి, దుఃఖము, ద్వేషము, ధననష్టము; 10. సదా క్లేశము, వ్యాధి, వృధా ప్రయాణములు, ఆహారలోపము, వృత్తిలో పని వత్తిడి, గాయములు; 11. ఆరోగ్యము, ద్రవ్యలాభము, సంతోషము, వస్త్రలాభము, యత్నకార్యసిద్ధి, ధైర్యము; 12. పరదేశవాసము, మానసిక అనారోగ్యము, బంధు ద్వేషము, ధననాశనము, శారీరక బాధ, వృధా ప్రయాణములు;

బుధుడు : 1. బుద్ధివైకల్యము, బంధు వైరము, అకాలభోజనము, పోట్లాటలు, దుర్మార్గ సహవాసము; 2. నవరత్నముల ద్వారా ద్రవ్యప్రాప్తి, సుఖము, ఆరోగ్యము, సత్సంగము సదాచారము; 3. ద్రవ్యనాశనము, రాజకోపము, బంధు విరోధము, మతిమరపు సోమరితనము, మనఃక్లేశము; 4. మాతృసౌఖ్యము, సంతోషము, ధన ధాన్య వస్త్రలాభము, యత్నకార్యసిద్ధి; 5. అత్యుష్ణ బాధ, అపమృత్యు, పిత్త వాతాది దోషము, మరణ భీతి, అకస్మాత్తుకలహము; 6. ధన, ధాన్య వస్త్ర లాభము, మనోధైర్యము, విద్యాలాభము, వినోదము, సుఖము, సంతోషము; 7. దురదృష్టము, ద్రవ్యనాశనము, అధికార కోపము, సౌందర్యహాని, ఉష్ణబాధ, శారీరక అనారోగ్యము; 8. మనోవ్యధ, భయము, స్వల్ప భోజనము, అనారోగ్యము, అసత్యభాషణము, అనవసర వ్యయము; 9. సోమరితనము, కీర్తి నష్టము, ఇతరులకు హాని కలుగు కార్యములు చేయుట, చెడు పదార్థ భోజనము; 10. అపవాదము, అకాల భోజనము, సంతాపము, బాధ, మానసిక దుఃఖము, ద్రవ్యనష్టము; 11. ఆరోగ్యము, ద్రవ్యలాభము, మనస్సంతోషము, సౌఖ్యము, బంధుమైత్రి, కీర్తి లాభము, అభివృద్ధి; 12. మానసిక సంకటం, కలహములు, దరిద్రము, వృధా ప్రయాణము, వ్యాపార నష్టము, దుఃఖము.

గురుడు : 1. అధికార కోపము, కీర్తిహాని, ఉద్యోగ విరోధము, బుద్ధి భ్రంశము, భాగ్యహాని, భయము; 2. హృదయ సుఖము, యశోవృద్ధి, సౌభాగ్యము, ధనలాభము, ధర్మకార్య జయము, సంతోషము; 3. అధిక శ్రమ, బంధు విరోధము, ద్రవ్యహాని, శారీరక బాధ, ఉద్యోగ కార్యభంగము, పోట్లాటలు; 4. బుద్ధి చాంచల్యము, తేజోహాని, ధననాశనము, దేశ త్యాగము, పరదేశవాసము, వృధా సంచారము; 5. ధనలాభము, ఐశ్వర్యము, యత్నకార్యసిద్ధి, సంతోషము, బంధుసౌఖ్యము, శుభకార్యలాభము; 6. భార్యాపుత్ర కలహము, పుత్రకలహము, చోర భయము, అగ్ని భయము, అధికారభయము; 7. ఆరోగ్యము, అధికార ప్రాప్తి, శరీర భూషణము, ఇష్టకార్యసిద్ధి, వివాహాది శుభకార్యలాభము; 8. చోర, అగ్ని, అధికార భయములు, దేహ బాధలు, గాంభీర్యహాని, కోపము, చికాకు; 9. గృహలాభము, సకాల భోజనము, ఆరోగ్యము వివాహాది శుభకార్య ప్రాప్తి, ధన ధాన్య లాభము; 10. ధాన్య నాశనము, ధనవ్యయము, వృధా సంచారము, భయము, బంధు దూషణము; 11. కీర్తి వృద్ధి, బలము, తేజస్సు, శుభకార్యలాభము, భూ, గృహ ప్రాప్తి సుఖము; 12. శుభకార్య వ్యయము, స్థాన నాశనము, దారిద్ర్యము, వస్తు అమ్మకము, బంధువైరము;

శుక్రుడు : 1. ద్రవ్యలాభము, మనస్సౌఖ్యము, స్త్రీ సౌఖ్యము, యత్నకార్యసిద్ధి, సౌందర్య లాభము; 2. కుటుంబ సౌఖ్యము, ఆరోగ్యము, కీర్తి, శరీర సుఖము, వస్తు, వస్త్ర, భూషణ లాభము; 3. వ్యాపార నష్టము, ధననాశము, శత్రువృద్ధి, వృధా సంచారము, జీవన రాహిత్యము; 4. బంధు సన్మానము, పుత్ర, మిత్ర, కళత్ర, బంధు

సమాగమము, విద్యాలాభము, కీర్తి ప్రతిష్టలు; 5. ధనాదాయము, సౌఖ్యభోజనము, ధాన్యలాభము, ఇష్టకార్యసిద్ధి, సంతోషము; 6. విరోధము, శతృబాధలు, బంధు వైరము, భార్యాపుత్రుల బాధలు, దుఃఖము, మనోవ్యధ; 7. కోపము, విపరీత భయము, కష్టజీవనము, రోగబాధలు, శారీరక చింత, అలసట; 8. గొప్పసుఖము, దుఃఖనాశనము, బంధు, జన, స్నేహితుల కలయిక, అధికార సందర్శనము, ధనలాభము; 9. వస్త్ర, వస్తు, భూషణ లాభము, విశేషారోగ్యము, దైవగురుభక్తి, ఇష్టకార్యసిద్ధి సదాచారము; 10. మనోవ్యాకులత, బలహాని, ధననాశనము, శత్రుభయము, స్త్రీ జన విరోధము, కుటుంబ దుఃఖము; 11. అధిక ప్రకాశము, కీర్తి, ఇష్టకార్యలాభము, ధన, వస్తు, వాహన, వస్త్ర ప్రాప్తి, భోజనసౌఖ్యము, ఆనందము; 12. ఆయుధముల వలన బాధ, చోరభయము, మిక్కిలి కష్టము, యత్నకార్యభంగము, దుఃఖము;

శని : 1. తేజోహాని, మతిభ్రంశము, హృదయవ్యాధి, భయము, అనారోగ్యము, బంధువైరము, దుఃఖము; 2. కార్యనాశనము, వృధా ప్రయాణము, బంధు మిత్ర విరోధము, పాపకార్య చింత, ధననష్టము; 3. కుటుంబ సౌఖ్యము, యత్నకార్యసిద్ధి, స్వస్థల ప్రాప్తి, ఆరోగ్యము, సంతోషము; 4. వాతం వలన బాధ, మానసిక క్లేశము, భయము, స్వస్థానహాని, సంతాన ప్రాప్తి, శరీర పుష్టి క్షీణత; 5. కార్యనాశనము, మనస్తాపము, బంధుజన విరోధము, దుఃఖము, నీచజన స్నేహముద్వారా బాధలు; 6. ధన, ధాన్య లాభము, బంధుమిత్ర సమాగమము, కుటుంబ సౌఖ్యము, గృహనిర్మాణము, సుఖ సంతోషాలు; 7. సమస్త కార్యహాని, రోగబాధలు, ధనవ్యయము, అపమృత్యు భయము, దుఃఖము; 8. మనఃక్లేశము, వ్యాధి, స్వల్ప ధనలాభము, స్వల్ప సౌఖ్యము, కుటుంబ కష్టములు, మానసిక చింత; 9. అధిక దుఃఖముల వలన బాధ, పాపకృత్య యత్నము, ఉద్యోగ విఘ్నము, వ్యవసాయ, వ్యాపార నష్టము; 10. దేహారోగ్యము, ధనలాభము, కుటుంబ సౌఖ్యము, మనోల్లాసము, ఇష్టకార్యసిద్ధి; 12. మనఃక్లేశము, వ్యవసాయ లాభము, అనారోగ్యము, అజీర్ణబాధ, కుటుంబ కలహములు;

రాహు, కేతువులు : 1. భార్యాపుత్ర విరోధము, దేశసంచారము, రోగబాధలు, ధననష్టము, అధిక కష్టములు; 2. సుఖము, ఐశ్వర్యము, దేహ సౌఖ్యము, ధనలాభము, కీర్తి వాక్కఠినము, సంతోషము; 3. మర్యాదహాని, మనోవిచారము, సోదర ద్వేషము, అధిక కష్టము, దుఃఖము, వృధా ప్రయాణము; 4. మానసిక చంచలత, వాతరోగము, స్త్రీ మూలకభయము, ప్రయాణ విఘ్నము, కుటుంబ బాధలు; 5. పుత్ర విరోధము, అధికార లాభము, అకాల భోజనము, కీర్తి, గౌరవ మర్యాదలు అధికము; 6. ధైర్యము, పరాక్రమ బుద్ధి, శతృనాశనము, ఎల్లప్పుడు సౌఖ్యము, శతృవులచే లాభము, భూ, గృహ ప్రాప్తి; 7. ధాన్య లాభము, వృధా సంచారము, చేతులు, పాదముల అనారోగ్యము, కుటుంబ బాధలు; 8. శరీర బాధ, మనోవిచారము, జంతు భయము, అధికార కోపము, ప్రయాణ లాభము; 9. జంతునష్టము, ధనధాన్యనాశనము, ప్రయాణమువలన దుఃఖము, అనుకోని ఆపదలు, దుఃఖము; 10. మనఃక్లేశము, సంతోషము, ఇష్టభోజనము, కర్మసిద్ధి, బలము, శరీర సౌఖ్యము; 11. పశులాభము, భోజన సౌఖ్యము, వస్త్ర, వస్తు, వాహన లాభము, మనోల్లాసము, ప్రయాణ లాభము; 12. దరిద్రము, ధననాశనము, నేత్రబాధ, శతృభయము, సకల కార్యవిఘ్నము, దేశాంతర వాసము.

గోచార ఫలచక్రము

గ్రహం \ స్థానం	1	2	3	4	5	6	7	8	9	10	11	12
రవి	స్థానహాని	భయం	ధనం	కష్టం	చంచలం	శత్రుక్షయం	కార్యలాభం	పీడ	దుఃఖం	కార్యసిద్ధి	లాభం	వ్యయం
చంద్ర	అన్నప్రదం	నాశనం	ద్రవ్యం	హాని	దైన్యం	లాభం	ధనం	రోగం	భయం	సౌఖ్యం	లాభం	శోకం
కుజ	భయం	వ్యయం	ధనం	భయం	కార్యభంగం	ధనం	నాశనం	భయం	రోగం	శోకం	సౌఖ్యం	నాశనం
బుధ	వధ	ద్రవ్యం	భయం	శుభం	నాశనం	శుభం	హాని	ద్రవ్యం	పీడ	సుఖం	ధనం	నష్టం
గురు	భయం	ద్రవ్యం	దుఃఖం	వ్యయం	సౌఖ్యం	శోకం	గౌరవం	రోగం	సౌఖ్యం	దైన్యం	శుభం	పీడ
శుక్ర	క్షయం	ద్రవ్యం	సుఖం	లాభం	సౌఖ్యం	శత్రువృద్ధి	శోకం	లాభం	వస్త్రం	పీడ	ద్రవ్యం	విలాసం
శని	నాశం	క్లేశం	సుఖం	రోగం	నష్టం	సుఖం	దోషం	పీడ	వ్యయం	దుర్బలం	ధనం	అనర్థం
రాహు	హాని	కలహం	ధనం	రోగం	సుఖం	ధనం	వాదం	దుఃఖం	పాపం	వైరం	సౌఖ్యం	హాని
కేతు	హాని	కలహం	ధనం	రోగం	సుఖం	ధనం	వాదం	దుఃఖం	పాపం	వైరం	సౌఖ్యం	హాని

గోచార ఫల నిర్ణయము

ఒక సంవత్సర గోచారము మాత్రమే చూసి, ఫల నిర్ణయము చేయుటకంటే, ఇందులో పేర్కొనబడిన ఐదు విధముల గోచారములనుపయోగించినచో అనుభవమునకు చక్కగా సరిపోవునని గోచార గ్రంథములు తెలుపుచున్నవి. ఫల నిర్ణయమును అనుభవజ్ఞులు మాత్రమే నిర్ణయించెదరు. ప్రస్తుతము ఈ పంచాంగంలో నక్షత్ర గోచార ఫలములు వ్రాయబడుట విశేషము. మున్ముందు పాదగోచార ఫలములు తెలుసుకొనుట కూడా అవసరము.

వృషభ, కలశ శుద్ధి నక్షత్ర వివరములు

(దివ్యజ్ఞాన పే.నెం. 105)

జాతక విభాగము

నక్షత్ర జనన ఫలములు

అశ్వని : 1వ పాదమునందు పితృగండము, శిశువునకు కూడ దోషము. ఈ దోషము 3 నెలల వరకు ఉండును. 2,3,4 పాదములు దోషమైనందున శాంతి సామాన్యము. తండ్రి శిశువు యొక్క ముఖము మంత్రములతో నూనెలో చూపించవలెను.

శాంతులు : హోమ శాంతి, మహన్యాస రుద్రాభిషేకము, నక్షత్రమునకు నవగ్రహ జపదానములును, సువర్ణ దానముతో నివృత్తి చెందును. సామాన్య శాంతి ఆజ్యావేక్షణము చేయవలెను. అశ్వనిలో జన్మించినవారికి బాలారిష్ట దోష భంగమయ్యేనేని రాహుదశలో పాపభుక్తియందు మారకము జరుగును.

పురుష స్వభావము : ధనవంతుడు, శౌర్యవంతుడు, అందగాడు, వినయము, బుద్ధిమంతుడు, సమర్థుడు, గొప్ప శరీరము కలవాడు అగును. అశ్వనిలో జన్మించినవాడు శక్తి సామర్థ్యములు కలవారు. 2,3,4 పాదములలో జన్మించిన కుటుంబాభివృద్ధి చెందును. అలంకార ప్రియుడు, భార్యాబిడ్డల వలన సంతోషించును. త్వరితగతుడు, బలశాలి, స్త్రీ వాంఛ కలవాడు. నిదానంగా ప్రసంగించును. ఈతని జీవనాభివృద్ధి ఉత్తర దక్షిణ దిక్కులందుగాని తూర్పునందుగాని జరుగును. అట్లే గృహము కూడ దక్షిణ వీధి లేక తూర్పు దిశయందు గాని యేర్పడును. పరగ్రామ నివాసి అగును. సద్వంశమునందు జన్మించి యుండును. సామాన్యముగా ఈతడు పెద్దవాడుగా ఉండడు. ఈతని రంగు చామనఛాయ కలిగివుండును. వేడి శరీరము, దీర్ఘాయుష్మంతుడు. చిన్నతనమున వీరికి ఆలస్యముగా మాటలు వచ్చియుండును. పొడుగైనవాడు దుర్జనులను మంచి మార్గమున నుంచును. విద్యా విఘ్నములు స్థిరమైన వసతులు, స్థిరాస్థి అభివృద్ధి చేయును. స్వార్జితము అధికంగా ఉండును. 40 నుండి 45 సంవత్సరముల మధ్య భార్యవలనగాని, కుటుంబము వలనగాని ఇబ్బందులు ఎదురగును. జీవితమును గూర్చి 60 సంవత్సరములలో ఆందోళన, భయము, ఇతరులకు లోబడియుండి మంచివాడనిపించుకొనును. దైవభక్తి ఎక్కువ. మొత్తం మీద ఈ నక్షత్ర జాతకుల జీవితము సుఖముగాను, ఆధ్యాత్మిక దృష్టి కలిగి ముందుకు సాగిపోవును.

స్త్రీ స్వభావము : బలవంతురాలు, అహంకారము కలదియు అగును. వ్యవహారములందు నేర్పు కలది.

భరణి : 1, 2, 4 పాదములు సామాన్య శాంతి చేయించవలెను. 3వ పాదమున పుత్రజననమైన శిశువునకు, తండ్రికిని, పుత్రికా జననమైన శిశువునకు, తల్లికిని దోషము. ఈ దోషము 27 రోజులవరకు ఉండును.

శాంతులు : ఆజ్యావేక్షణము (నూనెలో ముఖము చూపించవలెను) జరిపించవలెను. భరణి నక్షత్రములో జన్మించినవారికి గురు మహర్దశలో లేదా రవి దశ మారకమునిచ్చును. దోషశాంతికి మహన్యాస రుద్రాభిషేకము, నక్షత్ర నవగ్రహ జపదానములు చేయించవలెను.

పురుష స్వభావము : విద్వాంసుడగును. ఆరోగ్యవంతుడు, సత్యమును పలుకును. బుద్ధి కుశలత గలవాడు. శాస్త్రములను ఎరిగినవాడు. అందగాడు, దృఢవ్రతుడు, తలచిన పనిని నెరవేర్చును. చొరవ గలవాడు అగును. సుఖపడును. ప్రయత్న కార్యానుకూల పరుడు, యదార్థవాది. వీరు మిక్కిలి ధైర్యము కలవారు. బలం కలవారు. ప్రజారంజకులు, మంచి వాగ్ధోరణి కలవారు. వేదాంత విషయములను బాగుగా అర్థం చేసుకొనగలరు. సంగీత ప్రియులు, సుందర దేహము గలవారు, చదువుకున్నవారు సాహిత్య ప్రియులు, ధనవంతులు, గుణవంతులు, ధాతు పుష్టి కలవారు. నమ్మినవారిని వీడరు, నిర్లిప్తులు. ప్రాచీన సంప్రదాయములందిష్టత గలవారు. వంశాభివృద్ధిని కోరువారు. కర్మిష్ఠి. 19 సంవత్సరములనుండి లోక వ్యవహారములు తెలిసికొనును. 23వ సంవత్సరములో స్థిరమైన వృత్తిలో ఉందురు. 26వ సంవత్సరమునుండి 40 సంవత్సరముల వరకు సామాన్యమైన యోగదాయకంగా ఉండును. 41 సంవత్సరముల నుండి 53 సంవత్సరముల వరకు అభివృద్ధి బాగుండును. 54వ సంవత్సరములో పేరు ప్రఖ్యాతులు గల పనులు చేయుదురు. 66వ సంవత్సరములో జాగ్రత్త అవసరము. స్త్రీ సుఖాపేక్షులు తనకు ఇష్టమైన వారియింట తనువును వదలుదురు. భూ, గృహ వసతులు కలిగియుందురు. కష్టమునకు తనువు ఇష్టపడదు. ఓర్పు తక్కువ. 24, 27, 30 సంవత్సరములలో స్థిరత్వము, స్త్రీ సుఖము, 33వ సంవత్సరము యోగదాయకము. 42, 44, 48 సంవత్సరములలో గౌరవాభివృద్ధి, భోగ భాగ్యములు పొందెదరు. భరణి వారు ధరణి యేలుదురు. చక్కని ఉపన్యాస ధోరణి కలవారు బాల్యంలో నీటి గుండము కలదు. 1వ పాదము స్థిర చిత్తులు, శత్రు రహస్యములు బయట పెట్టగలరు. పౌరుషవంతులు, బాల్యము అన్యప్రదేశమున లేక ఇతరుల పోషణలో ఉందురు. 20 సంవత్సరముల నుండి నీతి నియమములతో మెలగెదరు. మధ్యరకమైన సంపాదనా పరులు. 25 నుండి 30 సంవత్సరముల వరకు ఎక్కువ ధనార్జన చేయుదురు. తల్లిదండ్రులయందు భక్తి గలవారు. 40 సంవత్సరముల నుండి ఆచార వ్యవహారములు పాటింతురు. 57 సంవత్సరములో ఆధ్యాత్మిక చింతన 62వ సంవత్సరములో గండము. అది గడచిన 82 సంవత్సరముల వరకు జీవింతురు. 2వ పాదము సంపన్నుడు. నీతి నియమములు తెలిసినవాడు. మంచి చెడులను సమంగా అనుభవించుదురు. 14 సంవత్సరములో విద్యా ఆటంకములు, ఎప్పుడు చదువుచున్నాగాని కృతార్థులు కాలేరు. 21 సంవత్సరము స్త్రీలతో పరిచయము. ఆధాత్మిక దృష్టి, తండ్రివైపు వారిని గౌరవింతురు. 28 సంవత్సరముల నుండి అనుకూలించును. 30 సంవత్సరములో అనారోగ్యము. 78 సంవత్సరముల వరకు ఆయుర్దాయము. 3వ పాదము మంచి నిగ్రహము కలవారు. తెలివితేటలు, దైవభక్తి గలవారు. 21 సంవత్సరములలో అధికార ప్రాప్తి, 26

సంవత్సరములో సత్కర్మలు 30 నుండి 46 సంవత్సరముల వరకు యోగదాయకమైనది. మంచి సంపాదన చేయుదురు. ఇద్దరు స్త్రీలతో మెలగుదురు. 58 సంవత్సరముల వరకు ఆయుర్ధాయము. 4వ పాదము కఠిన స్వభావులు, పగ సాధించువారు. గర్విష్ఠి, పెద్దలను నిందించును. వంశాచారములను విడనాడును. సామాన్య విద్యార్జన చేయును. 17 నుండి 21 సంవత్సరముల వరకు అభివృద్ధి కనిపించదు. అందరినీ దూషించును. 21 నుండి 30 సంవత్సరముల వరకు ఆచారవంతుల వలె నటించును. బంధువర్గముతో వైరము, సుఖమును చేజేతులా వదలుకొనువాడు,తీపి వస్తువుల యందు ఇష్టత, అధికారుల వలన భయము లేనివాడు. గుణవతియైన భార్య లభించును.

స్త్రీ స్వభావము : మిక్కిలి సుఖపడును. హాస్యముగా మాటలాడును. తల్లిదండ్రులను గౌరవించును. మనస్థైర్యము కలదియగును. సుఖపడును. చురుకు గలదియగును.

కృత్తిక : 1, 2, 4 పాదములలో జన్మించినవారికి దోషము లేదు. 3వ పాదములో పురుష జననమైన శిశువునకు, తండ్రికిని, స్త్రీ జననమైన శిశువునకు తల్లికిని దోషము. కృత్తిక నక్షత్రమున జన్మించిన స్త్రీని వివాహమాడిన అనంతరము మరిది మరణించును.

శాంతులు : హోమ శాంతి, నక్షత్ర జపము, దానము, ముఖావలోకన చేసేది. కృత్తికా నక్షత్ర జాతకులకు శనిదశ మారకమునిచ్చును. ఈనక్షత్రమున పుట్టినవారికి రోగము వచ్చిన 1వ పాదములో 9 రోజులు, 2వ పాదములో 11 రోజులు, 3వ పాదములో 16 రోజులు, 4వ పాదములో 38 రోజులు అస్వస్థత ఉండును. పత్తి వేరు రోగహారి, ఔషధము, తిలఘృత హోమము, స్వర్ణదానము మొదలగునవి చేయించిన నివారించవచ్చును.

పురుష స్వభావము : మంచి ముఖవర్చస్సు కలవాడును, న్యాయశాస్త్రము తెలిసినవాడును, సమర్థుడును, గంభీర స్వభావము, ప్రజాపాలకుడు అభిమాని యగును. కృత్తికలో జన్మించినవాడు లోన సంతోషము పైకి విచారము చూపుచుండును. తెలివితేటలు కలవాడు. వయస్సు గడిచిన కొద్దీ భాగ్యవంతుడగును. మంచి ఉపకార బుద్ధి కలవాడు. ఇతరులకు సహాయపడును. 35 సంవత్సరములు దాటిన తరువాత ఆకస్మిక ధనప్రాప్తి. సోదరుల ఆస్తి అనుభవించును. సహనశక్తి కలవాడై యుండును. దగ్గరి బంధువర్గము వలన కష్టనష్టములు కలుగుచుండును. సుందర దేహము కలవాడు. పెద్దలయందు గౌరవము కలవాడు. 21వ సంవత్సరములో జాగ్రత్త అవసరము. ఆరోగ్యంతో వయస్సు పెరిగినకొద్దీ వైరాగ్యము కుదురును. బ్రాహ్మణ భక్తి కలవాడు. శత్రువులను లొంగదీసుకొనును. నీతిశాస్త్ర పారంగతుడు. సాటివారియందు దయకలవాడు అధికంగా భుజించుట వీరికి మంచిదికాదు. సచ్ఛీలురు, స్నేహితులను ఆదుకొనువాడు, మంచి ఉపకారబుద్ధి కలవాడు. వేదాంత గ్రంథ పఠనాసక్తి కలవారు, మంచి విద్యనభ్యసించి సాటివారిలో ధీటైన వాడుగా పేరుగాంచును.

స్త్రీ స్వభావము : కీర్తివంతురాలు, తేజోవతి, కోపము అధికము, శ్లేష్మతత్వ శరీరము, గాంభీర్యవంతురాలు, అభిమానవంతురాలు.

రోహిణి : 1వ పాదం మేనమామకును, తల్లికి దోషము, 2వ పాదమున తండ్రికి, తల్లికి, మేనమామకును దోషము, 3వ పాదములో తల్లికి, మేనమామకు దోషము. 4వ పాదమున మేనమామకు దోషము. అందరికి దోషమనియు కలదు.

శాంతులు : కనుక ఏ పాదమునందైనను జననమొందిన యధావిధిగా జపహోమ, మహన్యాస రుద్రాభిషేకము నక్షత్ర, నవగ్రహ, జప, దానములు సువర్ణదానము చేయవలెను. రోహిణి నక్షత్ర జాతకులకు బుద్ధిదశ మారకమునిచ్చును.

పురుష స్వభావము : మంచి రూపవంతుడు, స్థిరబుద్ధి కలవాడు, అభిమాన వంతుడు, సౌఖ్యము, అనుభవించువాడును, రతిప్రియుడును, ప్రియవచనములు పలుకువాడును, నేర్పు కలవాడు, సమర్థుడు అగును. ఈతని శరీరం కాంతివంతమై ఆరోగ్యం కలిగివుండును. మాటపడడు, మితముగా, హితముగా మాట్లాడును. అదృష్టజాతకుడు. ఒక్కొక్కప్పుడు వేడిగా చురుకుగా కూడ మాటాడును. ధర్మబుద్ధి కలవాడు, బంధువృద్ధి కలవాడు. తొందరగా కలహించడు. విషయము వచ్చిన అది తేల్చువరకు ఊరుకొనడు. తల్లిదండ్రులయందు భక్తిభావం కలిగియుండును. 20 లేక 21వ సంవత్సరము స్థిరత్వము కలిగియుండును. 25వ సంవత్సరము నుండి సోదరవర్గంలో అభివృద్ధిని చూచుచుండును. 31వ సంవత్సరములో పుత్ర సంతతి, జీవిత విధానం తెలిసికొని జీవితాభివృద్ధికి పాటుపడుదురు. ఆధ్యాత్మిక తత్వ్వవిచారం పోనుపోను వీరిలో అధికంగా ఏర్పడును. భోగములననుభవించును. ధృఢ ప్రజ్ఞ కలవాడు. చపలత్వము లేనివాడై సద్గ్రంథ పఠనాసక్తి కలవాడగును. 80వ సంవత్సరము వరకు ఆయుర్దాయము.

స్త్రీ స్వభావము : పుత్రులు, పుత్రిక కలగియు, రూపవంతురాలు, కీర్తి ప్రతిష్ఠలు కలదియు, దీర్ఘాయుర్దాయము కలది అగును.

మృగశిర : ఏ పాదమునందు జన్మించినను దోషము లేదు. మృగశిర నక్షత్రజాతకులకు శనిదశ మారకమునిచ్చును.

పురుష స్వభావము : పెద్ద కార్యములు సాధించువాడును, ధనము కలవాడును, మదము కలవాడును, కుటిల స్వభావము కలవాడును, కోపస్వభావము కలవాడు అగును. శతృవులను జయించును, వేదములందు ప్రామాణిక బుద్ధి కలవాడు అగును. వీరు దయార్ధ్ర హృదయులు, చేయు ప్రతి పనియందును ముందు వెనుక ఆలోచించి చేయుదురు. పేదలను ఆదుకొందురు. జాలిగుండె కలవారు. తల్లిదండ్రులయందు భక్తి కలవారు. వాగ్ధాటి కలవారు. పాపభీతి కలవారు. అభిమాన ధనులు, వేదవాఙ్మయమునందును, సంప్రదాయముల యందు ఆదరము కలవారు. మనస్సులో కలిగే భావాలు కార్యరూపంలో చూపించగలరు. 25 సంవత్సరములనుండి దైవబలం వలన అభివృద్ధిలోకి వచ్చెదరు. వీరికి డబ్బున్న సమయముల కంటే డబ్బులేని సమయములు ఎక్కువ. వీరిని ఆ దైవమే కాపాడుచుండును. 34వ సంవత్సరము మంచి అనుకూలమైనది. అధిక ఆదాయము కనిపించును. ఆయుఃప్రమాణము అధికమగును. జాతకమును బట్టి చూసుకొనవలెను. 1వ పాదము ఇతర ప్రదేశములందు మెలగువారు, ధనవంతులు, శతృసంహారకులు. వక్రకోపం గలవారు. స్థూల శరీరులు. 23వ సంవత్సరమున ఉద్యోగప్రాప్తి, మాట మంచి వలన అభివృద్ధిలోకి వచ్చెదరు. అందరికీ ఇష్టమైనవాడుగా ఉండును. ఏదైకా ఒక వృత్తిలో ఉండి దానిని

వదిలి రెండవదానిలో అభివృద్ధి పొందెదరు. వృత్తిలో నష్టపోరు. వీరికంటే భార్య రంగుగా ఉండును. సంతానం కొంత నష్టపోవును. వీరు మాట తడుముకుంటూ సమాధానం చెప్పెదరు. ఆర్భాటము అధికము, అన్య స్త్రీ గమనము, స్త్రీ సౌఖ్యము విశేషముగా ఉండదు. 2వ పాదము సాత్వికులు, సదాచార సంపన్నులు, సత్యప్రియులు. మంచి ముఖలక్షణం కలవారు. వ్యాపార దక్షులు. అధిక ప్రసంగం చేయువారు. బాల్యము 12 సంవత్సరములలోపు జలగండము, బంధుప్రియులు. 16వ సంవత్సరము విద్యాభివృద్ధి ప్రయత్నాలు. 20 సంవత్సరములో పెద్దలు, ఆత్మీయులుగాని గతించెదరు. 25-28 సంవత్సరములలో స్వల్పంగా చిక్కులు, 32 సంవత్సరములనుండి యోగదాయకముగా నుండును. 3వ పాదము జలాభిలాషులు. ప్రసన్నవదనులు, దాపరికము తెలిసినవారు. సద్వంశములో జన్మించినవారు. మంచి గృహ జీవితమును గడుపుదురు. 30 సంవత్సరములో స్థిరాస్తి అభివృద్ధి కలసివచ్చును. సత్యయవాక్కు కలవారు. మంచివారిని ఆదరింతురు. 34 సంవత్సరములో జాగ్రత్త అవసరము. ఎవరికి అప్పు ఇవ్వరాదు. కొందరు బంధువర్గములో మోసగింతురు. కనుక బంధువులను నమ్మరాదు. చిన్నతనంలో విద్యకు ఆటంకము. 4వ పాదము వారి శరీరం మీద కురుపులు, మచ్చలు ఉండును. ద్రోహబుద్ధి లేకుండుట మంచిది. ద్వేషం తగ్గించుకొనిన అభివృద్ధిలోకి వచ్చెదరు. చదువు తక్కువ అనే చెప్పాలి. స్త్రీ సంతానం కంటే పురుష సంతానం అధికము. వీరిలో కొందరు తండ్రిని ద్వేషించుట వలన విడిపోవుదురు. పెద్ద కుమారుని వలన వైరం రావచ్చును. భార్యవలన సుఖము తక్కువ. 48 సంవత్సరముల తదుపరి కలసివచ్చును. మనోబలంతో జీవనం సాగింతురు.

స్త్రీ స్వభాము : సౌందర్యవంతురాలు, గౌరవ ప్రతిష్ఠలు కలది, పుత్రవంతురాలు. ధర్మకార్యములు చేయును.

ఆర్ద్ర : 4వ పాదములో జననమైన తల్లికి దోషము. (గమనిక : 4 పాదమునందలి 8 ఘడియలందు జననమైతే మాతృగండము) మరియు తండ్రి జన్మనక్షత్ర, జన్మలగ్నములందు శిశువు జన్మించితే పితృగండము. ఈ విధంగానే తల్లి సోదరులకును కలుగును. పాద భేదమైన దోషము లేదు.

శాంతులు : నక్షత్ర జపము, ముఖావలోకము, గ్రహదానము చేయవలెను. ఆర్ద్రా నక్షత్ర జాతకులకు గురుదశ లేక శనిదశమాంకము ఇచ్చును.

పురుష స్వభావము : చింత లేనివాడును. శౌర్యము కలవాడును, వ్యాపార సమర్థుడును, చేసిన మేలు మరిచినవాడును అగును. వీరు జగద్విఖ్యాయతి గలవారగుదురు. శాస్త్ర పరిశోధకుడును. అందరికి ఆదర్శప్రాయంగా నుందురు. ధైర్యసాహసములు గలవారు. సత్యశీలురు. క్రయ, విక్రయములందు పేరు పొందిన వారగుదురు. వీరు వ్యాపారవృత్తిని ఆశ్రయింతురు. 1వ పాదములో పుట్టినవాడు ఆచారవంతుడు. ఇంద్రియ నిగ్రహము కలవాడును అయి లోకానుభవము బాగా ఉండును. 2వ పాదము చామనఛాయ రంగుతో బొద్దుగా ఉండును. పట్టుదల గలవాడగును. శనిదశ బాగా యోగించును. 3వ పాదము పొట్టిగా ఉండును. గంభీర

కంఠధ్వని కలవారు. బాల్యం అనారోగ్యంగా ఉండవచ్చును. 4వ పాదమునందు పుట్టినవారు కూడ ఇట్లే ఉండును. అధిక ఖర్చులు చేయును. మమకారము కలవాడై అన్ని వర్గములందు దయ కలవాడై యుండును.

స్త్రీ స్వభావము : కలహ ప్రియురాలు, పాపకార్యములు చేయునది. ఏ పనికిని వెనుకాడనిదియును అగును.

పునర్వసు : ఏ పాదములందు జననమైనను దోషము లేదు.

శాంతులు : విషఘడియ, గ్రహణము మున్నగునవి ఉన్న యెడల శాంతి జరిపించవలెను. పునర్వసు నక్షత్రజాతకులకు బుధదశ లేక శుక్రదశ మారకము ఇచ్చును.

పురుష స్వభావము : పరస్త్రీల కార్యములను చేసిపెట్టువాడును, చెడుబుద్ధి, నైపుణ్యము కలవాడును, శ్రమకోర్చువాడును, అల్పసంతోషి, త్వరితగతిని నడుచువాడును అగును. మేధావంతులు, ధర్మకార్యాసక్తి పరుడు, స్త్రీల స్వభావములు నెరిగినవాడు, వారి పనులను నెరవేర్చుటయందు నేర్పరులు. అల్పసంతోషి మంచిని కోరినవారిని తొందరగా నమ్మరు. వీరిలో లోభత్వము దాగియుండును. చామనఛాయ గల భార్య లభించును. ఒళ్ళు తెలియని ప్రగల్భముల వలన లేనిపోని ఇబ్బందులను తెచ్చికొందురు. బాల్యముగా వృధాగా గడుపుదురు. 30 సంవత్సరముల తరువాత జీవిత విధానమును గుర్తింతురు. 40 సంవత్సరముల నుండి సంపాదన యందు ఆసక్తిని చూపుదురు. కార్య కుశలత గలవారు. 50 సంవత్సరములో అనారోగ్యము, ఔషధసేవ, భోజన ప్రియులు, చిరుతిండి వలన పేగులకు సంబంధించిన వ్యాధులు ఏర్పడును. మొత్తంమీద ఈ నక్షత్రం వారు మంచి అభివృద్ధిలోకి వచ్చెదరు. భార్య తరఫున ఆస్తి కలియును. వీరు రూపవంతులు. అందరికీ సహాయపడుదురు.

పుష్యమి : కర్కాటక లగ్నమున పగలు పుత్రుడు జన్మించిన పుత్ర ప్రమాదము లేక రాత్రి కాలమందు కర్కాటకమున పుత్రిక జన్మించిన మాతృప్రమాదం. 1వ పాదమున ఏ శిశువైనా మేనమామకు దోషము. 2వ పాదంలో పగలు పుత్రుడు జన్మించిన తండ్రికి రాత్రి పుత్రిక జన్మించిన తల్లికి దోషం. 2వ పాదము మధ్యభాగంలో జననమైతే తల్లికి దోషం. 2వ పాదం మధ్యభాగంలో జననమైతే తల్లిదండ్రులకు దోషం. 3 నెలల వరకు ఈ దోషముండును. 4వ పాదము దోషంలేదు. పుష్యమి నక్షత్రమున జననమైన శిశువును 3 మాసముల వరకు తండ్రి చూడరాదని, సువర్ణదానము చేసిన ఆ దోషము తొలగును.

శాంతులు : మహన్యాస రుద్రాభిషేకము, గంధపు చెక్క దానము, హోమశాంతి, పుష్యమి నక్షత్రజాతకులకు శుక్రదశగాని, చంద్రదశగాని మారకమునిచ్చును.

పురుష స్వభావము : అతి కాముకుడును, చక్కని పుష్టి కలవాడును, నిలకడ లేనివాడును అగును. స్థిరబుద్ధి కలవాడును, పరిశుద్ధుడును, ధనము, ధర్మబుద్ధి కలవాడు. బలవంతుడు, ధైర్యము చాలనివాడును అగును. స్థిర స్వభావులు, ఆత్మబలము కలవారు, కోపగుణం, అభిమానవంతులు, తీపి వస్తువుయందిష్టత. మొదట కోపం తరువాత శాంతము. హాస్యప్రియులు, కష్టసుఖములను సమానంగా

చూసెదరు. 70 సంవత్సరముల వరకు ఆయుర్దాయము. చిన్నతనంలో విద్యలో బాగా రాణింతురు. విద్యయందు దీక్ష కలవాడై అభివృద్ధిలోనికి వచ్చెదరు. 20 నుండి 22 సంవత్సరములలో ఉద్యోగప్రాప్తి. గ్రహస్థితి బాగున్న వీరు 87 సంవత్సరముల వరకు జీవింతురు. పరుల ధనమును ఆశించరు. 41 సంవత్సరముల నుండి మంచి యోగదశ ప్రారంభమగును. వీరి యిల్లు పుత్ర, పుత్రికల సంతతితో శోభిల్లును. కళత్ర ధనప్రాప్తి కలదు. వీరు సత్కర్మాసక్తి కలవారు. 1-4 పాదములందు జన్మించిన మధ్యరకమైన జీవితమును గడుపును. ఆయుర్దాయం స్వల్ప దోషములతో కూడియుండును. యుక్తవయస్సు వచ్చిన తరువాత ఆరోగ్యవంతుడగును. 2-3 పాదములందు జన్మించిన కష్టములు పొందవలసి వచ్చును. ఇతరుల పోషణలో ఉండును. స్థిరాస్తి ఉన్నను, ఆదాయము తక్కువగా ఉండును. తిన్న అన్నము జీర్ణం కాకుండగా ఉండవచ్చును. ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం.

స్త్రీ స్వభావము : రూపవతి, ధార్మికురాలు. దేవబ్రాహ్మణ భక్తి, ఐశ్వర్య వంతురాలు, అదృష్టవంతురాలగును.

ఆశ్రేష : ఆశ్రేష 1వ పాదము శుభము. 2వ పాదము శిశువునకు దోషము. 3వ పాదము తల్లికి దోషము. 4వ పాదము తండ్రికి దోషము. అన్నదానము వలన ఇవి శమించును. ఇంకను 2వ పాదమున ధననష్టము, తండ్రికి దోషము.

శాంతులు : ముఖ్యముగా అన్నదానము 1వ పాదము. సామాన్యశాంతి, ఆజ్యావేక్షణము. 2,3,4 పాదములు హోమశాంతి, మహన్యాస రుద్రాభిషేకము, నక్షత్ర నవగ్రహ జపదానములు, సువర్ణ దానము. ఆశ్రేష నక్షత్రమునకు బుధ లేక రాహుదశ మారకము నిచ్చును.

పురుష స్వభావము : సౌందర్యవంతుడు, సౌభాగ్యవంతుడు, పర స్త్రీ ఆసక్తుడు. వ్యసనములకు లోబడును. గూఢముగా అపరాధములు చేయును. చక్కగా మాటనేర్చినవాడు, అభక్ష్య భక్షకుడు. ఆశ్రేషలో జననమైన శిశువును 9 నెలల వరకు తండ్రి చూడరాదని దానికి సువర్ణదానము చేసిన దోషము పోవునని చెప్పిరి. భౌతిక సుఖములందు పొరపాట్లు చేయును. దిద్దుకొనును. పరులపై ఆధారపడి ఉండును. దైవ వరము వలన జనించినవాడు. మమకారము గలవాడు, జీవితాంతము స్త్రీ సౌఖ్యమునకై ప్రాకులాడును. రహస్యముగా అపరాధములు చేయువాడు. వ్యసనాసక్త హృదయుడు. పరుల సహాయమును కోరును. సత్పుత్రులు కలుగుదురు. 20 సంవత్సరములు దాటినగాని ఒక దానియందు స్థిరపడడు. 24 సంవత్సరములలోపు పుత్రసంతతి, 30 సంవత్సరములనుండి భోగముల ననుభవించును. యోగ్యమైన భార్య లభించును. 40 సంవత్సరముల నుండి ధన సంపాదన చేయును. 69 సంవత్సరముల వరకు జీవించును. 1వ పాదములో జన్మించిన వాడు మంచి గుణవంతుడగును. ఇతర సంబంధములుండును. సత్యవాది, మాటా మంచి కలవాడగును. తక్కిన 2,3,4 పాదములు సామాన్య ఫలములు.

స్త్రీ స్వభావము : డంబముగా మాట్లాడును. కలహ ప్రియురాలు, క్రూర స్వభావము కలదియగును.

మఘ : 1వ పాదమునందు జననమైన శిశువునకు తండ్రికి దోషము. 5 నెలల వరకు పితృదోషము. 2వ పాదంలో జన్మించిన దోషం లేదు. 3వ పాదములో పుత్రుడు జన్మించిన తండ్రికిని పుత్రిక జన్మించిన తల్లికిని దోషము. 4వ పాదము దోషం లేదు.

శాంతులు : 1, 3 పాదములకు హోమశాంతి, మహన్యాస రుద్రాభిషేకము, నవగ్రహ దానములు, జపములు, సువర్ణదానము. 2-4 పాదములు సామాన్య శాంతి, ఆజ్యావేక్షణము. మఘలో జన్మించిన వారికి బాలారిష్టములు లేకున్న రాహుదశ మారకము నిచ్చును. 50 సంవత్సరములు ఆయుఃప్రమాణము.

పురుష స్వభావము : క్రూరుడు, బలిసిన చెక్కిళ్ళు గలవాడు. కోపము కలవాడు. పైపై మాటలాడువాడు, సమర్థుడు. దేవతలను, గురువులను పూజించును. తేజోవంతుడు, వాదించుటయందు సమర్థుడునుయగును. సదాచార సంపన్నుడు, వినయ స్వభావుడును, నిత్యము భస్మధారణ చేయువాడు. స్వ మత ప్రియుడు. విద్యావంతుడును, విదేశ, స్వదేశ సంచార ప్రియుడు. సర్వము పరమేశ్వరుడేయని నమ్మువాడు. 80 సంవత్సరములు పైగా జీవించును. 1వ పాదము ఎఱ్ఱని నేత్రములు కలవాడు. పితృవాక్యపరిపాలకుడు. భోగముల ననుభవించును. 70వ సంవత్సరములో భార్యావియోగము ననుభవించును. చివరిదశ అంతగా బాగుండదు. గ్రహ జపాలు అవసరము. 2వ పాదము ధర్మపరుడు, అంగ లోపమున్నను మంచి ప్రజ్ఞావంతుడగును. మహాత్ములను ఆశ్రయించును. 20వ సంవత్సరములో ఉద్యోగప్రాప్తి. 30 నుండి 40 సంవత్సరములలో అదృష్టదశ అని చెప్పవచ్చును. 45 సంవత్సరముల నుండి సంసారంలో చిక్కుకుని దైవచింతన అబ్బును. 3, 4 పాదములు వారికి శుభముగా జరుగును.

స్త్రీ స్వభావము : గౌరవనీయురాలగును, ధనవంతురాలు, గురుదేవతా భక్తి కలది. సుఖవంతురాలగును.

పుబ్బ : (పూ.ఫ.) : ఈ నక్షత్రమున ఏ పాదమందైనను సామాన్యశాంతి అవసరము. అసలు దోషము లేదని కొందరు చెప్పిరి. (నక్షత్ర త్యాజ్యగ్రహము, పితృ, మాతృ నక్షత్రములందును, గ్రహ యుద్ధ పాప గ్రహ సంచారమందును గ్రహణ సమయము లందును శాంతి తప్పదు).

శాంతులు : సామాన్యశాంతి అనగా ఆజ్యావేక్షణము (ముఖావలోకనము) పుబ్బ నక్షత్ర జాతకులకు శని లేక బుధ దశ మారకమునిచ్చును.

స్త్రీ స్వభావము : ఉత్తమ సంతానవంతురాలు, ధనవంతురాలు, శత్రుజయమును పొందునది.

పురుష స్వభావము : తేజోవంతుడు, గుణవంతుడు, దాన గుణము కలవాడు, సమర్థుడును, కార్యాకార్య విచారము నెఱింగిన వాడును, నాట్య శాస్త్రము తెలిసినవాడగును. ఈ నక్షత్రమున జన్మించినవాడు ప్రపంచము మిథ్యయని తెలిసిన వేదాంతియగును. సౌందర్యవంతుడు, ధనవంతుడు, దానగుణం కలవాడై భోగభాగ్యములతో తులతూగును. పెద్ద మేడలు కలవాడు. అధికంగా మాట్లాడడు, ఈ విధంగా 55 సంవత్సరముల వరకు ఉండును. 1వ పాదము వారు వయస్సు నందు మంచి భోగములు అనుభవించును. ఇట్లు 68 సంవత్సరముల వరకు ఉండును. తదుపరి పరోపకారి బుద్ధితో కాలము గడుపుదురు. ఆత్మజ్ఞానము కలవారు. తక్కిన

పాదములవారు సరిసమానంగా ఇట్లేయుందురు. 4వ పాదములో పుట్టినవారు బహుపుత్రులు గలవారై బ్రహ్మద్వేషి అనబడువాడగును. 3వ పాదములో వారు గణితమందు నేర్పరులు.

ఉత్తర : (ఉ.ఫ.) : 1, 4 పాదములందు జననమైన తల్లిదండ్రులకు సహోదరులకు దోషము. 3 నెలల వరకు దోషముండును. 1వ పాదములో జన్మించిన తల్లిదండ్రులకు, 4వ పాదములో సోదరులకు దోషము ఉండును. 2, 3 పాదములలో జన్మించిన సామాన్యశాంతి అవసరము. ఈ నక్షత్రములో జన్మించిన శిశువును 2 మాసముల వరకు తండ్రి చూడరాదు. సువర్ణదానముతో దోషము తొలగును.

శాంతులు : తిల పాత్ర దానముతో దోష పరిహారమగును. దీనికి హోమశాంతి, మహన్యాస రుద్రాభిషేకము, నవగ్రహ దానములు చేయవలెను. ఉత్తర 1వ పాదములో జన్మించినవారు శనిదశలోను, 2, 3, 4 పాదములందు జన్మించినవారు గురు, బుధ దశలలో మారకము జరుగును.

పురుష స్వభావము : భయ స్వభావము కలవాడును, స్త్రీల చేత ప్రేమింపబడువాడును, సద్గోష్ఠిప్రియుడు, పెద్దలను గౌరవించును. దానగుణ శీలుడు, విద్వాంసుడు. 25 సంవత్సరములో స్వాధికారముపై అభివృద్ధిలోనికివచ్చును. సత్యవాది. 64 సంవత్సరములు జీవించును. 1వ పాదము 56వ సంవత్సరములో సన్యసించును. తరువాత 5 సంవత్సరములు జీవింతురు. 20వ సంవత్సరములో వివాహము 3, 4 పాదముల వారు కీర్తిమంతులు అగుదురు. 4వ పాదము వారలకు చివరి దశలో చిక్కులు ఎదురౌను.

స్త్రీ స్వభావము : ఉత్తమమైన సంతానవంతురాలు, ధనవంతురాలు, శతృజయమును పొందునదియు అగును.

హస్త : ఈ నక్షత్రమునకు దోషము లేదని చెప్పవచ్చును. 1, 2, 4 పాదములు దోషము లేదు. 3వ పాదము పుత్రుడు జన్మించిన తండ్రికి పుత్రిక జన్మించి తల్లికి దోషమని చెప్పవచ్చును.

శాంతులు : ఆజ్యావేక్షణము, హస్తలో జన్మించిన వారికి బుధదశ మారక దశ.

పురుష స్వభావము : విద్యనేర్చినవాడును, పరులకు ఉపకారము చేయువాడును, ధనవంతుడును, అందము, ధైర్యము కలవాడగును. భోగభాగ్యముల ననుభవించువాడును. సమస్త విషయములు తెలిసిన వాడును, ధారణాశక్తి కలవాడును, విశ్వాసము కలవాడుగనుందురు. ప్రతి పనియందు నేర్పు కలిగియుందురు. దైవభక్తి, దానగుణము కలవారగుదురు. ఒకప్పుడు డబ్బు కలవాడుగను, మరొకప్పుడు డబ్బు లేనివాడుగను మెలగుచుందరు. 25వ సంవత్సర యోగదశ ప్రారంభం. 40వ సంవత్సరములకు అధికార ప్రాప్తి బాగా యోగించును. పదవిని చేపట్టెదరు. 40 నుండి 72 లేదా 80 సంవత్సరముల వరకు మహాయోగమును అనుభవింతురు. 1వ పాదం ఆచారవంతుడు, అసహనుడు, ఇతరుల హృదయమును బాగా తెలిసినవాడు. ప్రయత్నించిన ప్రతి పనిని సులువుగా నెరవేర్చువాడగును. 20వ సంవత్సరము నుండి అధికార ప్రాప్తి. 30వ సంవత్సరములో పుత్రప్రాప్తి, సుఖశాంతులు కలుగును. ప్రయాణములందిష్టత, సోదరులయందిష్టత తక్కువ. కుటుంబ ఖర్చు అధికం. 2వ పాదం మంచి వారిలో స్నేహం, ధనం నిల్వచేయుదురు. పారమార్థిక చింత కలవారు.

మితవాది, సత్యవాది, శత్రువులు లేనివారు, కాస్త పొట్టివారు, రాహుదశలో వివాహమగును. విద్య సామాన్యం. తల్లిదండ్రులయందు ప్రేమకలవారు.

స్త్రీ స్వభావము : గౌరవవంతురాలు, ఐశ్వర్యవంతురాలు, దేవతాభక్తి, గురుభక్తి కలది. సచ్ఛీలవంతురాలు, సౌందర్యవంతురాలు అగును.

చిత్త : 1వ పాదములో జననమైన తండ్రికి, 2వ పాదములో జననమైన తల్లికి, 3వ పాదములో జననమైన సోదరులకు, 4వ పాదములో జననమైన సామాన్య దోషం, చిత్తా నక్షత్రమున జన్మించిన స్త్రీ వివాహానంతరం తల్లి మరణించును మరియు మగశిశువు పుడితే పితృదోషము.

శాంతులు : 6 నెలల వరకు దోషము. వస్త్రదానము తప్పక చేయించవలెను. రుద్రాభిషేకం, నక్షత్ర జపం, నవగ్రహ దానములు, చిత్తానక్షత్ర జాతకులకు గురువు లేక శని దశలోగాని, బుధ దశలోగాని మారకము జరుగును.

పురుష స్వభావము : చిత్రమగు వస్త్రములు ధరించువాడు, ధనవంతుడు, తేజోవంతుడు, భోగవంతుడు, పండితుడు అగును. ఆత్మగౌరవం కలవారు. పరభార్యాసక్తులు, మంచి నేత్రములు. నీతికుశలురు. కామవాంఛ అధికంగా కలవాడు. సుగంధ ద్రవ్య ప్రియుడు, భోగవంతులు, రూపవంతుడు, ఇతరుల మనస్సుకు అనుకూలంగా ప్రవర్తించువాడు. ప్రియురాలికి హితమైన పనులు చేయువాడు. విద్యావంతుడు. 24వ సంవత్సరము నుండి యథేచ్ఛగా తిరుగువాడు. పెద్దలు గతించిన ఆస్తి సంక్రమించును. కష్టజీవి. 40 సంవత్సరముల వరకు విద్యా వినోదములు, భోగములు అనుభవించును. 63 సంవత్సరముల వరకు జీవన ప్రమాణము. 1వ పాదము మంచి స్వభావము కలవాడు. శూల సంబంధమైన వ్యాధి 40వ సంవత్సరములో వచ్చును. రాజకీయాలలో వర్తించువాడు. 67వ సంవత్సరమున స్వర్గమును పొందును. 2వ పాదము వీరికి కృపణత్వము, పిశునత్వము చేతను, అజ్ఞానముతోను, సత్యపథమును అతిక్రమింతురు. అధిక ఖర్చు కలవారు. 80 సంవత్సరాలదాకా జీవింతురు. 3వ పాదము ధైర్యవంతులు, విద్యావంతులు, బుద్ధిమంతులు, యుక్తులు, చేతనైనవారు. విచక్షణాజ్ఞానము కలవారు, కార్యసమర్థులు, దేశసంచారి, అన్నింటా విజయమును చవిచూతురు. 50వ సంవత్సరాల వరకు యోగదాయకమైనది. 70వ సంవత్సరంలో రజోగుణం తగ్గును. 80 సంవత్సరముల ఆయుర్దాయము. 4వ పాదము బాగా లెక్కలు తెలిసినవాడు, చోరుడు, మాత్సర్యం కలవాడు. తొందర స్వభావుడు, అధిక సంతానం, ధైర్యవంతులు, శత్రుహంతకులు, పనియందు ఫలకాలమున త్యజించువారు.

స్త్రీ స్వభావము : రూపవతి, ఆభరణములు ధరించునది, తల్లిదండ్రుల ఆదరణ పొందునది, సౌఖ్యవంతురాలు.

స్వాతి : ఏ పాదమందు జన్మించినను దోషము లేదు. శుభప్రదము. స్వాతి నక్షత్ర జాతకులకు బుధ లేక రవి లేక కుజ దశలలో లేక కేతు దశలో మారకము జరుగును. 77 సంవత్సరములు జీవింతురు.

పురుష స్వభావము : ధర్మ స్వభావము, సత్యవంతుడు, శౌర్యవంతుడు, క్రయ విక్రయముల యందు సమర్థుడు, కామము కలవాడు, విశేష యాగములు చేయును, విద్యావంతుడు అగును. ధర్మగుణము కలవాడు, స్త్రీ వాంఛ కలవాడు,

స్వతంత్రుడు, ధర్మబద్ధుడు, దేవ బ్రాహ్మణ భక్తి ధర్మార్థ కామములను సాధించువారు. చదువుకొన్నవాడు, మనస్సు అనేక విషయములందు పరిభ్రమించును. సుఖప్రియులు, దాతలు, వ్యాపారంలో నేర్పు, సత్యవాదులు, వక్తలు, ధైర్యవంతులు. 1వ పాదం శాస్త్ర విమర్శకుడు, రజోగుణ ప్రభావము కలవాడు. 40 సంవత్సరముల తరువాత మంచి అధికారం చేజిక్కించుకొనును. ఉన్నత స్థానమున నుందురు. 2వ పాదము బలవంతులు, నిజాయితీ, ధర్మప్రీతి, కాముకులు, మూర్ఖత్వము కూడ కలదు. రహస్య కార్యములు చేయుదురు. 3వ పాదము క్రూరచిత్తులు, టక్కరితనము, శౌర్యం, ధైర్యం కలవారు. ధన వ్యయము చేయుదురు. 4వ పాదము గర్వం వలన అదృష్టాన్ని పోగొట్టుకొన్నడు. 54 సంవత్సరము నుండి బాగుండును. క్రమంగా ఉత్కృష్ట స్వభావము కలవాడై ప్రభావ సంపన్నుడై యుండును. తెలివిగలవారు, సంభాషణా చతురులు, ఎక్కువ గర్వం కలవారు, సద్వ్యాపారము కలవారు, ధనవంతులుగా ఉందురు.

స్త్రీ స్వభావము : కీర్తి ప్రతిష్ఠలు కలది, సత్యమును పలుకునది, శత్రువులను జయించునది, నేర్పుగలది అగును.

విశాఖ : విశాఖ నక్షత్రమునకు శాంతి వసరం లేదు. సామాన్య దోషము ఉండును. ఈ నక్షత్రమున 4వ పాదంలో 8 ఘడియలందు జననమైతే మాతృగండము అని, తండ్రి నక్షత్రమున, జన్మలగ్నమున శిశువు జన్మిస్తే పితృగండమని ఈ విధంగానే తల్లి సోదరులకు కూడ వర్తించును. పాదభేదమున్న దోషము లేదు.

శాంతులు : ఆజ్యావేక్షణము, విశాఖ నక్షత్రంలో జన్మించినవారికి శనిగాని, కేతువుగాని, శుక్రదశలోగాని మారకం జరుగును.

పురుష స్వభావము : సూక్ష్మదర్శి, తెలివిగలవాడు, అసూయాపరుడు, దయకలవాడు, మిగుల దూషింపబడువాడు, ఇంద్రియములను జయించువాడును, ధనవంతుడును, పిసినారితనము గలవాడును అగును. దయగలవారు, జితేంద్రియులు నిందింపబడుదురు. ధనవంతులు, గర్విష్ఠులు, దూరదృష్టి తక్కువ. కలహములు తీర్చెడివారు. మంచి అధికారములో ఉండును. సంఘమునందు గౌరవము కలవాడు, రాజకీయ సంబంధమైన అధికారము కలవాడును, నౌకర్లు కలిగియుండును. వీరికి లక్ష్మి అనుగ్రహము బాగుగా ఉండును. సంస్కారవంతుడు, వయస్సు పెరిగేకొద్దీ ఆకారం కూడ పెరుగుచుండును. ఆయుర్ధాయం 80వ సంవత్సరం వరకు గలదు. 1వ పాదము విద్యాధికులు, వ్యాపారదక్షులు, శాస్త్రవేత్తలు, అనురాగవంతులు, శత్రువులను జయింతురు. 2వ పాదము తమ శక్తి సామర్థ్యములు తామే చెప్పుకుందురు. ఇంగితజ్ఞులు, నీతి నెఱింగినవారు, తగాదాలయందు ఇష్టతగలవారు. 3వ పాదము బలవంతులు, తెలివిగా మాట్లాడుదురు. 40 సంవత్సరము నుండి రాజసకీర్తి వంతుడుగాను, 50 సంవత్సరములో అహితమైన కార్యము చేయును. 77 సంవత్సరాలు జీవించును. 4వ పాదములు 32 నుండి 40 సంవత్సరముల వరకు మంచి యోగదశ అనుభవింతురు. మంచి పుత్రులు కలిగెదరు. రెండు విధములైన ధనార్జన చేయుదురు. 60వ సంవత్సరములో పుత్రాధికారమైన వైభవమును అనుభవింతురు. 63వ సంవత్సరములో అనారోగ్యం, జాగ్రత్త అవసరం.

స్త్రీ స్వభావము : ఈ నక్షత్రమున జననమైన దోషము లేదు. శుభము, పితృమాతృ నక్షత్రములందు జననమైన దోషము కలదు. అనూరాధా నక్షత్రమున

జన్మించిన వారికి బుధ లేక చంద్ర లేక కుజ దశలు మారకము నిచ్చును.

అనూరాధ : ఈ నక్షత్రమున జననమైన దోషము లేదు. శుభము చేకూరును. పితృ, మాతృ నక్షత్రములందు జననమైన దోషము కలదు. అనూరాధ నక్షత్రమున జన్మించిన వారికి బుధ, చంద్ర, కుజ దశలు మారకమునిచ్చును.

పురుష స్వభావము : శూరుడు, రాచ కార్యములందు ఆసక్తి కలవాడు, పరదేశవాసి, స్త్రీలందు ఇష్టతగలవాడు, మంచి రూపవంతుడు, పాపములను నశింపజేసికొనునట్టి పనులను చేయువాడును అగును. భూ గృహ వసతులు గలవాడు. అన్యస్త్రీ వాంఛ, ఇతరులను నమ్మరు. అన్నిటియందు అనుమానం ఎక్కువ, వారు ఏది అనుకుందురో దానియందే వారి ఆలోచనలు సంచరించుచుండును. మొదటగా మనిషియందు ఏ దృష్టి ఏర్పడునో అదే దృష్టితో వారిని చివరి వరకు చూచును. ఈ లక్షణములవల్ల చాలా ఇబ్బందులు పడుదురు. ఆ దృష్టి నుండి వారు మారరు, ఆలోచించరు. శతృసంఖ్య ఎక్కువ. మంచి హోదాలో ఉందురు. వీరు అందరిని శంకించుటయే. సంపాదన కంటే ఖర్చు ఎక్కువ. హోదాలకు పోతే బాధపడక తప్పదు. పిల్లలు అనుకూలింతురు. చివరి దశలో సన్యసించే అవకాశం కలదు. 1వ పాదము ఇంగితం కలవాడు, సదాచార సంపన్నుడు. ద్వికళత్రయోగం కలదు. అన్నదమ్ములుందురు. 16 సంవత్సరాలలో వివాహమయ్యే సూచనలు కలవు. 25వ సంవత్సరములో ఆరోగ్యం అంతగా బాగుండదు, శుక్రునిలో రవిదశ బాగుండదు. 2వ పాదము లలితకళలు నేర్చినవారు దైవారాధనయందాసక్తి కలవారు. 30 నుండి 50 సంవత్సరాలలో అనారోగ్యము ఏర్పడును. నరముల బలహీనత మేధాశక్తి క్షీణించి పోవును. 59వ సంవత్సరములో సంసార సముద్రమును దాటును. 3వ పాదము 20 సంవత్సరము నుండి జాతకము బాగుండును. 38 సంవత్సరములో తన భార్యయందే ధర్మమైన ప్రవర్తన గలవాడై యుండును. 50 సంవత్సరాలు దాటిన తరువాత గృహస్థ ధర్మమును కలిగి ఆధ్యాత్మిక చింతన కలవాడగును. 60 సంవత్సరాల పైన ఆయుర్ధాయము. 4వ పాదము 18 సంవత్సరము నుండి వ్యయముతో నిండియుండును. 70 ఆయుర్ధాయము.

స్త్రీ స్వభావము : మంచి స్నేహితురాండ్రు గలదియు, రూపవతి, ప్రసన్నురాలు, గర్వములేనిది, పతిభక్తి గలది. ధనవంతురాలు, ఆభరణములు ధరించునది అగును.

జ్యేష్ఠ: ఈ నక్షత్రమున జననమైన జ్యేష్ఠా నక్షత్రమును పది భాగములు చేసి వానిలో 1వ భాగమున జననమైతే మాతామహికి (తల్లి తల్లికి) దోషం. 2వ భాగంలో జననమైన పితామహునికి (తండ్రి తండ్రికి) దోషం. 3వ భాగమున జన్మించిన తల్లియొక్క అన్నదమ్ములకును (మేనమామకు) 4వ భాగమున తల్లికి, 5వ భాగమున జాతకునకు, 6వ భాగమున గోత్రికులకు, వంశమునకు, 7వ భాగము తల్లిదండ్రులకు, 8వ భాగము శిశువు యొక్క అన్నకు, 9వ భాగము మామగారికి, 10వ భాగము సమస్తమునకు దోషము. మంగళవారంతో కూడిన జ్యేష్ఠానక్షత్రమున పుట్టిన ఆడపిల్లకు పెద్ద అన్నకు ప్రమాదమగును. జ్యేష్ఠాంతమున రెండు ఘడియలు దోషము. గ్రహశాంతి అవసరం. జ్యేష్ఠ చివరి సమయమునకు కర్కాటక, వృశ్చిక, మీనలగ్న అంతములు దోషములు.

జ్యేష్ఠా నక్షత్రములో జన్మించిన స్త్రీని వివాహమాడిన అనంతరము అన్నకు ప్రమాదమగును. 1వ పాదములో పుట్టిన స్త్రీని వివాహము చేసుకొనిన బావగార్లకు నష్టము. 2వ పాదములో తల్లికి, సోదరులకు, మేనమామకు, 3వ పాదమున శిశువునకు, 4వ పాదమున తండ్రికి దోషము. జ్యేష్ఠలో జన్మించిన వారికి బుధ, రాహు, రవి, చంద్ర దశలలో ప్రమాదము సంభవించును. 87 సంవత్సరములు జీవింతురు.

శాంతులు : ఏ పాదమందు జన్మించినను శాస్త్రోక్తంగా శాంతి జరిపించవలెను. 17 మాసముల వరకు తండ్రి, శిశువుకు దూరముగా నుండవలెను. మహన్యాస రుద్రాభిషేకము, నక్షత్ర నవగ్రహ జపములు, బంగారంతో గో ప్రతిమను దానమీయవలెను.

పురుష స్వభావం : అతి జాగ్రత్త కలవాడు, శ్రమకోర్చువాడు, అసత్యము పలుకుటకు వెనుకాడనివాడు, క్రూర చేష్టలు చేయువాడు, ధనవంతుడు, జాగరూకతతో సంచరించును. సులభ కోపి, యవ్వనమే మహాధనమని వీరి భావన. 10, 20, 30 సంవత్సరములు అనుకూలించవు. జ్ఞానము కలిగిన తర్వాత కష్టమైన జీవితానుభవమును పొందును. మంచి వస్త్రధారణ చేయుదురు. 62 సంవత్సరముల వరకు జీవితము సాగును. 1వ పాదము హాస్యప్రియుడు, నేర్పరి, అభిమానస్తుడు, కీర్తి కోరువాడు, గర్వము కలవాడు, తండ్రి గొప్ప పేరు ప్రతిష్ఠలు కలవాడగును. 30 సంవత్సరములలోపు తల్లికి ప్రమాదము. శుక్రదశ రాజయోగము 20 సంవత్సరములు మంచి ఫలము పొందును. స్త్రీలవలన కొంత లాభము కలుగును. 2వ పాదము విద్వాంసుడు, భోగశాలి, వ్యాధులు కలవాడు. ఉత్సాహవంతుడు, పొదుపరి, ఆదాయమునందే లక్ష్యము కలిగి సర్వసమర్థుడుగా నుండును. చోరభయము, ఋణబాధలుండును. 70 సంవత్సరములు ఆయుర్దాయము. 3వ పాదము అంద వికారము, మంచి బుద్ధిమంతుడు, పశువులయందు దయకలవాడు, ఇద్దరు పుత్రులు. 60 సంవత్సరములకు పైగా జీవించును. 4వ పాదము కోపవంతుడు, సమర్థుడైన గురువు లేక పైకి రాలేడు. నాస్తికుడు, స్త్రీల మాట వినును. క్రమేణ జీవితము సౌఖ్యమంతమైనదిగా మారును.

స్త్రీ స్వభావం : చక్కగా మాట్లాడుట, పెద్దలయందు గౌరవం, భాగ్యము, సోదర పుత్ర ప్రేమ కలిగి కోప స్వభావంగా వుండును.

మూల : 1వ పాదము తండ్రికి, 2వ పాదము తల్లికి, 3, 4 పాదములు ధనహాని. 4వ పాదము కులమునకు కూడా హాని కలుగును. స్త్రీ జన్మించిన మామగారికి హాని, 1వ పాదము పుత్ర జననము తండ్రికి, పుత్రిక జననము పశుహాని. 2వ పాదములో పుత్ర జననమైన తల్లికి, పుత్రిక జన్మించిన సామాన్య సౌఖ్యము. 3వ పాదములో పుత్రుడు జన్మించిన ధననష్టం. పుత్రిక జననము తండ్రి పక్షము వారికి హాని. 4వ పాదమున పుత్ర జననము, సామాన్య దోషము. పుత్రిక జననము మాతృపక్ష హాని. ఆదివారంతో కూడిన మూలా నక్షత్రములో పుట్టినవారికి భర్తకు, తండ్రికి ప్రమాదము.

శాంతులు : ఏ పాదములో ఎవరు జన్మించినను శాస్త్రోక్తంగా హోమశాంతి, మహన్యాస రుద్రాభిషేకం, నవగ్రహ జపములు, దానములు, ప్రత్యేకంగా బంగారు ఎనుబోతు ప్రతిమను దానం చేయవలెను.

పురుష స్వభావం : అభిమానవంతుడు, సుఖవంతుడు, భోగవంతుడు, ధర్మపరుడు, బంధుపోషకుడు, ఎర్రని దేహకాంతి కలవాడు. చోరగుణము కలవాడుగా నుండును. అతి సున్నిత స్వభావులు, దయగలవారు, కుటుంబమునకు, కులమునకును అంకుశము వంటివారు. దైవారాధనా తత్పరులు. ఆధ్యాత్మికచింతన ఎక్కువ. నరముల బలహీనత కలవారు. మానమే ప్రధానంగా కలవారు. బంధు పోషకులు. శౌర్యవంతులు. మంత్రిత్వము వహించెదరు. గౌరవ కుటుంబంలో జన్మించినవారుగా వుందురు. 32 సంవత్సరముల వరకు కష్టములు, తరువాత వయస్సు పెరిగిన కొలదీ తెలివితేటలు అధికమై సంసారమును సుఖవంతంగా చేసుకొనగలరు. 40 సంవత్సరముల వరకు ఆర్జితమైన ధనము వ్యయమగును. 56 సంవత్సరముల నుండి గురుబోధ వలన జ్ఞానవంతులై మోక్షము పొందెదరు. 1వ పాదము తండ్రికి ప్రమాదము. నిత్యము అతికోపంతో ఉందురు. మానరక్షకులు, స్వల్ప విద్యాభ్యాసము, జ్ఞానమధికం. 20 సంవత్సరముల వరకు పిత్రార్జిత నష్టమగును. 30 సం॥ల తర్వాత చేయు పనులు కలసివచ్చును. 2వ పాదము బలమైన శరీరము, వంకర గల నేత్రములు కలిగి 62 సం॥ల వరకు జీవింతురు. 3వ పాదము దుర్జన సాంగత్యము, అహింసలకు పాల్పడెదరు. భార్యా వియోగము, స్వార్జితము, పిత్రార్జితము నష్టము. గృహమందే దేహత్యాగము సంభవించును. 4వ పాదము సంఘ సంస్కర్తలగుదురు. యుక్తశీలురు, సాధు సాంగత్యము, బంధువర్గము అనుకూలించదు. 30 సం॥ల తర్వాత బాగుండును. ధైర్యసాహసములే అభివృద్ధికి కారణమగును. 60 సం॥లో సన్న్యాసయోగం. 70 సం॥ల ప్రాంతంలో మారకము సంభవించును.

స్త్రీ స్వభావం : స్వల్ప సౌఖ్యముకలిగి విద్యా,వివేక వంతురాలై అభిమానంతో ధనసంపాదనయందు ఆసక్తిలేక కోపస్వభావము కలిగియుండును.

పూర్వాషాఢ : పూర్వాషాఢ ధనుర్లగ్నమందు పుష్యమీ, కర్కాటకములయందు, సూర్యోదయ, సూర్యాస్తమయమందు పుత్ర జననము వలన శిశువునకే దోషము. 1వ పాదము పితృదోషము. 2వ పాదము మాతృదోషము. 3వ పాదము శిశుదోషము, ఈ పాదంలో పుత్ర జననము తండ్రికి కూడా దోషమేయగును. 4వ పాదము మేనమామకు దోషము. ఈ నక్షత్రమున జన్మించిన జాతకులకు రవి లేక చంద్ర దశలలో మారకము సంభవించును. ఈ నక్షత్రమునందు జననమైన శిశువునకు మూడు మాసములు తండ్రి దూరంగా వుండవలెను. సువర్ణదానము వలన దోషనివారణయగును.

శాంతులు : ఆజ్యావేక్షణము, నక్షత్ర జపము, దానములు, రుద్రాభిషేకము, హోమశాంతి అవసరము.

పురుష స్వభావం : ప్రసన్న ముఖము, మిగుల వినయము, గో సంరక్షణ, దానము, అభిమానం, కారుణ్యం మొ॥ గుణములు కలిగియుండును. గోబ్రాహ్మణ ప్రియుడు, దైవభక్తికలిగి, ధనార్జన చేయుచూ దాసదాసుని జననములు కలిగి హాస్య చతురముతో కాలము గడుపును. త్యాగబుద్ధి కలిగి దుఃఖము సహించలేనివాడుగా యుండును. అధికారుల హితమును కోరువాడు. స్నేహితులను సంతోషపెట్టువాడు. విద్యావంతుడు, పేరు ప్రతిష్ఠలు కలవాడుగా నుండును. 40 సం॥ల వరకు పేరుతో పాటు ధనసంపాదన యుండును. మంచి మేథావి, గుణవంతుడైన కుమారుడుండును.

1వ పాదము అల్పసుఖము, ఆచార పరాయణత, తల్లియొక్క మంచిచెడులు చూచువాడుగా నుండును. 24 సం॥లు నుండి మంచిమార్గంలో అభివృద్ధిపథాన నుండును. 40 లేదా 50 సం॥లలో స్త్రీ వియోగము కలుగును. 2వ పాదము వారికి విద్య, ఇతర గృహ సంచారము, ఆరోగ్య విషయాలలో జాగ్రత్త అవసరం. జీర్ణకోశ బాధలుండును. 22 సం॥ల నుండి కష్టములు తొలగును. 32 సం॥ల నుండి సంసార జీవితము సుఖంగా సాగును. 66వ సం॥న ఆరోగ్యము బాగుండదు. 3వ పాదమువారికి తల్లిదండ్రులందు అభిమానము, విద్య సామాన్యము, స్త్రీ లోలత్వము, ప్రభుత్వోద్యోగం, 71 సం॥లు ఆయుర్ధాయము కలిగివుండును. 4వ పాదము తండ్రితో ద్వేషము, ఆగ్రహం, అసత్యము, మొదలైన దుర్గుణములుండును. 25 సం॥ల నుండి సౌమ్యము కలుగును. 82 సం॥ల వరకు జీవించును.

స్త్రీ స్వభావము : బంధువులను ఆదరించుట, బలమైన శరీరం, ఆరోగ్యవంతురాలుగా విశాల నేత్రములతో మంచి శీలము కలిగియుండును.

ఉత్తరాషాఢ : ఈ నక్షత్రమున జన్మించినవారికి ఎట్టిదోషము వుండదు. శుభము చేకూరును. ఉత్తరాషాఢ నక్షత్ర జాతకులకు శని లేక బుధ దశ మారకమునిచ్చును. ఏ పాదమందైనను పుత్రుడు లేక పుత్రిక జననంలో దోషము లేదు.

పురుష స్వభావము : పరుల మేలు మరువనివాడు, ధార్మికుడు, శూరుడు, పుత్రవంతుడు, నియమము కలవాడు, రూపవంతుడు, మంచి భార్యకలవాడగును. నేత్రములలో ఆరోగ్యము తక్కువగానుండును. మేధాశక్తి అధికము, చేసిన మేలు మరువనివాడు. ధర్మకార్యములందు ఆసక్తికలవాడు. సూర్య పుత్రుడు, అవమానములను పొందడు. సంసార జీవితము సుఖంగా ఉండును. 68 సం॥ల వరకు ఆయుర్ధాయముండును. 1వ పాదములో జన్మించినవారు శాస్త్రజ్ఞుడు, బుద్ధికుశలుడు, గురువులయందు, పెద్దలయందు భయభక్తులు కలవాడు. స్వధర్మమును మరువనివాడు. 2వ పాదము అవసరమైన పనులు చేయుచూ చెడువారి సహవాసంతో దుర్గుణములను పొందే అవకాశం వున్నది. 25 సం॥ల తర్వాత క్రమేణ మార్పువచ్చును. 3వ పాదము స్థూలమైన శరీరంకలిగి అల్పసంతోషముతో రోగ పీడితుడై ఎక్కువ కాలము జీవించకయుండును. 4వ పాదము శుభములు కలిగి ఎల్లప్పుడూ ఏదొక పనిలో నిమగ్నమై, ఉత్సాహంతో జీవించును. 40 సం॥లో బాధలధికమగును. 91 సం॥ల ఆయుర్ధాయముండును.

స్త్రీ స్వభావము : ధనవంతురాలు, భోగభాగ్యములనుభవించుచూ ఇతరుల హృదయమును సులభంగా గ్రహించును. భర్త ప్రేమను ఎల్లప్పుడూ పొందును.

శ్రవణం : ఈ నక్షత్రమున జన్మించిన దోషము లేదు. శ్రవణా నక్షత్ర జాతకులకు గురు లేక బుధ దశలో మారకము సంభవము.

పురుష స్వభావము : ఔదార్యవంతుడు, శాస్త్రపండితుడు, ధైర్యవంతుడు, విద్వాంసుడు, వాదములు చేయువాడు, ఇతరులను తక్కువగా చూచువాడు. ధనవంతుడు, లలితకళా ప్రియుడు, ధర్మపరుడు, సమస్తమునెరిగినవాడు. తల్లిదండ్రులయందు ప్రేమకలిగి మంచిచెడులు తెలిసియుండును. కుమారులను

ప్రేమగా చూచుచూ రాజకీయంలో ప్రవేశం కలుగును. విద్య సామాన్యము. పెద్ద కుటుంబంలో జీవించును. 19సం॥ల వరకు సామాన్యము. 30 సం॥లో అధికశ్రమ, 40 సం॥లో స్థిరత్వము, 55 సం॥లో అనారోగ్యము. 70 సం॥ల ఆయుర్ధాయముండును. 1వ పాదము కలహప్రియుడు, మందమతి, భోగాసక్తి కలవాడు. 60 సం॥లు ఆయుర్ధాయము. 30 సం॥ల తర్వాత వాహనప్రాప్తి. 2వ పాదము కృశించిన శరీరం, పొడుగైనవారు, సేవకులను ఆకట్టుకుందురు. 29 సం॥ శుభము. ఇద్దరు సత్పుత్రులు. 3వ పాదము నిదానము, పనులలో చొరవ తక్కువ, డబ్బు ఖర్చు ఎక్కువ. సంపాదన కూడా అధికంగా ఉండును. ఎవరినీ విశ్వసించరు. 80 సం॥ ఆయుర్ధాయము. 4వ పాదము డబ్బు ఖర్చు చేయరు, భోగకాంక్ష కలిగి వ్యవసాయ లాభము యుండును. 62 సం॥ల ఆయుర్ధాయము.

స్త్రీ స్వభావము : బుద్ధిమంతురాలు, ధనవంతురాలై దానధర్మములు చేయునదైయుండును.

ధనిష్ఠ : ఈ నక్షత్రములో జన్మించినవారికి కూడా దోషము లేదు. ధనిష్టా నక్షత్ర జాతకులకు గురుదశ మారకమునిచ్చును. రవి లేక శని దశలలో కూడా మారకము సంభవము.

పురుష స్వభావము : ధర్మమందు నిలకడకలిగి, వ్యసనపరుడై, క్రూరుడై, క్షయరోగమును పొందును. రహస్యంగా పాపములు చేయును. శూరుడు, తనకు తెలిసినదే తన అనుభవమని పలుకును. సంఘాభివృద్ధి కలవాడు, అతివాది. 25 సం॥ల వరకు పట్టుదలతో ఉండును. లోకజ్ఞానము పెరిగిన కొలదీ స్త్రీ సహవాసంతో మార్పు కలుగును. 35 సం॥ల తర్వాత భార్యకు దూరమగును. 45 సం॥లో అభివృద్ధి. 1వ పాదము తీక్షణ స్వభావం, విద్యలో ఆటంకములు, ఇద్దరు పుత్రులు కలిగి 57 సం॥ల వరకు సుఖంగా జీవించును. 2వ పాదము సర్వజ్ఞుడు, ధర్మకార్యములందాసక్తి కలిగియుండును. బాల్యదశలో కష్టములనుభవించి 34 సం॥ల తర్వాత సుఖంగా జీవించుదురు. 65 సం॥ల వరకు ఆయుర్ధాయము. 3వ పాదము ఆలోచన తక్కువ, అభిమానమెక్కువ. సామాన్యమైన ఎత్తు కలిగి విద్యాభివృద్ధితో నుండును. 18 సం॥ల నుండి సుఖము లభించును. 68 సం॥ల వరకు ఆయుర్ధాయముండును. 4వ పాదము ఉద్రేక స్వభావం, స్థూలకాయము, సంఘ నాయకత్వం కలిగి 47వ సం॥లో ధన సంపాదన పెరిగి పూర్ణాయుర్ధాయము కలిగియుండును.

స్త్రీ స్వభావము : ధనవంతురాలు, పురాణమందు ఆసక్తికలిగి ధార్మికురాలుగా, భూతదయతో నుండును. పేరు ప్రతిష్ఠలు సంపాదించును.

శతభిషం : ఈ నక్షత్రమున జన్మించిన వారికి దోషము లేకుండా శుభము చేకూరును. ఈ నక్షత్ర జాతకులకు బుధ దశ మారకమునిచ్చును. 77 సం॥ల ఆయుర్ధాయముండును.

పురుష స్వభావము: కుచ్ఛితుడు, భార్యయందు ఆసక్తికలవాడు, కపటి, విశాలమైన అవయవములు కలిగి సుఖంగా ఉండును. దుర్మార్గ సహవాసము చేత దుష్టగుణములు కలిగియుండును. కవిత్వ ధోరణి, రాజకీయ చతురుడు, భూవసతి కలిగియుండును. సంతానము వృద్ధిలోకి వచ్చిన తర్వాత స్వతంత్రుడగును. 1వ పాదము గో బ్రాహ్మణ పూజ చేయుచూ సత్యమునే మాట్లాడుచూ స్థిరమైన బుద్ధి

కలిగియుండును. అభిమానము, స్నేహమును అభిలషించెదరు. 70 సం॥ల వరకు ఆయుర్ధాయము. 2వ పాదము ధైర్యము లేనివారు, భయకంపితులు, పాపభీతిచే పుణ్యకార్యములను ఆచరించువారు. ఏ పనిని కూడా తొందరపడి చేయరు. 50 సం॥ల తర్వాత మార్పు కలుగును. 3వ పాదము పాపచింతన చేత మందబుద్ధి కలిగి పుత్రులయొక్క సలహాలతో కార్యక్రమములు నిర్వహించెదరు. ఉగ్రమైన పనులు చేసెదరు. 75 సం॥ల వరకు ఆయుర్ధాయము కలిగియుందురు. 4వ పాదము స్నేహ గుణము కలిగి పండితులు, యజ్ఞ కార్యములు చేయువారుగా నుందురు. అభిమానవంతులు, ధనవంతులు కూడా అయ్యెదరు. 45 సం॥ నుండి ధనము సంపాదించెదరు. పూర్ణాయుర్ధాయముండును.

స్త్రీ స్వభావము : దానధర్మములు చేయుట, దైవభక్తి, ధనవంతురాలుగా మంచి సంతానము కలిగియుండును.

పూర్వాభాద్ర : ఈ నక్షత్రమున జన్మించిన వారికి స్వల్పదోషముండును. 1,2,3 పాదములలో జన్మించిన వారికి రవిదశ మారకమునిచ్చును.

శాంతులు : ఆజ్యావేక్షణము అవసరం. శాస్త్రోక్తంగా నక్షత్ర జప, హోమ, దానాలు చేయవలెను.

పురుష స్వభావము : వ్యసనపరుడు, స్త్రీ స్వాధీనుడు. అపకారము చేయుచూ పరదూషణచేత అధర్మాసక్తుడై యుండును. శౌర్యవంతుడు, కోపిష్ఠి. చిరాకు ఎక్కువ, తాను మాట్లాడుచున్నది తనకు తెలియకుండా యుండును. అధికారులతో జాగ్రత్తగా నుండును. భార్యాబిడ్డలయందు అధికమైన ప్రేమకలిగి వారి సుఖమునే వాంఛించుదురు. ఇతరులయందు సామాన్య ప్రేమ చూపును. పేరు ప్రతిష్ఠలు సంపాదించెదరు. వీరి పుత్రులు అభివృద్ధిలోకి వచ్చెదరు. 1వ పాదము గొప్ప హోదా, సాధుశీలత్వము, సద్గుణ స్వభావము కలిగియుందురు. 65 సం॥ల ఆయుర్ధాయంతో రాజకీయ జీవితమును గడిపెదరు. 2వ పాదము ప్రసన్నవదనులు, ఎక్కువగా శ్రమించలేరు. కుటుంబ సౌఖ్యంతో స్వతంత్రులుగా జీవించెదరు. 45 సం॥లో ఆస్తిని సంపాదించెదరు. పూర్ణాయుర్ధాయము ఉండును. 3వ పాదము స్వార్థ బుద్ధి, స్థిర సంపాదన, ఇతరులను ద్వేషించుచూ గంభీరంగా నుండెదరు. జీవితంలో రెండవ భాగంలో డబ్బు సంపాదించెదరు. ఇతరులకు నీతి చెప్పుదురే కానీ ఆచరించరు. 70 సం॥ల వరకు ఆయుర్ధాయముండును. 4వ పాదములో గుణవంతుడు, లోకపూజ్యుడు, అనేక ప్రదేశములు తిరుగుచూ కాలాయాపన చేయుదురు. అనేక గృహములుండును.

స్త్రీ స్వభావము : దైవభక్తి, విద్యా వినయము కలిగి ధనవంతురాలుగా అదృష్టమైన సంతానముతో గౌరవమర్యాదలతో జీవించును.

ఉత్తరాభాద్ర : ఈ నక్షత్రమున జన్మించినవారికి దోషములేదు. ఉత్తరాభాద్ర నక్షత్రములో జన్మించినవారికి బుధ, శుక్ర దశలలో కానీ, శని, చంద్ర దశలలో కానీ మారకము సంభవించును.

పురుష స్వభావము : సంతానవంతుడు, ధర్మాసక్తుడు, చక్కగా మాట్లాడువాడు, శత్రువులను జయించువాడు. దృఢమైన నియమాలు కలవాడు. ధైర్య సాహసములు

కలవాడు. కీర్తి కాముకులు. కుటుంబ వ్యవహారములలో శ్రద్ధ తక్కువ కలిగియుందురు. రక్తశుద్ధి తక్కువగా యుండును. 18వ సం॥లో అపాయము, తదుపరి సుఖవంతంగా జీవితము గడుపును. 80వ సం॥ల ఆయుర్ధాయముండును. 1వ పాదము శరీరవ్యాధి ఉండును. చంచలస్వభావులు. సన్నముగా నుందురు. 64 సం॥లు దాటిన తర్వాత ప్రమాదములు సంభవించును. 25 సం॥ల తర్వాత జీవితములో మార్పు కలుగును. రెండవ పాదము ధర్మ సంపాదన, నీతి నియమము కలిగి లోకమునకు ఆదర్శంగా జీవించెదరు. 80 సం॥ల ఆయుర్ధాయముండును. కీర్తి ప్రతిష్ఠలు బాగుగాయుండును. 3వ పాదము ఇతరులను ఇబ్బంది పెట్టకుండా మెలగెదరు. జీవితంలో మార్పును కోరెదరు. సహనం ఎక్కువగా ఉండును. 40 సం॥ల తర్వాత స్థిరపడెదరు. 4వ పాదము కోపమెక్కువగా నుండి, ఇతరులకు దూరంగా ఉందురు. ఆలోచనలు ఎక్కువగా చేయుటవలన అలసిపోయెదరు. అనారోగ్యము సంభవము. 49 సం॥ల తర్వాత యోగదశ.

స్త్రీ స్వభావము : శాంతము, సహనము, ఓర్పు కలిగి ధనవంతురాలుగా మంచి సంతానముతో గౌరవనీయురాలగును.

రేవతి : 1,2,3 పాదములు దోషములు లేవు. 4వ పాదమున పుత్ర జననము. 3 మాసముల వరకు పితృదోషము. 4వ పాదములో పుత్రుడు జన్మించిన తండ్రికిని, శిశువునకు, పుత్రిక జననము తల్లికి, శిశువుకు దోషముండును. రేవతి నక్షత్ర జాతకులకు బుధ లేక శుక్ర, రాహు దశలలో మారకము సంభవించును. 85 సం॥ల వరకు ఆయుర్ధాయము.

శాంతులు : రుద్రాభిషేకము, నక్షత్ర జపము, నవగ్రహ దానము, ప్రత్యేకంగా సువర్ణదానము విశేషము.

పురుష స్వభావము : రూపవంతుడు, ధనవంతుడు, భోగవంతుడు, పండితుడు, స్థిర ద్రవ్య రహితుడు. శౌర్యుడు, పరదేశవాసియగును. ఐశ్వర్యమందు ఇష్టము కలిగియుందురు. కోరికలనంతముగా నుండును. మంచి అవయవ పుష్ఠి కలవారుగానుందురు. వేదాంతము, విద్యా మర్మములు తెలిసినవారుగా కొందరుందురు. భక్తి శ్రద్ధలధికంగా నుండును. 53 సం॥లు యోగదాయకంగా గడుచును. కుటుంబప్రేమ కలిగియుందురు. అన్ని తెలిసినను యేమీ తెలియనివారివలె కనిపించెదరు. 1వ పాదము ధైర్య సాహసములతో అసూయాద్వేషాలు లేకుండా ముందుకు రాగలరు. శాంతమూర్తులు, అందమైనవారు. 70 సం॥ల వరకు ఆయుర్ధాయముండును. 2వ పాదము కపటి, మోసబుద్ధి అయినను అదృష్టవంతుడుగా నుండును. చోరగుణము కలిగి యుక్తాయుక్తంగా మాట్లాడును. అబద్ధములాడుటయందు వెనుకాడరు. 25 సం॥ల తర్వాత మార్పు కలుగును. 3వ పాదము పిసినారి స్వభావము, ఇతరులవలన ద్వేషింపబడుదురు. స్త్రీ సౌఖ్యము ఎక్కువ. 35 సం॥ల నుండి యోగదశ ప్రారంభమగును. కుజదశ యోగించును. 4వ పాదము సద్బుద్ధి, సత్యవాది, వేదాంతవేత్త, శత్రువులు లేనివాడుగా 65 సం॥ల వరకు జీవించును.

స్త్రీ స్వభావము : శరీరపుష్ఠి, ఆచారవంతురాలు, ధనవంతురాలు, గుణవంతురాలుగా దైవభక్తి కలిగియుండును.

నక్షత్రఫలాలు

1. అశ్విని : (చు, చే, చో, ల అను జన్మ లేక నామాక్షరములు)

ఈ నక్షత్రంలోని నాలుగు పాదాలు మేషరాశిలోకి వస్తాయి. వీరు సాత్వికులు. అందరితోనూ స్నేహంగా మెలగుతారు. నేర్పు, ఓర్పు కలిగి అందరికీ ఆదర్శప్రాయులుగా ఉంటారు. ధైర్యం ఎక్కువ. ఆభరణాలపై మక్కువ చూపుతాయి. పొదుపు గుణం ఉంటుంది. మంచి రూపవంతులు. స్వశక్తితో ఉన్నత శిఖరాలకు చేరుకుంటారు. ప్రతి విషయంలోనూ సమర్థతను చాటుకుంటారు. నక్షత్రాధిపతి కేతువు. మేషరాశికి అధిపతి కుజుడు. వీరు వైఢూర్యం ధరించవచ్చు. కేతువు జ్ఞానకారకుడు. జ్యోతిష్యం, వేదాంతం, యోగశాస్త్రాలపై ఆసక్తి ఉంటుంది. వ్యాపార, ఉద్యోగ, వ్యవసాయ రంగాలలో రాణిస్తారు.

2. భరణి : (లీ, లూ, లే, లో అను జన్మ లేక నామాక్షరములు)

ఈ నక్షత్రంలోని నాలుగు పాదాలు మేషరాశిలోకి వస్తాయి. వీరు అభిమానవంతులు, ధైర్యవంతులు కాగలరు. కళలపట్ల ఆసక్తి మెండు, అలంకారప్రియులై ఉంటారు. వస్త్రాభరణాలపై మక్కువ అధికం. భోగభాగ్యాలతో విలాసవంతంగా జీవిస్తారు. ఆకర్షణీయమైన రూపం కలిగివుంటారు. రాజకీయ, విద్య, సాంకేతిక రంగాల్లో రాణిస్తారు. లౌకికజ్ఞానం ఎక్కువ. దూరదృష్టి కలిగి ఉంటారు. ఆధ్యాత్మిక భావాలు ఎక్కువ, పదవులు, హోదాలు చేపడతారు. జీవిత మధ్యకాలం నుంచి మంచి అభివృద్ధి ఉంటుంది. ఈ నక్షత్రాధిపతి శుక్రుడు. రాశ్యాధిపతి కుజుడు వీరు వజ్రం ధరించాలి.

3. కృత్తిక : (అ, ఈ, ఉ, ఏ అను జన్మ లేక నామాక్షరములు)

ఈ నక్షత్రంలోని మొదటి పాదం మేషరాశిలోకి, మిగతా మూడు పాదాలు వృషభరాశిలోకి వస్తాయి. మేషరాశికి కుజుడు, వృషభరాశికి శుక్రుడు అధిపతులు. నక్షత్రాధిపతి రవి. మంచి వర్చస్సు, రూపం, కలిగివుంటారు. ధైర్యసాహసాలు అధికం. వాక్చాతుర్యం కలిగివుంటారు. పరిపాలకులుగా మంచి హోదాలలో బాధ్యతలు చేపట్టి గుర్తింపు పొందుతారు. బంధువులపట్ల ఎక్కువ అభిమానం చూపుతారు. చిన్నతనంలో కొన్ని ఇబ్బందులు పడ్డా మధ్య వయస్సు నుంచి అభివృద్ధి ఉంటుంది. శాస్త్ర, సాంకేతిక రంగాలలోమంచిపేరు సంపాదిస్తారు. జనాకర్షణ కలిగి ఉంటారు. దానగుణం, దైవభక్తి మెండుగా ఉంటాయి. వీరు కెంపు ధరించాలి.

4. రోహిణి : (ఓ, వా, వీ, వూ అను జన్మ లేక నామాక్షరములు)

ఈ నక్షత్రంలోని నాలుగు పాదాలు వృషభరాశిలోకి వస్తాయి. నక్షత్రాధిపతి చంద్రుడు. రాశ్యాధిపతి శుక్రుడు. వీరు ఎప్పుడూ ప్రశాంతంగా, క్లిష్టమైన సమస్యలను సైతం నేర్పుగా పరిష్కరించుకునే నైపుణ్యం కలిగివుంటారు. మేథావులు, విజ్ఞానవంతులై ఉంటారు. స్నేహితులు అధికం. ఆకర్షణీయమైన రూపం. కార్యసాధకులు. మాటల చాతుర్యంతో అందర్నీ ఆకట్టుకునే గుణం ఉంటుంది. తెలివితేటలతో ఉన్నత శిఖరాలకు చేరతారు. ఉద్యోగ, రాజకీయ, వ్యాపార రంగాల్లో రాణిస్తారు. భోగభాగ్యాలు, సుఖసంతోషాలతో జీవిస్తారు. వీరు ముత్యం ధరించవచ్చు.

5. మృగశిర : (వే, వో, కా, కి అను జన్మ లేక నామాక్షరములు)

ఈ నక్షత్రంలోని మొదటి రెండు పాదాలు వృషభరాశిలోకి, చివరి రెండు పాదాలు మిథున రాశిలోకి వస్తాయి. వృషభరాశికి శుక్రుడు, మిథునరాశికి బుధుడు అధిపతులు. నక్షత్రాధిపతి కుజుడు. ఎప్పుడూ ఉత్సాహవంతులుగా ఉంటారు. ధైర్యసాహసాలు ప్రదర్శిస్తారు. స్వాభిమానం, దైవభక్తి అధికం. ఎవరికీ తలవంచని మనస్తత్వం. శాస్త్రవేత్తలుగా, రచయితలుగా, వ్యవసాయదారులుగా, అధ్యాపకులుగా రాణిస్తారు. రాజకీయాల్లో కూడా ప్రవేశం ఉంటుంది. ఎంతటి కార్యాన్నైనా సాధించాలన్న పట్టుదల ఉంటుంది. పరోపకారులు, త్యాగాలకు సైతం సిద్ధపడే గుణం ఉంటుంది. వీరు పగడం ధరించాలి.

6. ఆర్ద్ర : కూ, ఘం,జ, ఛ అను జన్మ లేక నామాక్షరములు)

ఈ నక్షత్రంలోని నాలుగు పాదాలు మిథునరాశిలోకి వస్తాయి. నక్షత్రాధిపతి రాహువు. రాశ్యాధిపతి బుధుడు. వ్యాపారులు, ఉద్యోగులు, వైద్యులు, ఇంజనీర్లుగా రిణాస్తరు. ఫోటోగ్రఫీ, ప్రచురణల, కళారంగాలపై మక్కువ చూపుతారు. తరచూ తీర్థయాత్రలు చేస్తారు. గర్వం, పట్టుదల, అధికం. చపలత్వం కలిగి ఉంటారు. ప్రతి విషయంపై వాదనలంటే ఇష్టపడతారు. మేథావులై సన్మానాలు కూడా పొందుతారు. పెద్దలంటే గౌరవం అధికం. నిగ్రహశక్తి ఎక్కువగా ఉంటుంది. రెండు మూడు విద్యల్లో ప్రవేశం కలిగి ఉంటారు. వీరికి ఆలస్యంగా గుర్తింపు వస్తుంది. వీరు గోమేధికం ధరించాలి.

7. పునర్వసు : (కే, కో, హా, హీ, అను జన్మ లేక నామాక్షరములు)

ఈ నక్షత్రంలోని మూడు పాదాలు మిథునరాశిలోకి, చివరి పాదం కర్కాటకరాశిలోకి వస్తాయి. మిథునరాశికి బుధుడు, కర్కాటక రాశికి చంద్రుడు అధిపతులు. నక్షత్రాధిపతి గురుడు. మంచిరూపం, తెలివితేటలు కలిగివుంటారు. ధర్మబుద్ధి, ఔదార్యం, దైవభక్తి ఉంటుంది. యుక్తిగా పనులు

చక్కదిద్దుకునే నేర్పు ఉంటుంది. పరోపకారులై మంచి గుర్తింపు పొందుతారు. హాస్యచతురులు. తరచూ శ్వాససంబంధ వ్యాధులు బాధిస్తాయి. అన్నవస్త్రాలకు లోటు ఉండదు. అందరిలోనూ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తారు. ఉన్నత విద్యావంతులు, పండితులు కాగలరు. వ్యాపారాలు, కాంట్రాక్టులు, ఉద్యోగాల్లో రాణిస్తారు. న్యాయశాస్త్రంపై ఆసక్తి చూపుతారు. వీరు పుష్యరాగం ధరించవచ్చు.

8. పుష్యమి : (హూ, హే, హో, డా, అను జన్మ లేక నామాక్షరములు)

ఈ నక్షత్రంలోని నాలుగు పాదాలు కర్కాటకరాశిలోకి వస్తాయి. నక్షత్రాధిపతి శని, రాశ్యాధిపతి చంద్రుడు. మొరటుతనం కలిగి ఉంటారు. స్ఫురద్రూపి, సూక్ష్మబుద్ధి కలిగి ఉంటారు. సత్ప్రవర్తనతోపాటు ధనాపేక్ష అధికం. ఉత్తమగుణాలు, ధైర్యం అధికంగా ఉంటాయి. ఏకాంత జీవనానికి ఇష్టపడతారు. మధుర పదార్థాలంటే ఎక్కువగా ఇష్టపడతారు. వీరికి అభివృద్ధి ఆలస్యంగా ఉంటుంది. ఉద్యోగ, వ్యవసాయ రంగాలలో రాణిస్తారు. మధ్య వయస్సులో రాజకీయాల్లో కూడ ప్రవేశం ఉంటుంది. న్యాయ, తర్కశాస్త్రాలపై మక్కువ చూపుతారు. వీరు నీలం ధరించవచ్చు.

9. ఆశ్లేష : (డీ, డూ, డే, డో అను జన్మ లేక నామాక్షరములు)

ఈ నక్షత్రంలోని నాలుగు పాదాలు కర్కాటకరాశిలోకి వస్తాయి. రాశ్యాధిపతి చంద్రుడు, నక్షత్రాధిపతి బుధుడు. మంచి పనులతో పేరుప్రతిష్ఠలు పొందుతారు. వ్యాపారాలపై ఆసక్తి అధికం. దైవభక్తి, సేవాభావం ఎక్కువగా ఉంటుంది. మంచి దేహదారుఢ్యంతోపాటు భాగ్యవంతులై ఉంటారు. శాంతస్వభావులు. చపలత్వం కూడా ఎక్కువే. ఆగ్రహం వస్తే మాత్రం ఎవరూ ఆపలేరు. ప్రశాంత జీవనం అంటే ఇష్టపడతారు. ఏదో ఒక వ్యాధి బాధిస్తూనే ఉంటుంది. వాక్చాతుర్యంతో అందర్నీ ఆకట్టుకునే గుణం కలిగివుంటారు. మధ్యమధ్యలో ఆటంకాలు ఎదురైనా మొత్తంమీద జీవితం సాఫీగానే సాగుతుంది. చిన్నతనంలో కష్టాలు అనుభవించినా మధ్య వయస్సు నుంఇ మంచి అభివృద్ధి ఉంటుంది. వీరు పచ్చ ధరించవచ్చు.

10. మఘ : (మా, మీ, మూ, మే అను జన్మ లేక నామాక్షరములు)

ఈ నక్షత్రంలోని నాలుగు పాదాలు సింహరాశిలోకి వస్తాయి. సింహరాశికి రవి (సూర్యుడు) అధిపతి. నక్షత్రాధిపతి కేతువు. ధైర్యవంతులై ముక్కుసూటిగా మాట్లాడే తత్వం కలిగివుంటారు. ఆధ్యాత్మిక భావన అధికం. పెద్దలపట్ల గౌరవం కలిగి బంధువులకు ఉపకారం చేస్తారు. కార్యసాధకులు. కళలపై ఆసక్తి ఉంటుంది. కీర్తిప్రతిష్ఠలు పొందుతారు. విలాసజీవినం గడుపుతారు. దుబారా ఖర్చులు ఎక్కువగా చేస్తారు. యుక్తాయుక్త విచక్షణ కలిగి ఎదుటివారి

సమస్యలు సైతం పరిష్కరించే సత్తా కలిగి ఉంటారు. శాస్త్ర, సాంకేతిక రంగాలపై ఆసక్తి చూపుతారు. ఉపాధ్యాయులు, న్యాయవాదులు, వ్యవసాయదారులు, కళాకారులుగా రాణిస్తారు. వీరు వైఢూర్యం ధరించవచ్చు.

11. పూర్వఫల్గుని : (మో, టా, టీ, టూ అను జన్మ లేక నామాక్షరములు)

ఈ నక్షత్రంలోని నాలుగు పాదాలు సింహరాశిలోకి వస్తాయి. సింహరాశికి అధిపతి రవి (సూర్యుడు) నక్షత్రాధిపతి శుక్రుడు కళాభిరుచి కలిగి ప్రసంగాలు, తర్కం అంటే ఇష్టపడతారు. దైవభక్తి మెండు. అలంకారప్రియులు, ఆభరణాలపై మక్కువ ఎక్కువగా ఉంటుంది. కార్యసాధకులు, నేర్పరులై ఉంటారు. ఎంతటి కార్యాన్నైనా పట్టుదలతో సాధించే తత్వం, గణాంకాలు, కళారంగాల్లో ఎక్కువగా రాణిస్తారు. స్నేహానికి ప్రాణమిస్తారు. అందర్నీ ప్రేమించే గుణం ఉంటుంది. చిన్నతనంలో కొద్దిపాటి కష్టాలు పడ్డా క్రమేపీ మంచి అభివృద్ధిలోకి వస్తారు. వీరు వజ్రం ధరించవచ్చు.

12. ఉత్తర ఫల్గుని : (టే, టో, పా, పి అను జన్మ లేక నామాక్షరములు)

ఈ నక్షత్రంలోని మొదటి పాదం సింహరాశిలోకి, మిగతా మూడుపాదాలు కన్యారాశిలోకి వస్తాయి. సింహరాశికి రవి (సూర్యుడు), కన్యారాశికి బుధుడు అధిపతులు. నక్షత్రాధిపతి రవి, సాధుప్రవర్తన, త్యాగనిరతి కలిగివుంటారు సంఘంలో విశేషమైన గౌరవం పొందుతారు. తరచూ సన్మాన, సత్కారాలు జరుగుతాయి. సాహిత్యం, సంగీతాలపై ఆసక్తి చూపుతారు పరాక్రమవంతులై శత్రువులను జయిస్తారు. బంధుప్రియులు, మిత్రులు అధికంగా ఉంటారు. వ్యాపారులు, శాస్త్రవేత్తలు, రాజకీయ నాయకులు, ఉద్యోగులుగా రాణిస్తారు. ప్రకృతి ఆరాధకులు. ఉన్నత విద్యావంతులై ప్రతిభను చాటుకుంటారు. వీరు కెంపు ధరించాలి.

13. హస్త : (పూ, షం, ణా, ఠా అను జన్మ లేక నామాక్షరములు)

ఈ నక్షత్రంలోని నాలుగు పాదాలు కన్యారాశిలోకి వస్తాయి. కన్యారాశికి బుధుడు అధిపతి. నక్షత్రాధిపతి చంద్రుడు. మంచి రూపంతో అందర్నీ ఆకర్షిస్తారు. దైవభక్తి, పెద్దలయందు గౌరవం ఎక్కువ. కీర్తిప్రతిష్ఠలు పొందుతారు. రెండుమూడు విధాలుగా ధనసంపాదన ఉంటుంది. ఉన్నత విద్యావంతులు కాగలరు. నైపుణ్యత, మంచి ప్రవర్తన కలిగి ఉంటారు. స్వయంకృషితో అభివృద్ధిలోకి వస్తారు. వ్యాపారులుగా, ఉద్యోగులుగా, రాజకీయ నాయకులుగా, న్యాయనిపుణులుగా రాణిస్తారు. మంచి ఆస్తిపరులు, ధనవంతులై ఉంటారు. వీరు ముత్యం ధరించవచ్చు.

14. చిత్త : (పే, పో, రా, రీ అను జన్మ లేక నామాక్షరములు)

ఈ నక్షత్రంలోని మొదటి రెండు పాదాలు కన్య. చివరి రెండు పాదాలు తులారాశిలోకి వస్తాయి. కన్యారాశికి బుధుడు. తులారాశికి శుక్రుడు అధిపతులు. నక్షత్రాధిపతి కుజుడు. పట్టుదల, కోపం ఎక్కువగా ఉంటాయి. తాము చెప్పిందే వేదమనే తత్వం, అలంకారప్రియులై ఉంటారు. రెండుమూడు విద్యలలో ప్రవేశం ఉంటుంది. శాస్త్రవిజ్ఞానం, వ్యవసాయ రంగాలపై ఆసక్తి చూపుతారు. అందరిలోనూ గుర్తింపునకు ఆరాటపడతారు. తరచూ తీర్థయాత్రలు చేస్తారు. ఎక్కువగా ఉద్యోగులు, వ్యవసాయదారులు, రాజకీయ నాయకులుగా రాణిస్తారు. వీరు పగడం ధరించవచ్చు.

15. స్వాతి : (రూ, రే, రో, తా అను జన్మ లేక నామాక్షరములు)

ఈ నక్షత్రంలోని నాలుగు పాదాలు తులారాశిలోకి వస్తాయి. తులారాశికి అధిపతి శుక్రుడు. నక్షత్రాధిపతి రాహువు. స్వతంత్రంగా జీవించాలనే తపన ఉంటుంది. ఎవరినీ లెక్కపెట్టరు. బాధ్యతలు అప్పగిస్తే ఎన్ని అడ్డంకులు ఎదురైనా తట్టుకుని పూర్తి చేసే మనస్తత్వం. బుద్ధిమంతులు, బంధువర్గానికి అత్యంత ఇష్టులై ఉంటారు. కీర్తిప్రతిష్ఠలు గడిస్తారు. న్యాయదృష్టి, విజ్ఞత కలిగి ఉంటారు. శాస్త్ర, సాంకేతిక, పరిశోధనా రంగాలలో రాణిస్తారు. ఉపాధ్యాయులు, న్యాయవాదులుగా కూడా కొనసాగుతారు. వీరు గోమేధికం ధరించాలి.

16. విశాఖ : (తీ, తూ, తే, తో అను జన్మ లేక నామాక్షరములు)

ఈ నక్షత్రంలోని నాలుగు పాదాలు తుల, చివరి పాదం వృశ్చికరాశిలోకి వస్తాయి. తులారాశికి శుక్రుడు, వృశ్చిక రాశికి కుజుడు అధిపతులు. నక్షత్రాధిపతి గురుడు. సూక్ష్మబుద్ధి కలిగి, వివేకంతో వ్యవహరిస్తారు. విద్యావేత్తలు, పండితులు కాగలరు. యుక్తిగా వ్యవహరించి శత్రువులను సైతం మిత్రులుగా చేసుకుంటారు. ఆస్తిపరులు, ధనవంతులై ఉంటారు. జీవిత మధ్యభాగం నుంచి భోగభాగ్యాలు అనుభవిస్తారు. ఉపకార గుణం ఉంటుంది. సమర్థతను చాటుకుంటారు. ఉద్యోగులు, వ్యాపారులు, శాస్త్రవేత్తలుగా ఎక్కువగా రాణిస్తారు. కనకపుష్యరాగం ధరించవచ్చు.

17. అనూరాధ : (నా, నీ, నూ, నే అను జన్మ లేక నామాక్షరములు)

ఈ నక్షత్రంలోని నాలుగు పాదాలు వృశ్చికరాశిలోకి వస్తాయి. వృశ్చికరాశికి కుజుడు అధిపతి కాగా, నక్షత్రాధిపతి శని. భోగభాగ్యాలు అనుభవిస్తారు. కష్టజీవులుగా ఉంటారు. రాజకీయాలు, ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎక్కువగా స్థిరపడతారు. మంచిరూపం, పాపభీతి కలిగివుంటారు. శౌర్యవంతులు, మేధావులు కాగలరు. సంగీత, సాహిత్య, లలిత కళలపై ఆసక్తి ఉంటుంది. కష్టాలెదురైనా ఎప్పుడూ చింతించక సంతోషంగా ఉంటారు. కొందరు గణితం, జ్యోతిషం, సాముద్రికాలలో ఆసక్తి చూపుతారు. వీరు నీలం ధరించాలి.

18. జ్యేష్ఠ : (నో, యా, యీ, యూ అను జన్మ లేక నామాక్షరములు)

ఈ నక్షత్రంలోని నాలుగు పాదాలు వృశ్చికరాశిలోకి వస్తాయి. రాశ్యాధిపతి కుజుడు. నక్షత్రాధిపతి బుధుడు. వ్యాపారదృక్పథం కలిగివుంటారు. పొదుపు గుణం ఎక్కువ. బాగా ఆలోచిస్తేగానీ ఒక నిర్ణయానికి రారు. స్నేహితులంటే ఎక్కువగా ఇష్టపడతారు. వ్యాపారాలు, ఉద్యోగాలు, రాజకీయ రంగాలలో రాణిస్తారు. చమత్కారులు, హాస్యచతురులు. సాహిత్యం, సంగీతాలపై ఆసక్తి మెండు. ఆధ్యాత్మిక చింతన ఎక్కువగా ఉంటుంది. వీరు పచ్చ ధరించాలి.

19. మూల : (యే, యో, బా, బి అను జన్మ లేక నామాక్షరములు)

ఈ నక్షత్రంలోని నాలుగు పాదాలు ధనస్సు రాశిలోకి వస్తాయి. రాశ్యాధిపతి గురుడు, నక్షత్రాధిపతి కేతువు. వీరు యజమానులకు మేలు చేసేవారై ఉంటారు. సమాజసేవపై మక్కువ చూపుతారు. రహస్యాలు పసిగట్టే తత్వం. బంధువులంటే ఇష్టపడతారు. ఎంతటి సమస్య ఎదురైనా ఏమాత్రం భయపడరు. విషయపరిజ్ఞానం అధికం. శాస్త్రవేత్తలు, న్యాయవాదులు, ఉద్యోగులుగా రాణిస్తారు. కష్టపడి పైకి వస్తారు. స్థిరమైన అభిప్రాయాలు కలిగివుంటారు. వీరు వైఢూర్యం ధరించాలి.

20. పూర్వాషాఢ : (బూ, ధా, భా, ఢా అను జన్మ లేక నామాక్షరములు)

ఈ నక్షత్రంలోని నాలుగు పాదాలు ధనుస్సు రాశిలోకి వస్తాయి. ధనూరాశికి గురుడు అధిపతి. నక్షత్రాధిపతి శుక్రుడు. ఉన్నత విద్యావంతులు, సంగీత, సాహిత్యకారులు కాగలరు. వినయవిధేయతలు, దానగుణం కలిగివుంటారు. సంపన్నులతో స్నేహం చేస్తారు. ప్రయాణాలంటే ఎక్కువగా ఇష్టపడతారు. పేరుప్రతిష్ఠలు సంపాదిస్తారు. తరచూ సన్మాన, సత్కారాలు పొందుతారు. అధ్యాపకులు, కళాకారులు రాజకీయ నాయకులుగా రాణిస్తారు. వీరు వజ్రం ధరించాలి.

21. ఉత్తరాషాఢ : (బే, బో, జీ, జీ అను జన్మ లేక నామాక్షరములు)

ఈ నక్షత్రంలోని మొదటి పాదం ధనుస్సు రాశిలోకి, మిగతా మూడు పాదాలు మకరరాశిలోకి వస్తాయి. ధనుస్సు రాశికి గురుడు, మకరరాశికి శని అధిపతులు. నక్షత్రాధిపతి రవి (సూర్యుడు), వీరికి రవి దశతో జీవితం ప్రారంభమవుతుంది. అందరికీ ఆప్తులై ఉంటారు. శ్రమ, కష్టాలను తట్టుకునే తత్వం, నాయకత్వ లక్షణాలు కలిగి జనాకర్షణ ఉంటుంది. స్వశక్తితో పైకి వస్తారు. ఇతరుల మేలు మర్చిపోరు. మిత్రులు ఎక్కువగా ఉంటారు. శాస్త్రవిజ్ఞానం, న్యాయశాస్త్రాలంటే ఇష్టపడతారు. ఉన్నత పదవులు చేపడతారు. వీరు కెంపు ధరించాలి.

22. శ్రవణం : (జూ, జే, జో, ఖ అను జన్మ లేక నామాక్షరములు)

ఈ నక్షత్రంలోని నాలుగు పాదాలు మకరరాశిలోకి వస్తాయి. రాశ్యాధిపతి శని, నక్షత్రాధిపతి చంద్రుడు. మనస్సు ఎప్పుడూ ప్రశాంతంగా ఉంటుంది. బంధువులకు సాయపడతారు. విద్యావంతులై ఉన్నత హోదాలు చేపడతారు. ఔదార్యం, ఉపకారబుద్ధి, మాటల చాతుర్యం కలిగివుంటారు. కీర్తిప్రతిష్ఠలు పొందుతారు. సుగంధ ద్రవ్యాలంటే ఇష్టమెక్కువ. వ్యాపారాల్లో ఎక్కువగా రాణిస్తారు. వ్యవసాయంపై కూడా ఆసక్తి ఉంటుంది. సంగీత, సాహిత్య ప్రియులు కాగలరు. ఆకర్షణీయమైన రూపం ఉంటుంది. వీరు ముత్యం ధరించాలి.

23. ధనిష్ఠ : (గా, గీ, గూ, గే, అను జన్మ లేక నామాక్షరములు)

ఈ నక్షత్రంలోని మొదటి రెండు పాదాలు మకరరాశిలోకి, చివరి రెండుపాదాలు కుంభరాశిలోకి వస్తాయి. మకర, కుంభరాశులకు శని అధిపతి. నక్షత్రాధిపతి కుజుడు. ఎరుపు దుస్తులు, వస్తువులంటే ఇష్టపడతారు. దానగుణం, సౌమ్యగుణం కలిగి ఉంటారు. ఎంతటి వారినైనా ఆకట్టుకునే లక్షణం ఉంటుంది. శ్రమించే తత్వం, క్రీడాకారులుగా, వ్యవసాయదారులుగా రాణిస్తారు. ఉన్నతోద్యోగులుగా కూడా స్థిరపడతారు. సంగీతంపై మక్కువ చూపుతారు. అధిక సంపాదనపై అభిలాష ఉంటుంది. మొహమాటం లేకుండా ముక్కుసూటిగా మాట్లాడతారు. భూములు, వాహనాలు కలిగివుంటారు. వీరు పగడం ధరించవచ్చు.

24. శతభిషం : (గో, సా, సీ, సూ అను జన్మ లేక నామాక్షరములు)

ఈ నక్షత్రంలోని నాలుగు పాదాలు కుంభరాశిలోకి వస్తాయి. కుంభరాశికి శని అధిపతి. నక్షత్రానికి రాహువు అధిపతి. బంధువులకు ఉపకారం చేస్తారు. గౌరవమర్యాదలు పొందుతారు. నీతి, నిజాయితీలు, ధైర్యసాహసాలు కలిగివుంటారు. వాక్చాతుర్యం కలిగి శత్రువులను కూడా ఆకట్టుకుంటారు. పరిశోధనలు, వైద్యం, సాంకేతిక రంగాలలో రాణిస్తారు. తరచూ తీర్థయాత్రలు చేస్తారు. వీరు గోమేధికం ధరించాలి.

25. పూర్వాభాద్ర : (సే, సో, దా, ది అను జన్మ లేక నామాక్షరములు)

ఈ నక్షత్రంలోని మొదటి మూడు పాదాలు కుంభరాశిలోకి, చివరి పాదం మీనరాశిలోకి వస్తాయి. కుంభానికి శని, మీనరాశికి గురుడు అధిపతులు. నక్షత్రాధిపతి గురుడు. వినయవిధేయతలు, సేవాభావం కలిగివుంటారు. పట్టుదల ఎక్కువగా ఉంటుంది. విచక్షణాజ్ఞానంతో మంచిచెడ్డలను అంచనా వేస్తారు. గొప్ప పనులు చేసి అందరి ప్రశంసలు పొందుతారు. రెండు మూడు విద్యల్లో రాణిస్తారు. ధనవంతులై భోగభాగ్యాలు అనుభవిస్తారు. కళాభిరుచి, వైద్య నైపుణ్యం కలిగివుంటుంది. ప్రతిభావంతులై సన్మానాలు పొందుతారు. వీరు పుష్యరాగం ధరించవచ్చు.

26. ఉత్తరాభాద్ర : (దూ, శం, ఝా, థా అను జన్మ లేక నామాక్షరములు)

ఈ నక్షత్రంలోని నాలుగు పాదాలు మీనరాశిలోకి వస్తాయి. మీనరాశికి గురుడు అధిపతి. నక్షత్రాధిపతి శని. ధైర్యం వీరి సొంతం. నీతి నిజాయితీలకు ప్రాణం ఇస్తారు. నాయకత్వ లక్షణాలు కలిగి వుంటారు. మనస్సు చంచలం. వీరు నాయకులుగా, వ్యాపారులుగా, ఉద్యోగులుగా రాణిస్తారు. నమ్మినవారికి ఎన్ని కష్టాలెదురైనా సాయం అందించే గుణం ఉంటుంది. జీవిత ప్రారంభంలోకొద్దిపాటి కష్టాలు పడ్డా క్రమేపీ అభివృద్ధిలోకి వస్తారు. ప్రయాణాలంటే ఎక్కువగా ఇష్టపడతారు. నచ్చని విషయాలను నిర్భయంగా వెల్లడిస్తారు. వీరు నీలం ధరించాలి.

27. రేవతి : (దే, దో, చా, చీ అను జన్మ లేక నామాక్షరములు)

ఈ నక్షత్రంలోని నాలుగు పాదాలు మీనరాశిలోకి వస్తాయి. మీనరాశికి గురుడు, నక్షత్రానికి బుధుడు అధిపతులు. వ్యాపార లక్షణాలు ఎక్కువగా కనిపిస్తాయి. పట్టుదల అధికం, శ్రమకు, కష్టాలకు భయపడరు. మేధావులై ఉంటారు. రచనలు, జ్యోతిషం, గణిత శాస్త్రాలపై ఎక్కువ ఆసక్తి ఉంటుంది. విద్యావేత్తలు కాగలరు. జీవిత మధ్యదశలో ధనవంతులు. ఆస్తిపరులు కాగల అవకాశాలు ఉంటాయి. వాక్పటిమతో అందర్నీ ఆకట్టుకునే గుణం కలిగివుంటారు. రాజకీయ నాయకులుగా రాణిస్తారు. వీరు పచ్చ ధరించాలి.

నక్షత్ర రీత్యా అదృష్ట రత్నములు

నక్షత్రములు			నక్షత్ర అధిపతి	మణులు
కృత్తిక	ఉత్తర	ఉత్తరాషాడ	రవి	కెంపు (Ruby)
రోహిణి	హస్త	శ్రవణం	చంద్ర	ముత్యము (Pearl)
మృగశిర	చిత్త	ధనిష్ఠ	కుజ	పగడము (Coral)
ఆర్ద్ర	స్వాతి	శతభిషం	రాహు	గోమేధికము (Agate)
పునర్వసు	విశాఖ	పూర్వాభాద్ర	గురు	పుష్యరాగము (Topaz)
పుష్యమి	అనూరాధ	ఉత్తరాభాద్ర	శని	నీలము (Sapphire)
ఆశ్రేష	జ్యేష్ఠ	రేవతి	బుధ	పచ్చ (Emerald)
మఘ	మూల	అశ్విని	కేతు	వైఢూర్యము (Cat's-Eye)
పుబ్బ	పూర్వాషాఢ	భరణి	శుక్ర	వజ్రము (Diamond)

రత్నము - ధరించు వ్రేళ్లు

వైఢూర్యము - ఎడమచేతి చిటికెనవ్రేలికి ధరించవలెను. వజ్రము - కుడిచేతి చూపుడువ్రేలికి ధరించవలెను. కెంపు - కుడిచేతి ఉంగరపువ్రేలికి ధరించవలెను. ముత్యము - కుడిచేతి చూపుడువ్రేలికి ధరించవలెను. పగడము - ఎడమచేతి ఉంగరపువ్రేలికి ధరించవలెను. గోమేధికము - ఎడమచేతి మధ్యవ్రేలికి ధరించవలెను. పుష్యరాగము - ఎడమచేతి మధ్యవ్రేలికి ధరించవలెను. నీలం - ఎడమచేతి మధ్యవ్రేలికి ధరించవలెను. మరకతం - కుడిచేతి చిటికెనవ్రేలికి ధరించవలెను.

నక్షత్ర చక్రము 2

అధిదేవత	లింగం	గమనం	జనన విషయం	బాలా రిష్టం	గండములు	రజస్వలా విషయం	మృత విషయం
అశ్వినీదేవతలు	పు	సవ్య	దోషం	ఉన్నది	1 తండ్రి	శుభం	శుభం
యముడు	స్త్రీ	సవ్య	స్వల్పం	ఉన్నది	3 తండ్రి పు. స్త్రీ తల్లి	దోషం	1నెల
అగ్ని	స్త్రీ	సవ్య	స్వల్పం	ఉన్నది	3 తండ్రి పు	దోషం	4 నెలలు
బ్రహ్మ	స్త్రీ	అప	దోషం	ఉన్నది	1,2 తల్లి, 3,4 మేనమామ	శుభం	4 నెలలు
చంద్రుడు	నపుం	అప	శుభం	ఉన్నది	......	శుభం	3 నెలలు
శివుడు	స్త్రీ	అప	స్వల్పం	లేదు	2,3 తండ్రి పు. తల్లి స్త్రీ	దోషం	శుభం
అదితి	పు	సవ్య	వుభం	లేదు	....	దోషం	4 నెలలు
బృహస్పతి	పు	సవ్య	దోషం	ఉన్నది	2,3 తండ్రి పు. తల్లి స్త్రీ	శుభం	శుభం
సర్పం	స్త్రీ	సవ్య	దోషం	లేదు	3 తల్లి, 4 తండ్రి	దోషం	శుభం
పితృదేవత	స్త్రీ	అప	దోషం	ఉన్నది	1 శిశు, 3 తండ్రి పు. తల్లి స్త్రీ	దోషం	3 నెలలు
భగుడు	స్త్రీ	అప	స్వల్పం	లేదు	......	దోషం	శుభం
అర్యముడు	స్త్రీ	అప	శుభం	ఉన్నది	1 తండ్రి పు. తల్లి స్త్రీ	శుభం	4 నెలలు
సూర్యుడు	పు	సవ్య	శుభం	లేదు	3 తండ్రి పు. తల్లి స్త్రీ	శుభం	శుభం
విశ్వకర్మ	స్త్రీ	సవ్య	దోషం	ఉన్నది	1,2 తండ్రి పు. తల్లి స్త్రీ	శుభం	3 నెలలు
వాయువు	స్త్రీ	సవ్య	శుభం	లేదు	.....	శుభం	శుభం
ఇంద్రాగ్నులు	స్త్రీ	అప	స్వల్పం	ఉన్నది	చిన్నమ్మ పు. చిన్నాయిన స్త్రీ	శుభం	4 నెలలు
మిత్రుడు	పు	అప	శుభం	ఉన్నది	....	శుభం	శుభం
ఇంద్రుడు	స్త్రీ	అప	దోషం	ఉన్నది	3 పెదతండ్రి, 4 అన్న	దోషం	శుభం
రాక్షసుడు	నపుం	సవ్య	దోషం	ఉన్నది	1 తండ్రి, 2 తల్లి	శుభం	శుభం
గంగ	స్త్రీ	సవ్య	దోషం	లేదు	3 తండ్రి పు. తల్లి స్త్రీ	దోషం	శుభం
విశ్వదేవతలు	స్త్రీ	సవ్య	శుభం	ఉన్నది	......	శుభం	4 నెలలు
విష్ణువు	పు	అప	శుభం	లేదు	......	శుభం	శుభం
అష్టవసువులు	స్త్రీ	అప	శుభం	ఉన్నది	......	శుభం	6 నెలలు
వరుణుడు	నపుం	అప	శుభం	ఉన్నది	......	శుభం	3 నెలలు
అజైకపాదుడు	పు	సవ్య	స్వల్పం	లేదు	......	దోషం	45రో.లు
అహిర్బుధ్నుడు	పు	సవ్య	శుభం	ఉన్నది	......	శుభం	1 నెల
పూ.షా	స్త్రీ	సవ్య	దోషం	లేదు	4 శిశు	శుభం	15 రో.లు

వాస్తు విభాగము

వాస్తు అనగానేమి?

గృహ నిర్మాణ విధులను నిర్మాణాత్మకమగు పద్ధతిలో వివరించు శాస్త్రమునకు వాస్తుశాస్త్రము అను పేరు. వాస్తు అనగా వస్తు నిర్మితమైనదని అర్థము. దేవతలుగాని, మానవులుగాని నివసించు స్థలమునకు 'వస్తువు' అని పేరు సిద్ధించుచున్న 'వసతి ఇతి వాస్తుః' అనగా నివాస స్థలమునకు 'వాస్తువు' అని పేరు గలదు. మానవ జీవితములో అత్యంతావశ్యకములైనవి మూడు కూడు, గూడు, గుడ్డ ఈ మూడింటిలో గూడును నిర్మించు విధానమును తెలుపునది 'వాస్తు' శక్తిననుసరించి, గుడిసె దగ్గరనుండి అంతస్థుల వరకు గూడును ఏర్పరచుకొనుట కలదు. మానవులు ఆరోగ్యముగా నుండుటకు సుఖమును అనుభవించుటకు సక్రమమైన పద్ధతిలో ఇల్లు నిర్మించుకొనవలసి యున్నది.

గృహములో పరుండు దిశలు

తూర్పు శిరస్సు చేసిన ఐశ్వర్యము, దక్షిణము శిరస్సు చేసిన ఆయుర్వృద్ధి, పడమర శిరస్సు చేసిన ధనవృద్ధి, ఉత్తరము శిరస్సు చేసిన మృత్యువు, వ్యాధి, స్వగృహములో దక్షిణము, మామగారి గృహమునందు తూర్పు, యాత్ర, ప్రయాణములందు పడమర శుభము కలుగును. ఉత్తర దిశ శిరస్సు చేయుట ఎక్కడనూ, ఎప్పుడునూ పనికిరాదు.

చెట్ల పెంపకము - ఖాళీ స్థలము

తూర్పు, ఉత్తర దిశలలో ఖాళీస్థలము అధికముగా యుండవలెను. దక్షిణ, పడమర దిశలలో ఖాళీ స్థలము తక్కువగా యుండుట శాస్త్ర సమ్మతము. ఈశాన్య భాగములో ఎలాంటి చెట్లు పెంచరాదు. అనగా ఖాళీగా యుండవలెను. గృహావరణలో తూర్పున మర్రి, పడమరన రావి, ఉత్తరమున వెలగ, జువ్వి, దక్షిణమున అత్తి చెట్లు ఉండవలెను. ఇంకను పనస, కొబ్బరి చెట్లు పెంచవచ్చును. చింత, మారేడు, తాటి, వేప, వృక్షములు గృహావరణములో పనికిరావు. పూల మొక్కలు తులసి, ఏ దిశలోనైనను పెంచవచ్చును. నిమ్మ, నేరేడు, ఖర్జూరం, రేగు, ఉమ్మెత్త, మామిడి, కుంకుడు చెట్లు అనేక నష్టములు కలిగించును.

పెద్ద వృక్షములు దక్షిణ, పడమర దిశలలో పెంచుట శ్రేయస్కరము. విశ్రాంతికై తూర్పు, ఉత్తర దిశలలోనే ఉత్తరం, తూరు&ప దిశలకు అభిముఖముగా కూర్చొనుట వలన సుఖము, ఆరోగ్యము కలుగును. వాహనములు దక్షిణ, పడమర దిశలలో నిలుపవలెను. గృహావరణములో ముళ్ల చెట్లు యుండరాదు. ఖాళీస్థలము కలుపుకొనవలసి వచ్చినపుడు ఉత్తర, తూర్పు భాగములను మాత్రమే ఉపయోగించవలెను. గాలి ధారాళముగా వచ్చుటకు ఎంతగానో ఉపయోగపడును. కాని వెలుతురు వచ్చుటకు ఆటంకము కాకూడదు. ఇందులోని సూక్ష్మమైన రహస్యము ఇదియేగాని వేరుగాదు. "ఆరోగ్యమే మహాభాగ్యము", వృక్షో రక్షతి రక్షితః

ద్వారములు - కిటికీలు

గృహమునకు ప్రధాన ద్వారములు తూర్పు, ఉత్తరములందు శుభము. ఉత్తర, ఈశాన్యము, తూర్పు - ఈశాన్యము, పశ్చిమ వాయువ్యము, మిక్కిలి యోగదాయకము. మిగిలిన దిశలలో ద్వారములు పనికిరావు. ద్వారమును గాని కిటికీనిగాని పూర్తిగా గోడలకు బిగించరాదు. కనీసం 9 అంగుళములు దాటి నిర్మించవలెను. ద్వారములుగాని, కిటికీలు గాని ఎదురెదురుగా ఉండాలి. గాలి, వెలుతురు ధారాళముగా వచ్చుటకు ద్వారములు, కిటికీలే సాధనములు. కావున ఇటు ఆరోగ్యానికి మిక్కిలి సహకారము ఇచ్చును. స్నానపు గదులు, మరుగుదొడ్ల ద్వారములు లెక్కలోనికి రావు. మొత్తములో సరిసంఖ్యలోనే ద్వారములు గాని, కిటికీలుగాని యుండవలెను. సున్న సంఖ్య యుండరాదు. రెండు కలసిగాని, సరిసంఖ్య యున్న సరిపోవును.

ద్వార ప్రమాణములు : సింహద్వారము : 6'-9" × 3'-0") ద్వారము : 6'-0"×3'-0" (ఫీట్లు) కిటికీ : 3'-6"- 4'-0") (ఫీట్లు)

ద్వారమునకు ఎదురుగా రోడ్డు యుండరాదు. కాంపౌండ్ వాలుతో కూడియున్న గేటు ద్వారముల సంఖ్యలోనికి రాదు. షెట్టరు కూడా ద్వార సంఖ్యలోనికి వస్తుంది. ద్వారమునకు ఎదురుగా బావిని (బోరింగ్)గాని, పొయ్యినిగాని యుంచరాదు. వెంటిలేటర్లు కూడా సరిసంఖ్యలోనే యుండవలెను. ఎదురెదురుగా ఉండుట మంచిది. దక్షిణ దిశ సింహద్వారముతో కూడిన గృహము పనికిరాదు. మూడు ద్వారముల నుండి వరుసగా నడుస్తూ వెలుపలకు వెళ్లరాదు. ప్రధాన ద్వారము ఒకే తలుపు కంటే రెండు యుండుట శ్రేష్ఠము.

ఫిల్లర్లు - పై అంతస్తులు

ఫిల్లర్లు కూడా సరిసంఖ్యలోనే యుండవలెను. గోడలు పోటీలు లేకుండా యుండుటకు (బీములు) అనగా దూలములు ఆధారముగా పనిచేయును. పై అంతస్తు వేయునపుడు కూడా క్రింది భాగములో గోడలుగాని, బీములుగాని, ఎక్కడెక్కడ యున్నవో అదేమాదిరిగా నిర్మించవలసి యుండును. పై అంతస్థు గోడలు క్రింది గృహ గోడలకు పోటీలు కాకూడదనేది సారాంశము. పై అంతస్థులో వసారా (బాల్కానీలు) తూర్పు, ఉత్తర, దిశలలోనే యుండవలెను. అలాగే సింహద్వారములు కూడా తూర్పు ఉత్తరములో యుండుట శ్రేష్ఠము. ఇంకనూ తూర్పు దిశగా తిరిగి వంటచేయుట శుభప్రదము. నైరుతి దిశలో పై ఎత్తు భాగము వేయుట మంచిది. త్రవ్వటము (శంఖుస్థాపనకు) ఈశాన్య భాగము నుండి చేయవలెను. సామానుగది నైరుతి దక్షిణములందే యుండ వలెను. సెల్ఫ్‌లు, సజ్జలు, దక్షిణ, పడమర దిశలలో మాత్రమే నిర్మించవలెను. బీరువా నైరుతి, దక్షిణ దిశలలో, ఉత్తరము తలుపులు తెరుచునట్లుగా అమర్చవలెను. కట్టడములు నైరుతి భాగములోనే అధికముగా యుండుట మంచిది.

మెట్లు - సేప్టీ ట్యాంక్

మెట్లు నేరుగా పైకి ఎక్కేటప్పుడు లోపలనైనా, వెలుపలనైనా తూర్పు నుండి పడమరకుగాని, ఉత్తరము నుండి దక్షిణమునకు గాని ఎక్కేటట్లు నిర్మించాలి. తూర్పు, ఉత్తరము గోడలను తాకకుండాను దక్షిణం, పడమర గోడలైతే తగులునట్లుగా కూడా నిర్మించుటకు అవకాశమున్నది. ఏ ఆకారమైనను ఉదాహరణకు 'ఏ', ఐ, ట, ఎ, ఈ విధమైన ఆకారము లెన్నియైనను దిశలననుసరించి దక్షిణ, పడమరలకు

పైకిపోవునట్లు నిర్మించవలెను. మరియు తూర్పు, ఉత్తర, ప్రహరీ గోడలకు కూడా తాకకుండా నిర్మించవలెను. నైరుతి, వాయువ్య, ఆగ్నేయ దిశలలో రౌండ్ మెట్లు నిర్మించుకోవచ్చును.

నైఋతి దిశలో మరుగుదొడ్డిని నిర్మించి ఆగ్నేయ, వాయువ్య భాగములలో సేప్టీ ట్యాంక్‌ను నిర్మించుకోవచ్చును. ఉత్తర, తూర్పు, గోడలను, గాని ప్రహరీ గోడలను గాని తాకకుండా సేప్టీ ట్యాంక్‌ను నిర్మించవలెను. పూర్వకాలములో ఈ సేప్టీ ట్యాంక్ ప్రతిపాదన లేదు. కావున ప్రస్తుతము ఆధునిక శాస్త్రవేత్తలు రకరకాలుగా నిర్ణయిస్తున్నారు. ఆగ్నేయాన వాయువ్య దిశలలో మరుగుదొడ్లతో సహా సేప్టీ ట్యాంక్ నిర్మించుటకు అభ్యంతరము లేదు. నైఋతిలో మాత్రము ఎలాంటి గొయ్యి పనికిరాదనేది వాస్తవమైన విషయము.

మరుగుదొడ్లు - స్నానగదులు

స్నానపు గదులు, మరుగుదొడ్లు, కేవలము గదులుగా నిర్మించునపుడు నైరుతి, వాయువ్య దిశలలో యుండుట శుభప్రదము. సేప్టీట్యాంక్ లేకుండా మాత్రమే ఆగ్నేయ దిశలో స్నానపు గదులు యుండవచ్చును. ఆగ్నేయ భాగములో నిర్మించి స్నానపు గదిపై ఓవర్ హెడ్ ట్యాంక్ (వాటర్‌ట్యాంక్)ను నిర్మించకూడదు. మరుగుదొడ్లు మరియు స్నానపుగదుల నుండి నీరు తూర్పు, ఉత్తరముల వైపుగా వచ్చునట్లు అమర్చవలెను. స్నానపు గదుల మరుగుదొడ్ల యొక్క ద్వారములు తూర్పు, ఉత్తరముల దిశగా యుండవలెను. అటాచ్‌డ్ ల్యాట్రిన్ - బాత్‌రూమ్‌ను దక్షిణ దిశలోనే నిర్మించి యున్న పడక గదికి మాత్రమే నిర్మించవలెను. ప్రాచీన వాస్తు శాస్త్రము ప్రకారము మరుగుదొడ్లు గృహమునకు దూరప్రాంతంలో నిర్మించవలెనని తెలుపబడినది. ఆధునిక వసతుల అనుకూలము ప్రకారము ఆయా దిశలలో నిర్మించిన శుభప్రదముగా నుండును. మరుగుదొడ్లు, స్నానపు గదులు సరిసంఖ్యలో నుండుట మంచిది. ఉత్తరం లేదా దక్షిణదిశగా కూర్చుండునట్లు మరుగు దొడ్లలో బేసిన్‌ను నిర్మించవలెను. మురికి నీటి కాలువలు ఉత్తరము, తూర్పు దిశలకు ప్రవహించునట్లు జాగ్రత్త పడవలెను. ఓవర్ హెడ్ ట్యాంక్ ఆగ్నేయ, దక్షిణ, నైఋతి దిశల యందు నిర్మించుట అవసరము. వాటర్ ట్యాంక్‌ను నిర్మించుట కూడా పలువిధముల అవగాహనలు గలవు.

వాస్తు దోషములు - పరిహారము

ఎంత వాస్తు ప్రకారము నిర్మించుటకు ప్రయత్నించినను సరియైన వసతులు కరువై దోషములు తెలియకనే ప్రాప్తించును. అలాంటి దోషములు వాని పరిహారములను శాస్త్రకారులు పేర్కొనిరి.

ప్రధాన దోషములు : ద్వార నిర్మాణ వేధలు, వీధి శూలలు, పథకము సరిగా లేకపోవుటయు, శల్య దోషములు, సమీపమున ఆలయములు, బావులు మొదలగువాని వలన ప్రాప్తించును. దోషములు, స్థలదోషము మొదలగు అనేక దోషములు తొలగుటకు పరిహారములు : సకల వాస్తు దోషములు తొలగుటకు "మత్స్యయంత్రము" ప్రతిష్ఠ చేయవలెను. స్థల శల్య దోషములు కూర్మ యంత్ర ప్రతిష్ఠ వలన తొలగిపోవును. గ్రహ, భూత, ప్రేత, పిశాచ బాధలకు శీతలా యంత్ర ప్రతిష్ఠ నివారణము చేయును. స్మశానము సంబంధించిన దోషములు మహేశ్వర యంత్ర స్థాపనము చేయుటచే తొలగిపోవును. మేళన, ముహూర్త దోషములకు బ్రహ్మయంత్ర స్థాపనము అత్యంతావశ్యకము. పై యంత్ర ప్రతిష్ఠలన్నియు శ్రద్ధా, విశ్వాసములు సంపూర్ణముగా యుండి, యంత్రాధిదేవతా జపము, వాస్తు, హోమము ప్రతిష్ఠా విధానముతో రాగిరేకుపై చెక్కించి చేయవలసియుండును.

సంఖ్యా విభాగము

అదృష్ట సంఖ్యను తెలిసికొను విధానము

1. జన్మ తేదిలోని తేది యొక్క కనిష్ట సంఖ్యయే అదృష్ట సంఖ్య.
ఉదా : 29 = 2+9 = 11 1+1 = 2 అదృష్ట సంఖ్య.

2. జన్మతేదిలోని తేది, మాసము, సంవత్సరము మూడు కలుపగా కనిష్ట సంఖ్య, అదృష్ట సంఖ్య యగును.
ఉదా : 29 ఆగస్ట్, 1998
2+9+8+1+9+9+8 = 44 = 4+4 = 8 అదృష్ట సంఖ్య.

3. జన్మతేది లేనివారు వారి పేరును అనుసరించి అదృష్ట సంఖ్యను తెలుసుకొనవచ్చును.

అక్షరములకు అంకెల చక్రము

తెలుగు అక్షరములు	ఆంగ్ల అక్షరములు	సంఖ్య
అ, క, ట, ప, య	A, I, J, Q, Y	1
ఆ, ఎ, ఖ, ఠ, ఫ, ర	B, K, R	2
ఇ, ఏ, గ, డ, బ, ట	C, G, L, S	3
ఈ, ఐ, ఘ, ధ, భ, వ	D, M, T	4
ఉ, బ, ఞ, ణ, మ, శ	E, H, N, X	5
ఊ, ఓ, చ, త, ష	U, V, W	6
ఋ, ఔ, ఛ, థ, స	O, Z	7
ౠ, జ, ద, హ	P	8
ఝ, ధ, క్ష	F	9
ం, కః, ఞ, న	--	0

ఉదా : రాముడు = 2+5+3 = 10 = 1+0 = 1 అదృష్ట సంఖ్య.

RAMA = 2+1+5+1 = 9 అదృష్ట సంఖ్య.

ఈ విధముగా అదృష్టసంఖ్యను తెలిసికొనిన తర్వాత ఫలితములు మరియు అదృష్ట రత్నములు మొదలగునవి తెలియును.

నవరత్న ధారణ

వైఢూర్యము	పుష్య రాగము	పచ్చ
నీలము	కెంపు	వజ్రము
గోమేధికం	పగడం	ముత్యము

రవ్యాధి నవగ్రహములు జాతకరీత్యాగాని, గోచార రీత్యాగాని, దుష్ట స్థానములయందుండి అరిష్టములను లేక కష్టములను కలుగచేయుచున్న యెడల తచ్ఛాంతికై రవికి మాణిక్యమును, చంద్రునకు తెల్లటి ముత్యము, కుజునకు ఎఱుపురంగు పగడమును, బుధునకు పచ్చ, గురువునకు పుష్యరాగము, శుక్రునకు వజ్రము, శనికి నీలము, రాహువుకు గోమేధికము, కేతువునకు వైఢూర్యమును ధరింపవలయునని కాశ్యపమహామునిచే నొక్కి వక్కాణించబడియున్నది. కనుక రత్నములను తొమ్మిదింటిని ఒకే ఉంగరమున ధరింపవలయును. రాళ్లను గుండ్రంగాగాని, నలుపలకలుగాగాని వేరొక ఆకారంలోగాని, ఎవరికిష్టమైన ఆకారంలో వారారీతిగా ఉంగరంలో ధరింపవచ్చును.

అదృష్ట సంఖ్యాఫల చక్రము

	1	2	3	4	5	6	7	8	9
అధిపతి	రవి	చంద్ర	గురు	రాహు	బుధ	శుక్ర	కేతు	శని	కుజ
అదృష్ట తేదీలు	1,4,10,13, 19,22,28,31	2,7,11,16 20,25,29	3,9,12,18 21,27,30	4,1,10,13 29,22,28,31	5,6,8,14,15 17,23,24,26	6,8,5,15,17 14,24,26,23	7,2,11,16 20,25,29	8,6,5,17,14 15,16,24,23	9,3,18,22 27,21,30
అదృష్ట వారములు	ఆది సోమ	సోమ ఆది	గురు మంగళ	ఆది సోమ	బుధ శుక్ర,శని	శుక్ర శని,బుధ	సోమ ఆది	శని బుధ,శుక్ర	మంగళ గురు
అదృష్ట నెలలు	మార్చి, ఆగస్ట్ అక్టోబర్	ఏప్రిల్, జూలై నవంబర్,	మే,జూన్ డిశంబర్	జూన్, మే జనవరి	జూలై, ఏప్రిల్ ఫిబ్రవరి	ఆగస్ట్, మార్చి నవంబర్	సెప్టెంబర్, ఫిబ్ర వరి, అక్టోబర్	అక్టోబర్, జన వరి, ఆగస్ట్	నవంబర్, సెప్టెం బర్, మార్చి
అదృష్టరంగు	ఎరుపు, గులాబి	తెలుపు, లేతరంగు	పసుపు బంగారు	బూడిద	ఆకుపచ్చ	తెలుపు	మిశ్రవర్ణం	నీలం,ముదురు	ఎరుపు
అదృష్టరత్నం	కెంపు మాణిక్యం	ముత్యం తెల్లరత్నం	పుష్యరాగం	గోమేధికం	పచ్చ మరకతం	వజ్రం తెలుపురత్నం	వైఢూర్యం	నీలం	పగడము
అదృష్టలోహం	బంగారం రాగి	వెండి	బంగారం	సీసం కంచు	తగరం గాజు	వెండి ప్లాస్టిక్	లక్క పింగాణి	ఇనుము స్టీల్	రాగి బంగారం
మిత్రసంఖ్యలు	2,4,7	1,4,7	1,9	1,2,7	6,8	5,8	1,2,4	5,6	1,3
శత్రుసంఖ్యలు	8,	5,	6	8	2	3	5	1	8
సమసంఖ్యలు	3,5,6,9	3,6,8,9	2,4,5,8	3,5,6,9	3,4,7,1,9	1,2,4,7,9	3,6,8,9	2,3,4,7,9	2,4,5,6,7

ఫలచక్రము

1 రవి : రత్నం : కెంపు, **స్వభావం :** సత్త్వగుణం,పౌరుషం,ధైర్యం, సాహసం, పట్టుదల, అధికారం, స్వతంత్రం, కీర్తి, స్తోత్రప్రియులు, **విద్య :** ఆంగ్లం, సంస్కృతం, న్యాయశాస్త్రం, కామర్స్, బ్యాంక్, 8, 15, 24, విఘ్నములు. **ఆరోగ్యం :** అధికవేడి, శ్లేష్మ, పైత్యతత్త్వం, నేత్రవ్యాధి,తేనె, ఎక్కువ వాడాలి. 17, 26, 30 సం.లు జాగ్రత్త. **వృత్తి :** అధికారిహోదా, బ్యాంక్, రాజకీయం, న్యాయశాఖలు, 28లో అవకాశం, అభివృద్ధి. **వివాహం :** ఆలస్యం, దాంపత్య సౌఖ్యం స్వల్పం, ఆలస్యంగా అభివృద్ధి, విఘ్నాలు, 24లో అవకాశం. **సంతానం :** స్వల్పం, స్త్రీ, పురుషులుందురు, ప్రయోజకులు. **భాగ్యం :** స్వార్జిత ధనవంతులు, పిత్రార్జిత లభించును. 1, 10, 19, 28, 37, 46, 55 సం.లు బాగా లాభం, భూ, గృహ లాభం. **ఆయుర్ధాయం :** మధ్యమాయుర్ధాయం 64 సం.లు పైగా జీవనం.

2 చంద్ర : రత్నం : ముత్యం, **స్వభావం :** చంచలం, ఏకాంతం, పరిశోధన, పరిశుభ్రం, సంఘసేవ, బుద్ధిబలం అధికం. **విద్య :** న్యాయ, వైద్య, భూగోళ శాస్త్రములు, ఇతర భాషా పరిజ్ఞానం, 12, 16, 24లు విఘ్నం. **ఆరోగ్యం :** వాతతత్త్వం, సర్ది, జలుబు, దగ్గు, ఉదరసంబంధ వ్యాధులు, తీపిపదార్థాలిష్టం, 35, 44, 53 సం.లు జాగ్రత్త. **వృత్తి :** భూగోళ, ఉపాధ్యాయ, కరణం, రెవిన్యూ, ఎడిటర్, 23 నుండి అవకాశం, రాజకీయం, శిల్పకారులు. **వివాహం :** అనుకూల దాంపత్యం, వివాహానంతరం అభివృద్ధి, ప్రేమ వివాహం, మాతృవర్గంతో బంధుత్వం, 23లో అవకాశం. **సంతానం :** స్త్రీ సంతానం అధికం,సంతాన విఘ్నం, ఆలస్యంగా అభివృద్ధి. **భాగ్యం :** వ్యవసాయ, వ్యాపారరీత్యా లాభం, స్త్రీ మూలక ధనలాభం, స్వార్జితం, అధికం, భూ, గృహలాభం, 35, 46,58లలో అధిక వ్యయం. **ఆయుర్ధాయం :** పూర్ణాయుర్ధాయం యోగం, సుమారు 80 సం.లు పైగా జీవనం.

3 గురుడు : రత్నం : పుష్యరాగం, **స్వభావం :** సాత్త్వికులు, దైవభక్తి ఎక్కువ. ఆత్మగౌరవం, కలిగియుంటారు. ఏకాగ్రత, నియమ నిష్ఠలు సదాచారం. **విద్య :** కవిత్వం, సాహిత్యం, వేదం, వ్యాయామవిద్య, జ్యోతిషం, జర్నలిజం మొ.న వానిలో ప్రవేశం, 8, 14, 20లు విఘ్నం. **ఆరోగ్యం:** అజీర్ణం, వాతం, నరాల బలహీనత, హృదయ సంబంధ వ్యాధులు, సాత్త్వికాహార ప్రియులు, 62 సం.లో నేత్రపీడ. **వృత్తి :** బ్యాంక్‌లు, న్యాయవాద, ఉపాధ్యాయ, దేవస్థానం, వానిలో యుండును. అధికారహోదా లభ్యం. 21లో అవకాశం. **వివాహం :** ప్రేమ వివాహాలకు అవకాశం, సామాన్య అనుకూల దాంపత్యం, అభివృద్ధి శీఘ్రం, 21 ప్రాంతంలో యోగం. **సంతానం :** సాత్త్వికులు, పురుష సంతానానికి ప్రాధాన్యం, ప్రయోజకులౌతారు, సంఖ్య స్వల్పం. **భాగ్యం :** వ్యాపారం, దేవాదాయ ధర్మాదాయ శాఖాపరంగా, గృహ, ధన లాభాలతో పాటు భూలాభం ఉన్నది. 21, 30లలో అభివృద్ధి. **ఆయుర్ధాయం :** పూర్ణాయుర్ధాయ యోగం, సుమారు 80 సం.లు పైగా జీవనం.

4 రాహువు : రత్నం : గోమేధికం, **స్వభావం :** పట్టుదలెక్కువ, శక్తికిమించిన పనులు, దూరప్రయాణములు, కష్టజీవనం, అనుమానమెక్కువ, ధైర్యవంతులు. విద్య

: విదేశంలో విద్యాభ్యాసం, పూర్తి విద్య, వైద్యం (మెడిసిన్), రసాయనం, సైన్స్, ఫార్మసిస్ట్, 15, 24లు విఘ్నం. **ఆరోగ్యం** : నేత్రవ్యాధి, మానసిక బాధలు, గ్రహ, ప్రయోగబాధలు, పక్షవాతం, వృద్ధాప్యంలో ఉండును. **వృత్తి**: పొగాకు, మందులు, ఇన్సూరెన్స్, ఏజెన్సీ, విమానం శాఖలలో ఉంటారు. 22 నుండి అవకాశం. **వివాహం** : ఆలస్యం, దూరసంబంధం, వివాహానంతరం దూర ప్రయాణం, దాంపత్యసుఖం సామాన్యం, 22లో యోగం. **సంతానం** : నాగ అనుగ్రహం సరిగా యుండదు. సంతాన విఘ్నం, స్త్రీ సంతానం అధికం. **భాగ్యం** : దూర ప్రయాణాల వలన లాభం, విదేశాలలో గృహ, భూ సుఖం, పట్టుదలతో ధన సంపాదన, 22 నుండి అభివృద్ధి. **ఆయుర్ధాయం** : మధ్యమాయుర్ధాయ యోగం. సుమారు 60 సం.లు పైగా జీవనం.

5 బుధుడు : రత్నం : పచ్చ (మరకతం), **స్వభావం** : వ్యాపారదృష్టి, యుక్తి, ప్రయుక్తులుంటాయి. ఛలోక్తిమాటలు, అన్ని విషయాలలో ప్రవేశం, విమర్శనాదృష్టి అధికం. విద్య : అసంపూర్ణ విద్య, వ్యాకరణం, జ్యోతిషం, గణితం, భూగోళం, కంప్యూటర్ రంగాలలో ప్రవేశం, 16 విద్యావిఘ్నం. **ఆరోగ్యం** : నరాల బలహీనము, మానసికకోపం, బాల్యంలో తరచూ జబ్బు. 11, 29, 38, 47, 56 సం.లు జాగ్రత్త అవసరం. వృత్తి : విద్యాసంస్థలు, రాజకీయ శాఖలు, బ్యాంక్‌లు, వ్యాపార సంస్థలలో అవకాశం, 23 సం.ల నుండి అభివృద్ధి. **వివాహం** : ప్రేమ వివాహాలకు అవకాశం, సామాన్య దాంపత్యం, అభివృద్ధి శీఘ్రం, 23 ప్రాంతంలో అవకాశం. **సంతానం** : మంచి తెలివితేటలు గలిగి తొందరగా అభివృద్ధి, స్త్రీ, పురుషులిరువురు యుందురు. **భాగ్యం** : కంట్రాక్టులు, వ్యాపారాదులవల్ల ధనసంపాదన, శతృబాధలు స్వల్పం, పిత్రార్జితం, భూమి లభిస్తాయి. 23, 32, 41, 50సం.లు యోగం. **ఆయుర్ధాయం** : పూర్ణాయుర్ధాయ యోగం, సుమారు 80 సం.లు పైగా జీవనం.

6 శుక్రుడు : రత్నం : వజ్రం, **స్వభావం** : నిర్మల స్వభావం, గంభీర హృదయం, లలితకళాసక్తి, వినోద ప్రియులు, విలాసవంతులు, ధర్మాధర్మ విచక్షణ, కీర్తిగౌరవాలు, విద్య : విద్యావిఘ్నాలు, ఇంజనీరింగ్, కంప్యూటర్, లలితకళలు, డ్రాయింగ్, సినిమాసక్తి, 15, 24, 33 విద్యాజయం. **ఆరోగ్యం** : ఊపిరితిత్తులు, హృదయకోశమందు అనారోగ్యం, నీరస బాధలు, తలనొప్పి, తరచూ బాధించును. **వృత్తి** : రచయితలు, కళాకారులు, మాస్టర్లు, కళాసంస్థలు, రెండు రకాల చేసేవాళ్లుగ నుందురు. 24 నుండి అభివృద్ధి. **వివాహం** : అన్యోన్య దాంపత్యం, అనారోగ్యులతో వివాహం, వివాహానంతరం మార్పులు, చిన్నవయసులో అవకాశం. **సంతానం** : స్త్రీ సంతానానికే ప్రాధాన్యం, సంఖ్య స్వల్పం, విలాసంగా గడుపుదురు. అన్యోన్యత. **భాగ్యం** : భూ, గృహ, ధన లాభాలు, స్వార్జిత, పిత్రార్జితములుంటాయి. స్త్రీ మూలక లేదా భార్యామూలంగా ధనలాభం, 24 నుండి యోగం. **ఆయుర్ధాయం** : పూర్ణాయుర్ధాయ యోగం, సుమారు 80 సం.లు పైగా జీవనం.

7 కేతువు : రత్నం : వైఢూర్యం. **స్వభావం** : శాంతపురుషులు, స్వల్పమనోబలం, జ్ఞానసంపన్నులు, ప్రయాణాలధికం, ధనసంపాదన ఆరాటం, ఉన్నతాశయం, విద్య : రసాయనశాస్త్రం, పరిశోధనలు, జ్ఞాపకశక్తి అధికం, చలన చిత్రనిర్మాణం వంటి

విద్యలు, 12, 21 విద్యావిఘ్నం. ఆరోగ్యం : ఉష్ణశరీరం, చర్మవ్యాధులు, వృద్ధాప్యంలో బి.పి వంటి హృద్రోగములుండును. 26, 35, 44 సం.లు జాగ్రత్త. వృత్తి : విద్వాంసులు, సంఘసంస్కర్తలు, డాక్టర్లు, సన్యాసులు, దేవాలయాధికార్లు, పూజారులు, 25 నుండి అభివృద్ధి. వివాహం : ఆలస్యం, దూరసంబంధం, వివాహానంతరం దూరప్రయాణం, అన్యోన్య దాంపత్యం, 22లో యోగం. సంతానం : నాగ అనుగ్రహం సరిగా యుండదు. సంతాన నష్టం సంభవం, స్త్రీ సంతానమే ప్రాధాన్యం. భాగ్యం : స్థిరాస్థి లభించును. మందులు, భూములు, ఎరువులు మొ.వాని ద్వారా లాభం, వ్యాపారం కూడా లాభమే. 25,34,43,52 సం.లు లాభం. ఆయుర్ధాయం : మధ్యమాయుర్ధాయోగం, సుమారు 60 సం.లు పైగా జీవనం.

8 శని : రత్నం : నీలం. స్వభావం : ఆలస్యంగా అభివృద్ధి, పట్టుదల అధికం, హృదయం మంచిది, ఏకాంతజీవనం, వేదాంతధోరణి, స్వార్థపరులు. విద్య : వేదాంతం, రసాయనశాస్త్రం, ఎం.బి.ఎ, ఇంజనీరింగ్, హార్డ్‌వేర్‌లలో ప్రవేశం, 15, 17, 26, 35 సం.లు అనుకూలం. ఆరోగ్యం : అనారోగ్యం, దీర్ఘవ్యాధులకు అవకాశం, వాతరోగం, కీళ్ళబాధలు, నొప్పులుండగలవు. 35 సం.లో జాగ్రత్త. వృత్తి : సైనికశాఖలు, కోర్టులు, భూ, రెవెన్యూ యంత్ర పరికరములు, మొ॥ వానిలో అవకాశం. 27 నుండి అభివృద్ధి. వివాహం : పౌరుషవంతులైన వారితో వివాహం, దాంపత్య సుఖం, సామాన్యం, పట్టుదల అధికం, 26లోపు వివాహం. సంతానం : ఆలస్యం, స్త్రీ సంతానం ఒకరు మాత్రమే. పట్టుదల కలవారు, అభివృద్ధి ఆలస్యం. భాగ్యం : ధనలాభం, కష్టంగా అభివృద్ధి, స్వార్జితం ఉంటుంది. పిత్రార్జితం ఉండదు. వ్యాపారం, ఉద్యోగంతో భూ, గృహ లాభం, 26 నుండి అభివృద్ధి. ఆయుర్ధాయం : పూర్ణాయుర్ధాయ యోగం. సుమారు 80 సం.లు పైగా జీవనం.

9 కుజుడు : రత్నం : పగడం. స్వభావం : దయాగుణం, ఆవేశం అధికం, మానసిక వత్తిడి, పట్టుదల, కోపస్వభావం, ప్రేమపాత్రులు, ధైర్యసాహసాలు అధికం. విద్య : ఇంజనీరింగ్, కామర్స్, ఆర్ట్స్, గణితం, భూగోళ శాస్త్రాలలో ప్రవేశం, 18, 22, 30 సం.లు విద్యాజయం. ఆరోగ్యం : తరచూ కడుపు, శ్లేష్మవ్యాధులతో బాధలు, చర్మవ్యాధులు, శస్త్రచికిత్సలు జరిగే అవకాశం, 45, 50 సం.లు జాగ్రత్త. వృత్తి : సైనికశాఖలు, కోర్టులు, భూ, రెవెన్యూ, యంత్ర పరికరములు మొ॥ వానిలో అవకాశం, 27 నుండి అభివృద్ధి. వివాహం : ఆలస్యం, విఘ్నాలు, అన్యోన్య దాంపత్యం, దాంపత్య సుఖం అధికం, కామాసక్తి ఎక్కువ, 21 ప్రాంతాలలో అవకాశం. సంతానం : ఆలస్యం, మరియు విఘ్నాలుంటాయి. పురుష సంతానానికే ప్రాధాన్యం, సంఖ్య చాలా స్వల్పం. భాగ్యం : భూముల వలన తొందరగా అభివృద్ధి, పౌరుషంతో వ్యాపారంలో శత్రువులు బాధిస్తారు. గృహలాభం ఉంటుంది. దూరప్రాంతాలలో సుఖం. 27, 36, 45, 54 సం.లు లాభం. ఆయుర్ధాయం : మధ్యమాయుర్ధాయ యోగం. సుమారు 60 సం.లు పైగా జీవనం.

రాహుకాలము - దక్షిణాదివారికి

వారము	గం.ని. (నుండి)	గం.ని. (వరకు)	వారము	గం.ని. (నుండి)	గం.ని. (వరకు)
ఆది	సా. 4.30	సా. 6.00	బుధ	మ. 12.00	మ. 1.30
సోమ	ఉ. 7.30	ఉ. 9.00	గురు	మ. 1.30	మ. 3.00
మంగళ	మ. 3.00	సా. 4.30	శుక్ర	ఉ. 10.30	మ. 12.00
			శని	ఉ. 9.00	ఉ. 10.30

విశేష విభాగము

మృత్యు విషయ సంబంధిత దుష్ట తిథి, వార, నక్షత్రములు

దుష్ట తిథులు : పాడ్యమి, చవితి, షష్ఠి, అష్టమి, నవమి, ద్వాదశి, చతుర్దశి, అమావాస్య. **దుష్టవారములు :** ఆది, మంగళ, శుక్రవారములు. **దుష్ట నక్షత్రములు :** కృత్తిక, రోహిణి, మృగశిర, పునర్వసు, మఘ, ఉ.ఫ., చిత్త, విశాఖ, ఉ.షా, ధనిష్ఠ, శతభిషం, పూ.భా, ఉ.భా, రేవతి.

తిథి, వార నక్షత్రములు మూడునూ దుష్టములైనచో గృహమునకు పూర్తి దోషము. తిథి మాత్రమే దుష్టమైనచో దోషకారి కాదు. తిథి + వారము కలిసి దుష్టమైనచో స్వల్పదోషము కలుగును. తిథి + నక్షత్రములవల్ల అర్ధదోషము కలుగును. వార + నక్షత్రముల వల్ల త్రిపాద దోషము కలుగును.

ద్విపాద నక్షత్రములైన మృగశిర చిత్త నక్షత్రములలో 3 మాసములు ఇంటిని వదలాలి.

త్రిపాద నక్షత్రములైన కృత్తిక, పునర్వసు, ఉ.ఫ, విశాఖ, ఉ.షా. నక్షత్రాలలో మరణించినచో (4) నాలుగు మాసములు ఇంటిని వదలవలెను.

మృగశిర, చిత్త నక్షత్రములలో 3 మాసములు ఇంటిని వదలాలి.

భరణి, రోహిణి, మఘ నక్షత్రములలోగానీ, ధనిష్ఠాపంచకములోగాని మరణించినచో 6 మాసములు వదలాలి. ధనిష్ఠకు 6 మాసములు, శతతారకు 3 మాసములు, పూ.భా.కు 2 పక్షములు, రేవతికి 1 పక్షము ఇంటిని వదలాలని కొందఱి మతము, కానీ యిది ఉత్తమమూ, శాస్త్రసమ్మతమూ కాదు.

ఆశౌచ నిరూపణము

కూటస్థుని దగ్గర నుంచి యేడుగురు పురుషులవరకు సపిండులు, తరువాత యేడుగురు పురుషుల వరకు సమానోదకులు తరువాత యేడుగురు పురుషుల వరకు (21) సగోత్రులు అనియు చెప్పుచున్నవి. మరియు సాపిండ్యము, పురుష జనన విషయములో సప్త పూరుషము, స్త్రీ జనన విషయములో త్రిపూరుషమనియు చెప్పుచున్నది. ఈ సాపిండ్యాదుల ననుసరించియే ఆశౌచము ప్రవర్తించుచున్నది. ఆశౌచము, జాతాశౌచము, మృతాశౌచము అని రెండు విధములుగా నున్నది.

జాతాశౌచము

జననమందు : జాతులందరకు పది దినములు జాతాశౌచము గర్భస్రావము మాసమున జరిగిన తండ్రికి మాత్రము స్నానము, 5,6 మాసములందు జరిగిన తండ్రి జ్ఞాతులకు స్నానము 7,8,9 మాసములయందు జరిగిన అందరకు 10 దినములు ఆశౌచము.

తల్లికి : పురుష ప్రసవమునందు ముప్పది దినములు : స్త్రీ ప్రసవమునందు నలభై దినములు ఆశౌచము అనంతరము శుద్ధియగును. దీనిని నెల పురుడు అందురు. పది దినములవరకు అని రీక్ష్యత్వాది (చూడకుండుట) రూపమగు ఆశౌచము

అనంతరము, అస్పృశ్యత (తాకకుండుట) కర్మానర్హత (కర్మలకు పనికిరాకుండుట) రూపమగు ఆశౌచము. కుమార్తె ప్రసవించిన మొదట పుత్రజననమైతే ఆ కుమార్తె యొక్క తల్లిదండ్రులకు మూడు దినములు జాతాశౌచము.

మృతాశౌచము

జననము మొదలు పది దినములలోగా శిశువు మరణించిన జ్ఞాతులకు అందరకు జాతాశౌచముతో శుద్ధియగును. మృతాశౌచము లేదు. పది దినములకు పైన ఆరు మాసములకు లోగా శిశువు మరణించిన జ్ఞాతులకు స్నానమాత్రము. ఆరు మాసములకు పైన మూడు సంవత్సరములకు లోగా శిశువు మరణించిన తల్లిదండ్రులకు జ్ఞాతులకు బాల మరణమున ఒక దినమును, బాలికా మరణమున సద్యస్కాలాశౌచము. మూడు సంవత్సరములకు పైన ఉపనయనమగు వరకు జ్ఞాతులకు త్రిరాత్రము ఆశౌచము. ఉపనయనానంతరము వటువు మరణించిన, తల్లిదండ్రులకు, భ్రాతలకు అందరు జ్ఞాతులకు దశరాత్రము ఆశౌచము. మూడు సంవత్సరములకు పైన వివాహములోపల బాలికా మరణమునందు తల్లిదండ్రులకు భ్రాతలకు దశరాత్రాశౌచము జ్ఞాతులకు దినము ఆశౌచము. జ్ఞాతి (సపిండుని) మరణమునందు జ్ఞాతులకు దశరాత్రా శౌచము.

త్రిరాత్రాశౌచము

శిశు జననమందును, ఉపనీతుని మరణమందును సమానోదరులకు మూడు దినములు ఆశౌచము. సగోత్రులకు ఆశౌచము. అనుపనీతుని మరణమునందు స్నానమాత్రమే. (సపిండుడు సమానోదరుడు సగోత్రుడు మొదట వివరించబడియున్నారు) ఆశౌచ విషయములో ప్రమాణము.

దశాహేన సపిండానాం శుద్ధిస్యాత్తు త్రిరాత్రతః ।
సమానోదక జాతానాం, గోత్రజానా మహస్స్మృతం ॥

భగినీపుత్ర (తోబుట్టువు కుమారుని) మరణమందు తల్లి తోబుట్టువులకు, తల్లి సోదరులకు త్రిరాత్ర పరోక్షమున, పక్షిణి అనుపనీత మరణమునందు స్నానమాత్రము.

పినతల్లి అనాథ అయిన మేనమామ అనుపనీతుడైన స్నానమాత్రము, మాతామహి మాతామహులయొక్క మరణమునందు దౌహిత్రులకు త్రిరాత్రము పక్షిణి, అత్త, మామల మరణమందు అల్లునకు తన భార్య జీవించియున్న త్రిరాత్రము.

పక్షిణ్యాశౌచము

వివాహితయగు స్త్రీకి : 1. తల్లితండ్రి, 2. తల్లి తల్లి, 3. మేనమామ, 4. ఆయన కొడుకు, 5. కూతురు, 6. తల్లితోబుట్టువు, 7. ఆమెకొడుకు, 8. కూతురు, 9. తన తోబుట్టువు, 10. ఆమెకొడుకు, 11. కూతురు, 12. తనతోబుట్టినవాడు, 13. ఆయన కొడుకు, 14. కూతురు, 15. తండ్రి తోబుట్టువు, 16. ఆమెకొడుకు, 17. కూతురు, 18. తండ్రి తోబుట్టినవారు, 19. ఆయన కొడుకు, 20. కూతురు, 21. కొడుకు కూతురు, 22. కూతురి కూతురు, 23. తండ్రి తండ్రి, 24. తండ్రి తల్లి.

ఈ పై తెలిపిన 24 మందియొక్క మరణమునందు వివాహితయగు స్త్రీకి పక్షిణి ఆశౌచము సంభవించును. పక్షిణి అనగా దినమున్నర అశౌచము.

పురుషునకు : 1. మేనమామ కొడుకు, 2. కూతురు, 3. తల్లితోబుట్టువు కొడుకు, 4. కూతురు, 5. తండ్రి తోబుట్టువు కొడుకు, 6. కూతురు, 7. తనతోబుట్టువు, 8. ఆమె కొడుకు, 9. కూతురు, 10. తన సోదరుని కూతురు, 11. తండ్రి సోదరుని కూతురు, 12. కుమారుని కూతురు, 13. కూతురి కూతురు. ఈ పై తెలిపిన 13

మరణమునందు పురుషునకు పక్షిణి అశౌచము సంభవించును. ఈ పక్షిణి ఆశౌచము వివాహితులయగు స్త్రీలయొక్కయు, ఉపనీతులగు పురుషులయొక్కయు మరణమునందే సంభవించును. అంతకుపూర్వమే స్నానముచేతనే శుద్ధమగును. పక్షిణి అనగా అశౌచము విన్న పగలు భాగము. ఆ రాత్రి భాగము మరుదినము పగలు భాగము. భాగములు కలిసిన పక్షిణి అనబడును. రాత్రి విన్నను ఇటులనే రాత్రి పగలు, రాత్రి మూడు భాగములు పక్షిణి అనబడును.

ఏకదినాశౌచము

సవతి కూతురు యొక్క మరణమునందు సవతి తల్లికి, సవతి తల్లియొక్క మరణమునందు సవతి కూతరునకు, ఏకదినము, భిన్నోదరమాతలకు మరణమునందు ఒకదినము రాజు యొక్క మరణమునందు సన్నిధానమున ఒకదినము.

అతిక్రాంతాశౌచము

జనన విషయములో అతి క్రాన్తాశౌచములే అని చెప్పబడినది. మరణ విషయము దశాహాశౌచము కలవారికి 10 దినములు అతిక్రమించిన తరువాత స్నానమాత్రము త్రిరాత్రాశౌచము అతిక్రమించిన యెడల ఒక దినము అశౌచము. ఏకదినా శౌచము అతిక్రమించిన స్నానమాత్రం, పక్షిణ్యాశౌచము. అతిక్రమించిన దశాహమధ్యమందైన ఏకకాలము అనగా పగలు విన్న పగలు రాత్రి విన్న రాత్రి అశౌచము దశాహానంతరమందైన స్నానమాత్రము.

ఆశౌచ సాంకర్యమందు

జాతాశౌచకాలములో సమాన పరిమాణముగల మరియొక జాతాశౌచము వచ్చిన ఆదిపూర్వా శౌచశేషముతోడనే శుద్ధియగును. మృతాశౌచకాలములో సమపరిమాణముగల మృతాశౌచముకాని జాతాశౌచముకాని వచ్చినయెడల ఈ రెండును పూర్వాశౌచము శేషముతోడనే శుద్ధియగును.

ఆశౌచకాల నిర్ణయము

ఋతువు, జననము, మరణము రాత్రికాలముల జరిగిన నిర్ణయమార్గము సంధ్యాకాల వ్యతిరిక్తమగు రాత్రిని అనగా త్రియామము (రాత్రిని) మూడు భాగములు చేసి మొదటి 1, 2 భాగములు పూర్వ దినమునకు చెందినవిగాను చివరి రెండు భాగములు పరదినములకు చెందినవిగాను నిర్ణయింపదగియున్నవి.

బల్లి శరీరముపై పడిన కలుగు ఫలితములు

పురుషులకు : తలమీద - కలహం, బ్రహ్మరంధ్రం- మృత్యువు, ముఖము - ధనలాభం, ఎడమకన్ను-శుభము, కుడికన్ను- అపజయము, నుదురు - బంధుసన్యాసము, కుడిచెంప - దుఃఖము, ఎడమచెవి - లాభము, పై పెదవి - కలహం, క్రింద పెదవి - ధనలాభము, రెండుపెదవులపై - మృత్యువు, నోటియందు - రోగప్రాప్తి, ఎడమ భుజం - స్త్రీ సంగమము, కుడిభుజం - ఆరోగ్యము, చేతియందు - ధననష్టము, మణికట్టు - అలంకారప్రాప్తి, మోచేయి - ధననష్టము, వ్రేళ్ళపై - స్నేహితుల సందేశము, తొడలపై - వస్త్రనాశనము, పాదములు - కష్టము, కాలివ్రేళ్ళు - రోగము.

స్వప్నములు

సుస్వప్నములు : తాను మేడ ఎక్కినట్లుగాని, పర్వతమెక్కినట్లుగాని పండ్లచెట్లు, పాలుకారు చెట్లు నెక్కినట్లుగాని, రథము, గుఱ్ఱములు, ఏనుగులను చూచినట్లుగాని, ఎక్కినట్లుగాని, రాజు, బంగారము, ఎద్దు, ఆవు, పండ్లు, పూలు, ఆవుపాలు, ఆవునెయ్యి, కన్య, వేశ్య, రత్నములు, ముత్యములు, శంఖం, దేవతావిగ్రహములు, చందనము మరియు పుణ్యస్థలములను చూచినట్లుగాని, పాలు, తేనె, నెయ్యి, పెరుగు, పాయసము త్రాగినట్లుగాని, భక్ష్యములను తినినట్లుగాని, తెల్లని వస్తువులను చూచినట్లుగాని, పీతాంబరము ధరించినటులగాని, భగవంతుని పూజించినటులగాని, బంగారము కొనినటులగాని, స్వచ్ఛమైన నీటిని తాగినటులగాని బావినుండి నీటిని తోడినట్లుగాని, అన్నివాయిద్యములతో కూడిన సంగీతము వినినట్లుగాని, స్వప్నములో గాంచిన శుభము కలుగును.

దుస్స్వప్నములు : పాము, నువ్వులు, ఆముదము, ధాన్యములు తినుట, క్రూరమృగములు, ప్రత్తి, ఇనుము, ఉప్పు, కూలినమేడలు, బురదయందు మునిగినటులను, సూర్య, చంద్ర గ్రహణములు, నూనె పూసికొనినటుల, తన ఇల్లు కూలిపోయినటులను, కారాగృహమందు బంధించినటులను, విధవతో సంభోగించినటులను, తనకు రోగము వచ్చినటులను, మోదుగ చెట్టు నెక్కినటులను, తనకు వివాహము జరిగినటులను, ఆకాశమునుండి మంటలు భూమిపై పడినటులను, పిచ్చివానిని గాంచినటులను, పోతుల బండి నెక్కినటులను, నూతిలో పడినటులను, తాను సంగీతము పాడినటులను స్వప్నములో గాంచినయెడల అశుభములు, కష్టనష్టములు సంభవించును.

స్త్రీలకు : తలమీద - ప్రాణభయము, కొప్పుపై - రోగభయము, పిక్కలు - బంధు దర్శనము, ఎడమకన్ను - భర్త ప్రేమ, కుడికన్ను - మనోవ్యధ, ఛాతిపై - సుఖం, కుడిచెంప - పుత్రలాభము, పై కుడిచెవి - ధనలాభము, పై పెదవి - శతృత్వము, క్రింది పెదవి - నూతన వస్తులాభం, రెండు పెదవులపై - కష్టము, చన్నులపై - అధిక సుఖము, వీపుపైన - మరణవార్త, గోళ్ళపై - కలహము, చేతియందు- ధననష్టము, కుడిచేయి - ధనలాభము, ఎడమచేయి - మనోచలనము, వ్రేళ్ళపై - భూషణప్రాప్తి, కుడిభుజము - రతిసౌఖ్యము, తొడలు - వ్యభిచారము, మోకాళ్ళు - బంధనము, చీలమండలము - కష్టము, కుడికాలిపై - శతృనాశనము, కాలివ్రేళ్ళు - పుత్రలాభము.

అంగస్పందన

తల - భూలాభము, నుదరు - ప్రమోషను, కనుబొమ్మలమధ్య - ఇష్టులతో కలయిక, ముక్కు - సంతోషము, ముక్కుదూలం - కీర్తి వృద్ధి, నేత్రముల మొదలు- గొప్పతనము, కండ్లమధ్య - సంపద, కండ్ల చివర - ధనలాభము, కండ్లక్రింద - ఆటంకములు, కండ్లపై భాగం - ఇష్టమైనవి ప్రాప్తించును. చెవి - శుభవార్తా శ్రవణము, దవడలు - స్త్రీ సంభోగము, గొంతు - లాభము, భుజము - ఇష్టులతో కలయిక, శరీరం - ధనలాభము, చన్నులు - ఇష్టలాభము, ఛాతి - జయము, బొడ్డుభాగము - స్థానచలనము, నడుము - సంతోషము, ప్రక్కలయందు - సంతోషవృద్ధి, వీపుభాగం- జ్వరభయం.

పుట్టుమచ్చల ఫలము

1. చెక్కిళ్ళయందు మచ్చకలిగియుండెనేని కుడియెడమలలో నెందైనను ధనము గౌరవము కలుగును. 2. కుడికన్ను చివరియందు మచ్చకలిగియుండిన గుణవతియగు భార్య, భార్యా మూలక ధనమును లభించి శీఘ్రముగ వివాహము జరుగును. 3. కుడికన్ను బొమ్మమీద మచ్చ యుండిన కార్యభంగము, 4. నేత్రాంతముల మచ్చయుండిన శాంతము, ధైర్యము, జ్ఞానము, అకాలమృత్యువు, 5. చెక్కిళ్ళయందు తిలకములు గలిగిన దారిద్ర్యముచే బాధింపబడక కొంచెము ధనముగలవాడగును. 6. ముక్కు సమీపమున మచ్చయుండిన నిశ్చితకార్యసిద్ధి. 7. పై పెదవియందుగాని క్రింది పెదవియందుగాని యుండిన శుభకరము. మంచివస్తువులయందు ప్రీతి. 8. గడ్డము యందుండిన ధనము, కీర్తి గలిగియుండును. 9. గొంతుప్రక్కలయందుండిన ధనప్రాప్తి, గొప్పతనము. 10. కుడికన్ను మీద యుండిన బహు కష్టములు, ఆడసంతానము. 11. ఎడమ హస్తమునందు యుండిన ఇష్టకార్యసిద్ధి, 12. రొమ్మున యుండిన స్వల్పధనము. 13. ఎడమ కుచమునకు క్రిందగను రొమ్మునకు పై భాగమున యుండిన మిక్కిలి కోపిష్ఠి, అధర్మ ప్రవర్తకుడు, దేశసంచారి, చపలచిత్తుడు. 14. కడుపుమీద మచ్చయుండిన మలిన వస్త్రధారణ, భోజన ప్రియుడగును. 15. కుడితొడయందుండిన ధనవంతుడు, భార్యామూలక ధనవంతుడు. 16. ఎడమతొడ యందుండిన దరిద్రుడు, శత్రువులచే అపజయము. 17. కుడిమోకాలి యందుండిన స్త్రీ సౌఖ్యము. 18. ఎడమ మోకాలి యందుండిన అల్పబుద్ధి. 19. గిలక యందు మచ్చ యుండిన ఆలోచనాజ్ఞానము తక్కువ, బద్ధకము ఆయాసము. 20. చీలమండలయందు మచ్చయుండిన పురుషుడు స్త్రీ స్వభావము గలవాడగును. అట్టి మచ్చలు స్త్రీలకున్న యెడల అణకువ ధైర్యము, చురుకుదనము. 21. కుడి, ఎడమ పాదములలో ఎందైనను యుండిన ఆకస్మిక రోగములు, అకాల మృత్యువు. 22. బొడ్డు క్రింది భాగమున యుండిన బలహీనుడగును. 23. కుడి భుజమున యుండిన జ్ఞానము. మంచి గుణములు. 24. ఎడమ భుజము మీద యుండిన మిక్కిలి మూర్ఖుడు గుణహీనుడు. 25. కుడిచేతి యందుండిన ధైర్యము, బలము. 26. మోచేతికి చుట్టుభాగమున యుండిన సౌఖ్యవంతము. స్నేహితులయందు సద్భావము, చంచలచిత్తము. 27. అరచేతి క్రిందిభాగమున మణికట్టుకు పై భాగమున యుండిన తుదకు సౌఖ్యము, సంపదలు. 28. ముక్కున కిరుపార్శ్వముల తిలకము యుండిన అనేకదేశములు తిరుగును. 29. దవడల క్రింది భాగమున స్త్రీలకు మచ్చయుండిన శరీరబాధ, దుఃఖము. 30. నెత్తిన నల్లని మచ్చయుండిన కనికరములేని వాడగును. ఎర్రగా యున్నయెడల కోపియగును. 31. ముఖమున కెడమవైపున యుండిన చెడునడవడికలు. 32. పుట్టుమచ్చ ఎర్రగాగాని, తేనెవర్ణముగాగాని యుండిన దరిద్రము, సామాన్యము. 33. నల్లటి వర్ణములో యుండిన కార్యసిద్ధి. 34. నొసటనుండిన అకస్మాత్తుగా ధనము దొరకును. రాజాతిథ్యము. 35. కుడికణతకు మీదుగా కంటికి సమీపమున యున్నచో ధన, ధాన్య, సమృద్ధి, పూర్ణాయువు. 36. కుడిచెవియందు మచ్చయుండిన గౌరవము. 37. అరచేతియందు ధనధాన్యములు సమృద్ధి. 38. ఎడమ భుజమున యుండిన జగడములు. 39. ఎడమచెవి క్రింద యుండిన జలగండము. 40. గర్భమునకు ఎడమభాగమున యుండిన దుఃఖము. 41. కుడి పాదమున యుండిన గొప్పబుద్ధి. 42. ఎడమపాదమున అకాలమరణము. 43. ఎడమ చంకయందు యుండిన అకాల మరణము. 44. గొంతుకిరుపార్శ్వముల తిలకములుండిన యెడల ప్రాణాపాయము కలుగును.

తేనెతుట్లు, పుట్టలు, మొండిచేతులు కలిగిన ఫలము

గృహ మధ్యమందున, దక్షిణ భాగమందున, ఈశాన్యమందును, నైఋతి యందును, తేనెతుట్లు, పుట్టలు, మొండి చతులు కలిగిన యెడల ఆ గృహమును ఆరు మాసముల పర్యంతము విడిచిపెట్టి అనంతరము శాస్త్రోక్తముగా శాంతి చేయించి ప్రవేశింపవలెను. దీనివలన అపమృత్యు దోషము తొలగును.

మొండిచేతుల వలన కలుగు శుభాశుభములు

గృహము యొక్క పడమర భాగమునందు మొండి చేతులు కలిగిన యెడల గృహము క్షీణించును. కావున ఆరుమాసములు గృహమును విడిచిపెట్టినయెడల ఆ దోషము పరిహారమగును. తర్వాత శాంతిని చేసి ప్రవేశించవలెను. ఇవి రామహస్తము మరియు రావణ హస్తము అని రెండు విధములు. ఎరుపుగాను లేక తెల్లగా ఉండి సువాసనగలది రామహస్తము. దీనికి దోషము లేదు. ఇదిగాక నల్లని రంగుగ నుండి దుర్వాసనగలది రావణ హస్తము. దీనికి తప్పని సరియైన దోషపరిహారము చేయవలెను.

ఇతర ముఖ్య విషయములు

తేనెతెట్టె, ఉడుము, గుడ్లగూబపుట్ట, ఉప్పలి అనగా రావణ హస్తము ఇవి గృహమునకు మధ్య భాగము. ఈశాన్యము, ఆగ్నేయము, వాయువ్య దిశల యందున, గృహావరణములో సంభవించిన యెడల ప్రాణహాని కలుగును. మరియు తక్కిన దిశల యందున్నచో శుభము కలుగును. దోషమగు దిక్కులయందు కలిగిన యెడల మూడు మాసములు ఇల్లు విడిచిపెట్టి తర్వాత శాస్త్రోక్తముగా శాంతిని చేసి ప్రవేశించవలెను.

ఇంటిమీద గుడ్లగూబ వ్రాలినను, కూసినను ఫలములు

గృహముపైన ఆగ్నే దిశన గుడ్లగూబ వ్రాలినచో శిశు నాశనము కలుగును. ఇతర స్థానములందు వ్రాలిన శుభము కలుగును. గుడ్లగూబ రాత్రి మొదటిజామున ఇంటిమీదనెక్కి, కూసిన కష్టము, రెండవ జామున నష్టము, మూడవ జామున దుఃఖము, నాల్గవ జామున శుభము కలుగును.

పుష్కర వివరములు

బృహస్పతి గోచార రీత్యా సంవత్సరమున కొకపరి ఒక్కొక్క రాశిలో సంచరించునపుడు జరిగే రాశి సంక్రమణ సమయమే పుష్కరకాలమందురు. పండ్రెండు రాశులలో పండ్రెండు నదులకు క్రమముగా పుష్కర వచ్చును. ఈ పుష్కర కాలము సంక్రమణ సమయము నుండి సుమారు పండ్రెండు రోజులు వుండును. 1. మేషం - గంగానది, 2. వృషభం - నర్మదానది, 3. మిధునం - సరస్వతీనది, 4. కర్కాటకం - యమునానది, 5. సింహం - గోదావరీ నది, 6. కన్య - కృష్ణానది, 7. తుల - కావేరి నది, 8. వృశ్చికం - తామ్రపర్ణీనది, 9. ధనస్సు - పుష్కరవాహినీ, 10. మకరము - తుంగభద్రానది, 11. కుంభం - భీమరథీ నది, 12 మీనం - ప్రణీతా నది.

నిద్రనుండి లేవగానే చూడదగిన వస్తువులు

నిద్రనుండి లేవగానే తామరపువ్వు, బంగారము, దీపము, అద్దము, సూర్యుడు, మండని నిప్పు, ఎఱుపు వస్తువులు, చందనము, సముద్రము, పొలము, మేఘముచే కప్పబడిన పర్వతము, దూడగ లావు, తన కుడిచేయి, భార్యను, తనయందు

ప్రేమగలవారిని, మృదంగము వీటిని చూచుట ఉత్తమము. అద్దము చూచుటవలన వీర్యవృద్ధి, సంతోషము, సర్వవశీకరణము జ్ఞానము ఎక్కువగును. మరియు ఉన్నతుడు, అడవి ఏనుగు, నల్లకోడి, రాజదర్శనము, గోపురము వీనిని చూచుట ఉత్తమము.

కాకి, పిల్లి ఎదురైనచో కలుగు శుభశకునములు

ప్రయాణ సమయమున పిల్లులు అడ్డముగా పోయినచో కార్యభంగమగును. ఎలుకను నోట కరచుకుని యెదురైనచో తనకు విజయము కలుగును. విరోధుల కపజయము కలుగును. కనుక మంచిది. తాను చేయబూనిన పనికి పిల్లి అడ్డముగా నడచినయెడల ఆ పని విధ్వంసమగుట తప్పదు. ముఖము తుడుచుకొనుచు నెదురుపడిన యెడల యింటికి వచ్చెదరు.

ప్రయాణోపయోగ ఆనందాది యోగములు

ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని	యోగం	ఫలము
అశ్విని	మృగ	ఆశ్రేష	హస్త	అనూ	ఉ.షా.	శత	ఆనంద	ద్రవ్యలాభం
భరణి	ఆర్ద్ర	మఘ	చిత్ర	జ్యేష్ఠ	అభి	పూ.భా.	కాలదండ	కార్యవిఘ్నం
కృత్తిక	పున	పూ.ఫ.	స్వాతి	మూల	శ్రవ	ఉ.భా.	ధూమ్ర	ధనహాని
రోహి	పుష్య	ఉ.ఫ.	విశాఖ	పూ.షా.	ధని	రేవతి	ప్రజాపతి	కార్యసిద్ధి
మృగ	ఆశ్రే	హస్త	అనూ	ఉ.షా.	శత	అశ్వి	సౌమ్య	కార్యసిద్ధి
ఆర్ద్ర	మఘ	చిత్ర	జ్యేష్ఠ	అభి	పూ.భా.	భర	ధ్వాంక్ష	కార్యవిఘ్నం
పునర్వ	పూ.ఫ.	స్వాతి	మూల	శ్రవ	ఉ.భా.	కృత్తి	ధ్వజ	రాజ్యలాభం
పుష్య	ఉ.ఫ.	విశాఖ	పూ.షా.	ధని	రేవతి	రోహి	శ్రీవత్సలక్ష్మి	లాభం
ఆశ్రేష	హస్త	అనూ	ఉ.షా.	శత	అశ్వి	మృగ	వజ్ర	కలహం
మఘ	చిత్ర	జ్యేష్ఠ	అభి	పూ.భా.	భర	ఆర్ద్ర	ముద్గర	మరణం
పూ.ఫ.	స్వాతి	మూల	శ్రవ	ఉ.భా.	కృత్తి	పున	ఛత్ర	రాజ్యలాభం
ఉ.ఫ.	విశాఖ	పూ.షా.	ధని	రేవతి	రోహి	పుష్య	మిత్ర	కార్యసిద్ధి
హస్త	అనూ	ఉ.షా.	శత	అశ్విని	మృగ	ఆశ్రే	మానస	స్త్రీలాభం
చిత్ర	జ్యేష్ఠ	అభి	పూ.భా.	భర	ఆర్ద్ర	మఘ	పద్మ	ఐశ్వర్యం
స్వాతి	మూల	శ్రవ	ఉ.భా.	కృత్తి	పున	పూ.ఫ.	లంబ	చికాకులు
విశాఖ	పూ.షా.	ధనిష్ఠ	రేవతి	రోహి	పుష్య	ఉ.ఫ.	ఉత్పాత	ద్రవ్యనాశనం
అనూ	ఉ.షా.	శత	అశ్వి	మృగ	ఆశ్రే	హస్త	మృత్యు	ప్రాణహాని
జ్యేష్ఠ	అభి	పూ.భా.	భర	ఆర్ద్ర	మఘ	చిత్ర	కాల	కార్యహాని
మూల	శ్రవ	ఉ.భా.	కృత్తి	పున	పూ.ఫ.	స్వాతి	సిద్ధ	కార్యసిద్ధి
పూ.షా.	ధనిష్ఠ	రేవతి	రోహి	పుష్య	ఉ.ఫ.	విశా	శుభ	శుభకార్యసిద్ధి
ఉ.షా.	శత	అశ్వి	మృగ	ఆశ్రే	హస్త	అనూ	అమృత	స్త్రీ సంతోషం
అభి	పూ.భా.	కృత్తిక	పున	పూ.ఫ.	స్వాతి	జ్యేష్ఠ	మునల	భోజనహాని
శ్రవణ	ఉ.భా.	కృత్తిక	పున	పూ.ఫ.	స్వాతి	మూల	గదా	అశుభము
ధనిష్ఠ	రేవతి	రోహి	పుష్య	ఉ.ఫ.	విశాఖ	పూ.షా.	మాతంగ	స్వర్ణలాభము
శతభి	అశ్వని	మృగ	ఆశ్రేష	హస్త	అనూ	ఉ.షా.	రాక్షస	క్లేశము
పూ.భా.	భర	ఆర్ద్ర	మఘ	చిత్ర	జ్యేష్ఠ	అభి	చర	దుర్వార్తాశ్రవణం
ఉ.భా.	కృత్తిక	పునర్వ	పూ.ఫ.	స్వాతి	మూల	శ్రవ	స్థిర	కార్యసిద్ధి
రేవతి	రోహి	పుష్య	ఉ.ఫ.	విశా	పూ.షా.	ధని	వర్ధమాన	అతిశయలాభం.

శకునములు

శభశకునములు : సపరివారముతో వచ్చుచున్న రాజు, పాలు, చెఱకు, గడలు, గరుడపక్షి, పక్షుల సమూహాము, తేనె, అక్షితలు, రుద్రాక్షలు, ఇద్దరు బ్రాహ్మణులు, వ్యభిచారి, మంగళ వాయిద్యములు, మంచివాసన గల పుష్పములు, మంట, అన్నము, కమలములు, తెల్లని బట్టలు, ముత్తైదువలు, కల్లుకుండలు, దీపం, పశువులు,వేదమంత్రములు, పూర్ణకలశములు, శవము, నెయ్యి, చేపలు, కుక్క, గుర్రము, కోతులు ఎదురైన శుభము సంభవించును.

అశుభ శకునములు : జంతువులు చెవులాడించుట, జంతువులు రెండు పోట్లాడుకొనుట, జంతువులు సంభోగించుట, జంతువులు మూత్రము పోయుట, ఎద్దు, తన చేతినుండి వస్త్రము జారిపడుట, స్తంభముచే తాకుట, భోజనము చేసివ్రెళ్ళుమని వెనుకకు పిలచుట, గొడుగు, ఒకమాట వినిపొమ్మని పలుకువినబడిన, త్రాగినవాడు, గ్రుడ్డివాడు, ఉగ్రరూపి, కుంటివాడు, రోగి, మంగళవాద్యములు మ్రోగించుట, స్నానం చెయ్యనివాళ్ళు, విధవస్త్రీ, బట్టలులేనివాడు, దీపముతో వున్న ప్రత్తి, శత్రువులు అపుడే క్షౌరం చేసికొనుచు కనబడుట, నత్తివాడు, చర్మములు, బొగ్గులు, ఎముకలు, ఉప్పు, ఉడుము, పాము, పిల్లి, కుందేలు, పెద్దపులి, గొడ్రాలు, పంది, నూనె, మజ్జిగ, ప్రత్తి, కట్టెలు, వట్టికుండలు, ఇవి ఎదురువచ్చిన అశుభములు తప్పని సరియైనచో ఓం నమోభగవతే వాసుదేవాయ మంగళమ్ అని స్మరించవలెను.

భార్గవ పంచాంగము

గం.ని.	గం.ని.	ఆదివారం	సోమవారం	మంగళవారం	బుధవారం	గురువారం	శుక్రవారం	శనివారం
6-00	6-24	లాభం	వివాదం	ధనలాభం	దుర్వార్త	ధనలాభం	కార్యజయం	కష్టము
6-24	6-48	ధనలాభం	లాభం	సుఖం	మనోబాధ	కలహం	మిశ్రమలాభం	సుఖం
6-48	7-12	కలహం	క్షేమం	భయం	ధనలాభం	భయం	ధనలాభం	విరోధం
7-12	7-36	అనారోగ్యం	ధనలాభం	కష్టములు	కార్యజయం	శుభం	శుభం	ధనలాభం
7-36	8-00	చోరభయం	భూలాభం	జయం	భయం	కార్యసిద్ధి	విరోధం	జయం
8-00	8-24	శత్రువృద్ధి	ధననష్టం	సుఖం	సుఖం	కార్యజయం	జయం	కార్యజయం
8-24	8-48	కార్యసిద్ధి	కార్యసిద్ధి	సుఖం	సుఖం	ధనలాభం	హాని	కార్యలాభం
8-48	9-12	సుఖం	వస్తుప్రాప్తి	భయం	భీతి	లాభం	స్నేహం	సన్మానం
9-12	9-36	క్షేమం	ఇష్టసిద్ధి	విరోధం	ధనలాభం	కలహం	అశుభం	కార్యహాని
9-36	10-00	మిత్రవృద్ధి	సుఖం	మనోభయం	మిశ్రమఫలం	కార్యజయం	మిశ్రమఫలం	అనారోగ్యం
10-00	10-24	కార్యభంగం	స్త్రీలాభం	సుఖం	కార్యసిద్ధి	వృత్తిలాభం	సౌఖ్యం	సౌఖ్యం
10-24	10-48	సుఖం	కార్యసాధన	కార్యహాని	మిశ్రమఫలం	శుభం	ధనలాభం	సంతానం
10-48	11-12	జయం	కార్యహాని	మిశ్రమం	శుభం	ధనలాభం	క్షేమం	భయం
11-12	11-36	కార్యసిద్ధి	వివాదం	భయం	లాభం	ఆరోగ్యం	కార్యసిద్ధి	మిత్రప్రాప్తి
11-36	12-00	కలహం	కార్యసిద్ధి	కష్టము	శుభం	నష్టం	వాహనభీతి	జయం
12-00	12-24	ఇష్టసిద్ధి	ఇష్టలాభం	రోగపీడ	సౌఖ్యం	కార్యనష్టం	సుఖం	ధనలాభం
12-24	12-48	కార్యహాని	ధనలాభం	లాభం	ఫలసిద్ధి	విరోధం	భయం	శుభం
12-48	1-12	జయం	కార్యజయం	కార్యసిద్ధి	క్షేమం	కార్యసిద్ధి	శుభం	మిశ్రమఫలం
1-12	1-36	ఇష్టసిద్ధి	శుభం	కార్యహాని	కొద్దిలాభం	బంధనం	సుఖహాని	కార్యసిద్ధి
1-36	2-00	సంతాపం	మిశ్రమఫలం	ఉద్యోగలాభం	వివాదం	హాని	ధనవ్యయం	కార్యజయం
2-00	2-24	ధనవ్యయం	సుఖం	వ్యర్థం	ఇష్టసిద్ధి	కలహం	కార్యజయం	జయం
2-24	2-48	విరోధం	మనస్తాపం	కార్యహాని	లాభం	జయం	సౌఖ్యం	మిశ్రమలాభం
2-48	3-12	ధనలాభం	కార్యసిద్ధి	అపజయం	ఉద్యోగలాభం	కార్యభంగం	భయం	విరోధం
3-12	3-36	శత్రువృద్ధి	ప్రయాణం	శత్రుజయం	విజయం	అశుభం	కార్యహాని	రోగపీడ
3-36	4-00	కలహం	ధనలాభం	ధనవ్యయం	అభీష్టసిద్ధి	స్నేహం	నష్టం	మనస్తాపం
4-00	4-24	రోగం	విద్యాలాభం	సుఖం	శుభం	అధికజయం	అపవాదులు	లాభం
4-24	4-48	ధనలాభం	కార్యనష్టం	కార్యలాభం	క్షేమం	కలహం	భయం	కార్యసిద్ధి
4-48	5-12	కార్యసిద్ధి	గౌరవం	క్షేమం	జయం	మనోభీతి	కార్యనష్టం	లాభం
5-12	5-36	నష్టం	శుభం	కార్యసిద్ధి	ఉద్యోగలాభం	జయం	కార్యజయం	సుఖం
5-36	6-00	భూలాభం	అధికారలాభం	సౌఖ్యం	అశుభం	కార్యసిద్ధి	ధనలాభం	జయం

గౌరీ పంచాంగము

శ్లో॥ సతిథిర్నచన నక్షత్రం నయోగాః కరణంతథా॥ నహోరాయోగినీ చక్రం నలగ్నం నతమోగుణః వ్యతిపాతేచ సంక్రాంతౌ భద్రాయా మశుభేదినే। శివాలిఖితమాలోక్య సర్వత్ర విజయీభవేత్॥

దివా ముహూర్తములు

గం.ని.	ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
7-30	ఉద్యోగ	అమృ	రోగం	విషం	విషం	రోగం	రోగం
9-00	లాభం	విషం	ఉద్యోగం	అమృతం	జ్వరం	జ్వరం	జ్వరం
10-30	విషం	ఉద్యోగం	జ్వరం	సుఖం	జ్వరం	అమృతం	అమృతం
12-00	అమృతం	లాభం	లాభం	ఉద్యోగం	లాభం	కలహం	ఉద్యోగం
1-30	సుఖం	జ్వరం	అమృతం	రోగం	అమృతం	లాభం	లాభం
3-00	ధనం	అమృతం	ఉద్యోగం	సుఖం	విషం	సుఖం	లాభం
4-30	అమీతం	లాభం	విషం	ధనం	కలహం	ధనం	ధనం
6-00	విషం	ధనం	లాభం	అమృతం	జ్వరం	అమృతం	లాభం

రాత్రి ముహూర్తములు

గం.ని.	ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
7-30	శుభం	రోగం	జ్వరం	లాభం	సుఖం	అమృతం	విషం
9-00	అమృతం	లాభం	ఉద్యోగం	రోగం	రోగం	జ్వరం	ఉద్యోగం
10-30	జ్వరం	ఉద్యోగం	కలహం	విషం	కలహం	కలహం	వుభం
12-00	రోగం	ధనం	లాభం	ఉద్యోగం	లాభం	లాభం	అమృతం
1-30	కలహం	రోగం	రోగం	శుభం	ఉద్యోగం	శుభం	కలహం
3-00	లాభం	అమృతం	లాభం	లాభం	జ్వరం	ధనం	రోగం
4-30	ఉగ్యోగం	విషం	ఉద్యోగం	ధనం	లాభం	అమృతం	అమృతం
6-00	రోగం	జ్వరం	ధనం	లాభం	ఉద్యోగం	విషం	లాభం

గ్రహకాల హోరలు (పగలు హోరలు)

వారం	6-7	7-8	8-9	9-10	10-11	11-12	12-1	2-1	2-3	3-4	4-5	5-6
ఆది	సూర్య	శుక్ర	బుధ	చం	శని	గురు	కుజ	సూర్య	శుక్ర	బుధ	చం	శని
సోమ	చం	శని	గురు	కుజ	సూర్య	శుక్ర	బుధ	చం	శని	గురు	కుజ	సూర్య
మంగ	కుజ	సూర్య	శుక్ర	బుధ	చం	శని	గురు	కుజ	సూర్య	శుక్ర	బుధ	చం
బుధ	బుధ	చం	శని	గురు	కుజ	సూర్య	శుక్ర	బుధ	చం	శని	గురఉ	కుజ
గురు	గురు	కుజ	సూర్య	శుక్ర	బుధ	చం	శని	గురు	కుజ	సూర్య	శుక్ర	బుధ
శుక్ర	శుక్ర	బుధ	చం	శని	గురు	కుజ	సూర్య	శుక్ర	బుధ	చం	వని	గురు
శని	శని	గురు	కుజ	సూర్య	శుక్ర	బుధ	చం	శని	గురఉ	కుజ	సూర్య	శుక్ర

రాత్రి హోరలు

వారం	6-7	7-8	8-9	9-10	10-11	11-12	12-1	2-1	2-3	3-4	4-5	5-6
ఆది	గురు	కుజ	సూర్య	శుక్ర	బుధ	చం	శని	గురు	కుజ	సూర్య	శుక్ర	బుధ
సోమ	శుక్ర	బుధ	చం	శని	గురు	కుజ	సూర్య	శుక్ర	బుధ	చం	శని	గురు
మంగ	శని	గురు	కుజ	సూర్య	శుక్ర	బుధ	చం	శని	గురు	కుజ	సూర్య	శుక్ర
బుధ	సూర్య	శుక్ర	బుధ	చం	శని	గురు	కుజ	సూర్య	శుక్ర	బుధ	చం	శని
గురు	చం	శని	గురు	కుజ	సూర్య	శుక్ర	బుధ	చం	శని	గురు	కుజ	సూర్య
శుక్ర	కుజ	సూర్య	శుక్ర	బుధ	చం	శని	గురు	కుజ	సూర్య	శుక్ర	బుధ	చం
శని	బుధ	చం	శని	గురు	కుజ	సూర్య	శుక్ర	బుధ	చం	శని	గురు	కుజ

రజస్వలా శాంతి నక్షత్ర విమర్శన చక్రము

రాశి	రాశ్యాధిపతి	రాశికూటమి	ప్రసూతి శాంతి నక్షత్రములు	రజస్వలా శాంతి నక్షత్రములు
మేషం	కుజః	స్త్రీ2 మారకము	1పాదం శాంతి	శుభం
	కుజః	పు12 మృత్యువు	3పాదం శాంతి	11 మా కూడదు
మేషం, 3వృషభం	కుజ-శుక్ర		3 పాదం శాంతి	శాంతి4మా
వృషభం	శుక్రః	స్త్రీ1 దీర్ఘాయువు	శాంతి	శుభం
2వృషభం,2మిధు	శుక్ర-బుధ	పు10	శుభం	శుభం
మిధునం	బుధ	స్త్రీ 3 దుఃఖము	సామాన్యశాంతి	శాంతి 6 మా
3మిధు1కటకం	బుధ-చం	పు10	శుభం	శాంతి5మా
కటకం	చంద్రః	స్త్రీ 10 సౌఖ్యం	2-3 పాదం శాంతి	శుభం
కటకం	చంద్రః	పు3 శాంతి	శాంతి 6 మా	శుభం
సింహం	రవిః		1 పాదం శాంతి	శుభం
సింహం	రవిః	స్త్రీ 4 దైన్యం	శాంతి	శాంతి 8 మా
1 సింహం-3కన్యా	రవి-బుధ	పు11దారిద్ర్యం	1పాదం శాంతి	శుభం
కన్యా	బుధః	స్త్రీ11 ధనవృద్ధి	శాంతి	శుభం
2కన్యా-2తుల	బుధ-శుక్ర	పు4	3పాదంశాంతి	శుభం

రాశి	రాశ్యాధిపతి	రాశికూటమి	ప్రసూతి శాంతి నక్షత్రములు	రజస్వలా శాంతి నక్షత్రములు
తుల	శుక్రః		శుభం	శుభం
3తుల-1వృశ్చికం	శుక్రః-కుజ	స్త్రీ5 అరిష్టము	శుభం	శుభం
వృశ్చికం	కుజః	పు9	శాంతి	శుభం
వృశ్చికం	కుజః	స్త్రీ 9	శాంతి	శాంతి 4 మా
ధనుస్సు	గురుః	పు5 శుభం	శాంతి	శుభం
ధనుస్సు	గురుః		3 పాదం శాంతి	శాంతి8మా
1ధను-3మకరం	గురు-శని	స్త్రీ6సంతాన	శుభం	శుభం
మకరం	శనిః	పు8 నష్టం	శుభం	శుభం
2మకరం-2కుంభం	శనిః	స్త్రీ 8 సుపుత్ర	శుభం	శుభం
కుంభం	శనిః	పు6ప్రాప్తి	శుభం	శుభం
3కుంభం-1మీనం	శని-గురు		శాంతి	శాంతి8మా
మీనం	గురుః	స్త్రీ-7 మంగళ	శుభం	శుభం
మీనం	గురుః	పు3 కరము	శాంతి	శుభం

గృహమునకు సంబంధించిన కొన్ని వివరములు

శ్లో॥ మదు జ్వాలంతు పక్షీణాం వల్మీకే హస్తజాయతే ।
గృహమధ్యే యామాగ్నేయం నైఋుత్యాం వారుణం మృతమ్ ॥

భావం : ఇంటియందు మధ్యలోను దక్షిణమునందు, ఆగ్నేయంలోను, నైఋుతియందు వారున్న దిక్కునందు తేనె తుట్టలుగాని నిర్మితమైనచో యజమానికి మృత్యుగండము కలుగును.

శ్లో॥ షణ్మాసం మధుహస్త జాతశశకం మాసత్రిశ్వానోలుకం ।
గృధ్రం వాయస జంబు జంతుఘుగృహేగత్వాసమాసార్థకమ్ ॥
పక్షం వర్ణకపోత గోధ సమయే గచ్ఛంతి యే మందిరమ్ ।
తే ముంచామి శుభప్రదం వసతుమే శ్రేష్ఠం వసిష్ఠా దిభిః ॥

భావం : ఇంటిలో పెద్దపిట్టగానీ, ఉడుముగానీ, గువ్వపిట్టగానీ, కుందేలుగానీ ప్రవేశించినచో దోషదాయకము. తేనెపట్టు ఉన్నందుకు, ఉప్పలములకు ఆరు మాసములు పెద్ద పిట్ట, కాకి, నక్కలు ప్రవేశించినచో ఒకటిన్నర మాసమును, గువ్వ, కుందేలు ప్రవేశించినచో 15 దినములు గృహమును వదలాలి.

శ్లో॥ కపోత శశి గోధాచ జంబుకో గృహమా విశేత్ ।
భుజంగ క్రూర పక్షిణః గృహకర్తా వినశ్యతి ॥

భావం : పావురము, కుందేలు, గ్రద్ద, సర్పము, రాబందు, నక్క గృహమున ప్రవేశిస్తే గృహమేధి (యజమాని)కి ప్రాణహానియని తెలుసుకొనవలెను. నియమిత కాలము గృహము వదిలాక యథావిధిగా శాంతి జరిపించి మరల గృహప్రవేశము చేయవలెను.

గమనిక : గృహమునందు ఉడుత ప్రవేశించినచో ఉడుము ప్రవేశించిన ఏ దోషమో అదే దోషమని గమనించవలెను.

గృహారంభ గృహప్రవేశములకు వృషభచక్రం సూర్యనక్షత్రము మొదలుకొని నిత్య నక్షత్రము వరకు లెక్కింపగా		గృహప్రవేశమునకు కలశచక్రం సూర్యనక్షత్రము మొదలుకొని నిత్య నక్షత్రము వరకు లెక్కింపగా	
3 శిరస్సు	- మృత్యుప్రదము	1 శిరస్సు	- శిరచ్ఛేదము
4 ముందుకాళ్లు	- దురవస్థ	4 ప్రాగ్భాగము	- పరదేశగమనము
4 వెనుకకాళ్లు	- చిరకాలస్థితి	4 దక్షిణభాగము	- నిర్భయము
3 తోక	- దేశభ్రమణము	4 పశ్చిమభాగము	- ధాన్యము
4 ఎడమ పార్శ్వము	- ధనప్రదము	4 ఉత్తరభాగము	- దారిద్ర్యము
4 కుడి పార్శ్వము	- ధాన్యము	4 మధ్యభాగము	- గర్భస్రావము
3 పృష్ఠభాగము	- సంపద	3 కంఠస్థానము	- సంపద
3 ముఖము	- పశులాభము	3 అధఃస్థానము	- పూర్ణాయువు

జన్మరాశి, నామరాశి చూచుకొని జరుపవలసిన కార్యక్రమములు

గృహ నిర్మాణ ప్రారంభము, వ్యవహారములు, మంత్ర ప్రతిష్ఠాపనము, గృహ ప్రవేశము, వివాహము, దానము, చుట్టరికములు, రాజదర్శనము, భూబలము, పుణ్యతీర్థ ప్రయాణములు, యుద్ధ ప్రయత్నములు మొదలగునవి నామనక్షత్రమును చూడవలెను. శరీ సంబంధితములైన శుభాశుభ కర్మలకు జన్మనక్షత్రమును చూడవలెను. నలుబది యేండ్లు వయసుపైబడిన వారికి జన్మనక్షత్రము చూడకూడదనే పద్ధతి ఉన్నది. ఇది శాస్త్ర సమ్మతము కాదు. జీవించి ఉన్నంతకాలము, జన్మనక్షత్రమును చూచుటయే శ్రేయస్కరము.

సమస్త కార్యోపయోగ నక్షత్ర వివేచన

శ్లో॥ మఘా మృగశిరో హస్తా। స్వాతీ మూలానురాధయో।
రోహిణీ రేవతీచైవ। ఉత్తరాణాం త్రయం తథా॥
పుష్యాశ్వినీ తథా చిత్త। ధనిష్ఠా శ్రవణం వసుః॥
సర్వాణి శుభకార్యాణి। సిద్ధ్యంతే తె శుభేషుచ॥

1. మఘ	5. మూల	9. ఉత్తరఫల్గుణి	13. అశ్విని
2. మృగశిర	6. అనూరాధ	10. ఉత్తరాషాఢ	14. చిత్త
3. హస్త	7 రోహిణి	11. ఉత్తరాభాద్ర	15. ధనిష్ఠ
4. స్వాతి	8. రేవతి	12. పుష్యమి	16. శ్రవణం
			17. పునర్వసు

ఈ పై నక్షత్రాలు సర్వకార్య నిర్వహణార్థములు

శీఘ్ర వివాహము కొరకు

దేవేంద్రాణి నమస్తుభ్యం దేవేంద్రప్రియభామిని।
వివాహం భాగ్యమారోగ్యం పుత్రలాభం చ దేహి మే॥
హే గౌరీశంకర అర్ధాంగే యథాత్వం శంకరప్రియా।
తథామాం కురు కురు కళ్యాణీ॥ (రోజుకు 108 సార్లు)

అన్యోన్య దాంపత్యంకొరకు

జాయాపత్యే మధుమతీం వాచం వదతు శాన్తిదామ్। (రోజుకు 108 సార్లు)

పిల్లలు మాట విని అనుకూలం కావడానికి

అనువ్రతః పిత్రుః పుత్రో మాత్రా భవతు సమ్మనాః (రోజుకు 108 సార్లు)

పితృదోష నివారణకు

'ఇమం మమ ప్రస్తరమాహినే దాజ్ఞి రాభిః పిత్రుస్యవిధానః (రోజుకు 108సార్లు)

బాలగ్రహదోష నివారణకు

బాలగ్రహః పఠేనిత్యం కుమారం శాంతిదాయకం।
తేజాయుర్ బలవర్చోభి దీర్ఘాయుశ్యంప్రసాదకమ్॥ (రోజుకు 108 సార్లు)

సంతానంకొరకు

దేవకీసుత గోవింద వాసుదేవ (దేవదేవ) జగత్పతే।
దేహిమే తనయం కృష్ణత్వామహం శరణం గతః॥ (రోజుకు 108 సార్లు)

నైసర్గిక గ్రహమైత్రి గ్రహములు శత్రు, మిత్ర, సమత్వ నిర్ణయ చక్రము

గ్రహములు	మిత్రులు	శత్రువులు	సములు
రవి	కుజ, గురు, చంద్ర	శుక్ర, శని	బుధ
చంద్ర	రవి, బుధ	-	కుజ, గురు, శని, శుక్ర
కుజ	రవి, గురు, చంద్ర	బుధ, శుక్ర	శని
బుధ	రవి, శుక్ర	చంద్ర	కుజ, గురు, శని
గురు	రవి, చంద్ర, కుజ	బుధ, శుక్ర	శని
శుక్ర	బుధ, శని	రవి, చంద్ర	కుజ, గురు
శని	బుధ, శుక్ర	రవి, చంద్ర, కుజ	గురు
రాహువు	శుక్ర, శని	రవి, చంద్ర, కుజ	-
కేతువు	రవి, చంద్ర, గురు	శుక్ర, శని	-

సంయుక్తాక్షర నామ నక్షత్ర సూచిక

పేరు	నక్షత్రం	పాదం
కృష్ణుడు	మృగశిర	3
హృష్ణుడు	స్వాతి	1
శ్రీధరుడు	చిత్త	4
క్షేత్రపాలుడు	హస్త	2
జ్ఞానుడు	ఆర్ద్ర	3
భీముడు	మూల	4

పేరు	నక్షత్రం	పాదం
భైరవుడు	పూ.షా.	3
బ్రహ్మ	చిత్త	3-4
ప్రభాకరుడు	చిత్త	3-4
ప్రహ్లాదుడు	అశ్విని	3-4
ఫణి	ఉత్తర	3
ద్రోణుడు	స్వాతి	3
ద్రౌపది	స్వాతి	3

వాస్తుపురుష లక్షణములు

గృహనిర్మాణ నిమిత్తము నిర్ణయించిన స్థలంలో ఎడమ ప్రక్కగా వాస్తుపురుషుడు శయనించును. కానీ శిరస్సు వివిధ మాసములందు వేర్వేరు దిక్కులలో నుండును. శిరస్సు తూర్పుదిశగా నున్న మాసములు - భాద్రపదము, ఆశ్వయుజం, కార్తీకం, శిరస్సు, పశ్చిమ దిశగానున్న మాసములు ఫాల్గుణము, చైత్రము, వైశాఖము, శిరస్సు దక్షిణ దిశగానున్న మాసములు మార్గశీర్షము, పుష్యమి, మాఘము. శిరస్సు ఉత్తరదిశగా నున్న మాసములు - జ్యేష్ఠము, ఆషాఢము, శ్రావణము.

ఆయా మాసాలలో వాస్తు పురుషుని పాదములున్నవైపు, అతని దృష్టి పడేవైపు గృహనిర్మాణం చేపట్టరాదు.

గ్రామచక్రము

ఒక గ్రామమున నివాసమేర్పరచదలచుకొన్నప్పుడు ఆ గ్రామములో తనకు కలసివచ్చునా రాదా అని చూచుకొనుటకు రెండు పద్ధతులు గలవు.

మొదటి పద్ధతి : నామనక్షత్రమారభ్య గ్రామనక్షత్ర గణ్యాతే తన నామనక్షత్రము నుండి మొదలిడి గ్రామ నక్షత్రము వరకు లెక్కించుట.

రెండవ పద్ధతి : గ్రామనక్షత్ర మారభ్యనామ నక్షత్రగణ్యాతే ఆ గ్రామ నక్షత్రమునుండి మొదలిడి నామ నక్షత్రము వరకు లెక్కిడుట.

తేనెపట్టు, పుట్టలు ఇంటియందు ఉంటే వచ్చు ఫలితాలు

ఇంటిమధ్యలోగానీ, దక్షిణదిక్కుగానీ, ఈశాన్యంలోగానీ, నైఋతియందుగానీ, ఆగ్నేయంలోగానీ తేనెపట్టులు, పుట్టలు, మొండిచేతులు ఉంటే ఆ గృహమును ఆరునెలల పాటు విడిచిపెట్టాలి. ఆ వ్యవధి తరువాత శాంతి చేసి గృహప్రవేశం చేయాలి. అట్లు చేయనిచో అపమృత్యుదోషం కలుగును.

నవగ్రహ దశ అంతర్దశా వివరములు

చేయదగు జప దానాలు - శాంతులు

రవి గ్రహం (రవి మహర్దశ) - 6 సంవత్సరములు

	కాలం			మొత్తం కాలం			
అంతర్దశ	సం	మా	ది	సం	మా	ది	జపశాంతి దానాదులు
రవి	0	3	18	0	3	18	మహన్యాస రుద్రాభిషేకం
చంద్ర	0	6	0	0	9	18	దుర్గారాధనము
కుజ	0	4	6	1	1	24	సుబ్రహ్మణ్యసేవ
రాహు	0	10	24	2	0	18	దుర్గాజపము
గురు	0	9	18	2	10	6	నమక పాఠ పారాయణం
శని	0	11	12	3	9	18	పరమేశ్వరపూజ
బుధ	0	10	6	4	7	24	విష్ణుపూజ
కేతు	0	4	6	5	0	0	సూర్యనమస్కారములు
శుక్ర	1	0	0	6	0	0	లక్ష్మిజపము

చంద్ర గ్రహం - 10 సంవత్సరములు

	కాలం			మొత్తం కాలం			
అంతర్దశ	సం	మా	ది	సం	మా	ది	జపశాంతి దానాదులు
చంద్ర	0	10	0	0	10	0	మహిషీ (గేదె) దానము
కుజ	0	7	0	1	5	0	స్కంధపూజసూర్యనమస్కారాలు
రాహు	1	6	0	2	11	0	మృత్యుంజయ జపము
గురు	1	4	0	4	3	0	పరమేశ్వరారాధనము
శని	1	7	0	5	10	0	మహిషదానము
బుధ	1	5	0	7	3	0	లక్ష్మీధ్యానము
కేతు	0	7	0	7	10	0	మేషదానము
శుక్ర	1	8	0	9	6	0	లక్ష్మీపూజ
సూర్య	0	6	0	10	0	0	గోదానము

కుజ గ్రహం - 7 సంవత్సరములు

	కాలం			మొత్తం కాలం			
అంతర్దశ	సం	మా	ది	సం	మా	ది	జపశాంతి దానాదులు
కుజ	0	4	27	0	4	27	సూర్యనమస్కారములు
రాహు	1	0	18	1	5	15	మృత్యుంజయ జపము
గురు	0	11	6	2	4	21	శివపూజ
శని	1	1	9	3	6	0	మృత్యుజయజపం, అన్నదానము
బుధ	0	11	27	4	5	27	సూర్యప్రార్థనం
కేతు	0	4	27	4	10	24	శ్రీరుద్రజపము
శుక్ర	1	2	0	6	0	24	దుర్గారాధనము
సూర్య	0	4	6	6	5	0	గోదానము
చంద్ర	0	7	0	7	0	0	గౌరీపూజ

రాహు గ్రహం - 18 సంవత్సరములు

	కాలం			మొత్తం కాలం			
అంతర్దశ	సం	మా	ది	సం	మా	ది	జపశాంతి దానాదులు
రాహు	2	8	12	2	8	12	సువర్ణ స్త్రీ ప్రతిమాదానం
గురు	2	4	24	5	1	6	రుద్రజపం

శని	2	10	6	7	11	12	రుద్రాభిషేకం
బుధ	2	6	18	10	6	0	విష్ణుసహస్రనామజపం
కేతు	1	0	18	11	6	18	నాగపూజ
శుక్ర	3	0	0	14	6	18	దుర్గాపూజ
సూర్య	0	10	24	15	5	12	సూర్యనమస్కారములు
చంద్ర	1	6	0	16	11	12	మృత్యుంజయజపము
కుజ	1	0	18	18	0	0	సుబ్రహ్మణ్యజపము

గురు గ్రహం - 18 సంవత్సరములు

	కాలం			మొత్తం కాలం			
అంతర్దశ	సం	మా	ది	సం	మా	ది	జపశాంతి దానాదులు
గురు	2	1	18	2	1	18	శ్రీరుద్రజపం
శని	2	6	12	4	8	0	మృత్యుంజయజపము
బుధ	2	3	6	6	11	6	గోదానము
కేతు	0	11	6	7	10	12	శివలింగార్చన
శుక్ర	2	8	0	10	6	12	కృష్ణమంత్రజపము
సూర్య	0	9	18	11	4	0	సూర్యనమస్కారములు
చంద్ర	1	4	0	12	8	0	మేషదానము
కుజ	0	11	6	13	7	6	మేషదానము
రాహు	2	4	24	16	0	0	తిలహోమము

శని గ్రహం - 18 సంవత్సరములు

	కాలం			మొత్తం కాలం			
అంతర్దశ	సం	మా	ది	సం	మా	ది	జపశాంతి దానాదులు
శని	3	0	3	3	0	3	దేవబ్రాహ్మణారాధనము
బుధ	2	8	9	5	8	12	మహిషీదానము
కేతు	1	1	9	6	9	21	మృత్యుంజయజపము
శుక్ర	3	2	0	9	11	21	అజాపంచకదానం (5 మేకలు దానమిచ్చుట)
సూర్య	0	11	12	10	11	3	సూర్యనమస్కారములు
చంద్ర	1	7	0	12	6	3	శ్వేతగోదానం
కుజ	1	1	9	13	7	12	మహిషీదానం
రాహు	2	10	6	16	5	18	దున్నపోతుదానం(సమవర్తి ప్రీత్యర్థం)
గురు	2	6	12	19	0	0	మేషదానం

బుధ గ్రహం - 17 సంవత్సరములు

	కాలం			మొత్తం కాలం			
అంతర్దశ	సం	మా	ది	సం	మా	ది	జపశాంతి దానాదులు
బుధ	2	4	27	2	4	27	దుర్గాపూజ
కేతు	0	11	27	3	4	24	మేషదానము
శుక్ర	2	10	0	6	2	24	శ్వేతగోదానము
సూర్య	0	10	6	7	1	0	సూర్యనమస్కారములు
చంద్ర	1	5	0	8	6	0	దుర్గాపూజ, దుర్గజపం
కుజ	0	11	27	9	5	27	సుబ్రహ్మణ్యస్వామి పూజ

రాహు	2	6	18	12	0	15	శివసహస్రనామార్చన
గురు	2	3	6	14	3	21	మృత్యుంజయజపం
శని	2	8	9	17	0	0	మహిషీదానము

కేతు గ్రహం - 7 సంవత్సరములు

	కాలం			మొత్తం కాలం			
అంతర్దశ	సం	మా	ది	సం	మా	ది	జపశాంతి దానాదులు
కేతు	0	4	27	0	4	27	బ్రాహ్మణులకు అన్నసమారాధన
శుక్ర	1	2	0	1	6	27	గౌరీపూజ
సూర్య	0	4	6	1	11	3	శివపూజ
చంద్ర	0	7	0	2	6	3	మృత్యుంజయజపము
కుజ	0	4	27	2	11	0	నవ(9)గౌరీ ప్రతిమాదానం
రాహు	1	0	18	3	11	18	మహిషీదానం
గురు	0	11	6	4	10	24	తిలదానం
శని	1	1	9	6	0	3	మృత్యుంజయజపం
బుధ	0	11	27	7	0	0	అజాపంచకదానం(5మేకలదానం)

శుక్ర గ్రహం - 7 సంవత్సరములు

	కాలం			మొత్తం కాలం			
అంతర్దశ	సం	మా	ది	సం	మా	ది	జపశాంతి దానాదులు
శుక్ర	3	4	0	3	4	0	జలపూరిత పాత్రదానము
సూర్య	1	0	0	4	4	0	సూర్యనమస్కారములు
చంద్ర	1	8	0	6	0	0	గౌరీపూజ
కుజ	1	2	0	7	2	0	సుబ్రహ్మణ్యస్వామి పూజ
రాహు	3	0	0	10	2	0	గౌరీపూజ

గురు	2	8	0	12	10	0	సహస్రనామ రుద్రజపము
శని	3	2	0	16	0	0	మహిషీదానము
బుధ	2	10	0	18	10	0	గౌరీపూజ
కేతు	1	2	0	20	0	0	ఛాగదానము

సూచన : జాతకచక్రమందు జరుగుచున్న దశాంతర్దశల ఆయా అధిపతులతో విభేదించి అనర్థకారములైనపుడు ది ద్వాదశ, షట్ అష్టక యోగములపుడు అంతర్దశాధిపతులు ద్వితీయ, సప్తమ స్థానములందున్నపుడు నీచ స్థానగతులైనపుడు పై పట్టికలలో చూపిన విధంగా జప, హోమ, దాన, అర్చాదికములు నెరవేర్చినచో అరిష్టములు నశించి, శాంతి, ఆరోగ్యములు సిద్ధించును.

ఆయా నక్షత్రజాతకులు ధరించదగు జాతిరత్న వివరణల పట్టిక

క్ర.సం.	నక్షత్రములు	నక్షత్రాధిపతి	మణి	ఆంగ్లనామము
1.	కృత్తిక, ఉత్తర, ఉ.షా.	రవి	కెంపు	Ruby
2.	రోహిణి, హస్త, శ్రవణం	చంద్ర	ముత్యము	Pearl
3.	మృగశిర, చిత్ర, ధనిష్ఠ	కుజ	పగడము	Coral
4.	ఆర్ద్ర, స్వాతి, శతభిషం	రాహువు	గోమేధికం	Agate
5.	పునర్వసు, విశాఖ, పూ.భా.	గురువు	పుష్యరాగము	Topaz
6.	పుష్యమి, అనూరాధ, ఉ.భా.	శని	నీలము	Sapphire
7.	ఆశ్లేష, జ్యేష్ఠ, రేవతి	బుధ	పచ్చ	Emerald
8.	మఘ, మూల, అశ్విని	కేతువు	వైఢూర్యము	Cats Eye
9.	పూ.ఫ., పూ.షా, భరణి	శుక్ర	వజ్రము	Diamond

సూచన : తమకు సరియగు మణిని 9 వీసముల ఎత్తూ బంగారు ఉంగరమునందు పొదిగి బ్రాహ్మణునిచే తమ తమ నక్షత్రాధిపతులకు అష్టోత్తరనామాలతో గ్రహకవచములతో అభిషేకము, గోత్రనామాలతో పూజించి, కుడిచేతి అనామిక వ్రేలునకు ధరించవలెను. ఈ పూజలు నిర్వహించిన బ్రాహ్మణుడు కాచని (పచ్చి) ఆవుపాలతో ఉంగరమునకు పూజాభిషేకములు జరుపవలెను. ఈ పూజాదికములు మండల దినములు జరిపించుట సర్వశ్రేష్ఠము.

గ్రహబాధా నివారణార్థముగ ఆచరించదగిన నియమావళి

శ్లో॥ దేవ బ్రాహ్మణ వందనాద్గురు వచస్సంపాదనాత్ప్రత్యహం ।
సాధునా మభి భాషణచ్ఛ్రుతి రవః శ్రేయః కథావర్ణనాత్ ।
హోమాదధ్వర దర్శనాచ్ఛ్రుతి మనోభావాజ్జపాద్దానతో
నో కుర్వంతి కదాచిదేవ పురుష స్యైవం గ్రహః పీడనమ్ ॥

భావం : దేవతామూర్తులకు, సద్బ్రాహ్మణులకు గౌరవపూర్వక నమస్కారములు సమర్పించాలి. గురుబోధలను భక్తితో అనుసరించవలెను. నిరంతర సత్సాంగత్యమున కాలము గడపాలి. వేదఘోష వినవలెను. శ్రేయోదాయకములైన కథాశ్రవణము ఉండాలి. హోమధూమము గృహమున వ్యాపించవలెను. హోమములను దర్శించవలెను. మనోనైర్మల్యము కలిగియుండవలెను. జపములు నిష్ఠతో జరిపి దానధర్మములను త్రికరణశుద్ధిగా నిర్వహించినచో గ్రహపీడనము నుండి ఉపశమనము సిద్ధించును.

శ్లో॥ పూర్వజన్మ కృతం పాపం వ్యాధి రూపేణ పీడ్యతే ।
తచ్ఛాంతి రౌషధైర్దానైః జపహోమ సురార్చనైః ॥

భావం : వ్యక్తి తాను పూర్వజన్మమున చేసిన పాపముగానీ, పుణ్యముగానీ, ఈ జన్మమున ఫలములనిచ్చును. పురాకృత పుణ్యవిశేషముచే అదృష్టము లభ్యమైనట్లే పురాకృత పాపము ఈ జన్మమున వ్యాధి రూపలో పీడించును. దానిని ఉపశమింపజేయుటకు ఔషధసేవనము, దానధర్మములు చేయుట, జపహోమాదులు నిర్వహించినచో గ్రహపీడనము నుండి ఉపశమనము సిద్ధించును.

ముఖ్య విషయ వివరణములు

శ్లో॥ మనశ్శుద్ధిర్జపాద్దానాత్ హోమాదధ్వర దర్శనాత్ ।
నో కుర్వతి గ్రహాః పీడాం దుష్టస్థాన స్థితా అపి ॥

భావం : ఏ గ్రహ శాంతికైననూ చేయు అర్చన, దాన, హోమ, జపాదులు చిత్తశుద్ధితో చేయుటచేతను, యజ్ఞయాగాది దర్శనముచేతను గ్రహములు దుష్టస్థాన స్థితములైననూ మనకు కీడు చేయవు అని భావము.

కావున దేనినైననూ త్రికరణశుద్ధితో దేవబ్రాహ్మణ భక్తి గలిగి దానధర్మములు ఆచరించువారు ఏ విధమైన గ్రహబాధలకు గురికారు. పంచాభౌతికమగు శరీరము బుద్బుధ ప్రాయము కావున బ్రాహ్మణునకు ఏది సమర్పించననూ

శ్లో॥ వాచాదత్తం మనోదత్తం ధారాదత్తం తథైవ చ ॥

భావం : వాగ్దత్తముగాగాని, మనోదత్తముగా గాని, ధారాదత్తముగా గానీ దానము చేయవలెను. అట్లు చేసినచో సకల సౌఖ్యములు మకూరును. బ్రాహ్మణునకు ఈయదగిన వస్తువులనే యీయవలయును. దానము చేసిన వస్తువును దేనినైనా సమర్పించనిచో రౌరవం నరకం వ్రజేత్ అనగా రరవము అను నరకమును చేరుదురని శాస్త్రము.

శ్లో॥ న విషం విష మిత్యాహుః బ్రహ్మస్వం విషముచ్యతే ।
విష మేకాకినం హన్తి బ్రహ్మస్వ పుత్ర పౌత్రకమ్ ॥

భావం : విషము విషమే కాదని, బ్రాహ్మణుని సొమ్మే విషమని యర్థము. విషము తిన్నవానినే చంపును. బ్రాహ్మణ ధనమనే విషము పుత్రపౌత్రులను వంశమును నశింపజేయును.

ఏలినాటి శని దోష నివారణోపాయములు

శని విగ్రహాన్ని ఇనుముతో చేయించి, దానిని ఒక మట్టి కుండలోగానీ, యినుపు పాత్రలోగానీ ఉంచాలి. దానిపై నల్లని వస్త్రమును కప్పి నల్ల పుష్పములు, నల్లగంధము, నల్లని పత్రములతో పూజించి బ్రాహ్మణునికిగానీ, నల్లని శూద్రునికిగానీ సువర్ణ సహితముగా దానమివ్వాలి. దానితోపాటు నువ్వులు కలిసిన అన్నము, పులగమును దానము చేసినచో ఏలినాటి శని దోష నివృత్తి జరుగును.

సూర్యాది గ్రహములకు మేషాది రాశి క్రమముగ శత్రు, మిత్ర, స్వక్షేత్ర, మూల, త్రికోణ, ఉచ్ఛ, నీచ రాశ్యాది నిర్ణయ చక్రము

గ్రహములు	మేషం	వృషభ	మిథున	కర్కాటక	సింహం	కన్య	తుల	వృశ్చిక	ధనూ	మకర	కుంభ	మీన
రవి	ఉచ్ఛ	శత్రు	సమ	మిత్ర	మూ॥త్రి॥ త్రి॥స్వక్షే॥	మిత్ర	శత్రు	మిత్ర	మిత్ర	శత్రు	శత్రు	మిత్ర
చంద్ర	మిత్ర	మూ॥త్రి॥ త్రి॥స్వక్షే॥	మిత్ర	స్వక్షేత్ర	మిత్ర	మిత్ర	సమ	నీచ	మిత్ర	మిత్ర	మిత్ర	సమ
కుజ	మూ॥త్రి॥ త్రి॥స్వక్షే॥	మిత్ర	శత్రు	నీచ	మిత్ర	శత్రు	సమ	స్వక్షేత్ర	మిత్ర	ఉచ్ఛ	శత్రు	సమ
బుధ	మిత్ర	మిత్ర	స్వక్షేత్ర	శత్రు	మిత్ర	మూ॥త్రి॥ త్రి॥స్వక్షే॥	మిత్ర	సమ	మిత్ర	మిత్ర	సమ	నీచ
గురు	మిత్ర	శత్రు	శత్రు	మిత్ర	మిత్ర	శత్రు	శత్రు	మిత్ర	మూ॥త్రి॥ త్రి॥స్వక్షే॥	మిత్ర,నీచ	సమ	స్వక్షేత్ర
శుక్ర	సమ	స్వక్షేత్ర	మిత్ర	శత్రు	శత్రు	మిత్ర	మూ॥త్రి॥ త్రి॥స్వక్షే॥	మిత్ర	శత్రు	మిత్ర	మిత్ర	ఉచ్ఛ
శని	శత్రు,నీచ	మిత్ర	మిత్ర	శత్రు	శత్రు	మిత్ర	ఉచ్ఛ	శత్రు	సమ	స్వక్షేత్ర	మూ॥త్రి॥ త్రి॥స్వక్షే॥	మిత్ర

గౌరీ పంచాంగానుసార కాల ముహూర్త పట్టిక

సూచన : పగటి భాగము 12 గంటలను 8 సమాన కాలభాగములుగాను, రాత్రి భాగము 12 గంటలను 8 సమాన కాలభాగములుగాను, విభజించడం జరిగింది. ఒక్కొక్క కాలభాగములో గం.1.30 నిముషములుండునని గ్రహించాలి.

కాలభాగము	సమయము	గం.ని-గం.ని	కాలభాగము	సమయము	గం.ని-గం.ని
1	ఉదయం	6.00-7.30	5	మధ్యాహ్నం	12.00-1.30
2		7.30-9.00	6		1.30-3.00
3		9.00-10.30	7		3.00-4.30
4		10.30-12.00	8		4.30-6.00

	కాలం	ఆది	సోమ	మంగ	బుధ	గురు	శుక్ర	శని
పగటి ముహూర్తములు	ఉ1	ఉద్యో	అమృ	రోగం	విష	ఉద్యో	రోగం	విష
	ఉ2	లాభం	విషప్రాప్తి	ఉద్యోగం	అమృతం	విషప్రాప్తి	జ్వరం	అమృతం
	ఉ3	విషప్రాప్తి	ఉద్యోగం	జ్వరం	శుభకరం	జ్వరం	అమృతం	జ్వరం
	ఉ4	అమృతం	లాభం	లాభం	ఉద్యోగం	లాభం	విరోధం	ఉద్యోగం
	మ5	శుభకరం	రోగం	అమృత	రోగం	అమృతం	లాభం	శుభకరం
	మ6	ధనం	అమృతం	ఉద్యోగం	శుభం	విషప్రాప్తి	సుఖప్రాప్తి	లాభం
	మ7	అమృతం	ఆదాయం	విషప్రాప్తి	ధనం	విరోధం	ధనం	ధనం
	మ8	విషప్రాప్తి	ధనం	లాభం	అమృతం	జ్వరం	అమృతం	లాభం

	కాలం	ఆది	సోమ	మంగ	బుధ	గురు	శుక్ర	శని
రాత్రి ముహూర్తములు	సా1	శుభకరం	రోగం	జ్వరం	లాభం	సుఖప్రాప్తి	అమృతం	విషప్రాప్తి
	సా2	అమృతం	లాభం	ఉద్యోగం	రోగం	రోగం	జ్వరం	ఉద్యోగం
	సా3	జ్వరం	ఉద్యోగం	విరోధం	విషప్రాప్తి	విరోధం	విరోధం	శుభకర
	సా4	రోగం	ధనం	లాభం	ఉద్యోగం	లాభం	లాభం	అమృతం
	రా5	విరోధం	రోగం	రోగం	శుభకరం	ఉద్యోగం	శుభకర	విరోధం
	రా6	లాభం	అమృతం	లాభం	లాభం	జ్వరం	ధనం	రోగం
	రా7	ఉద్యోగ	విషప్రాప్తి	ఉద్యోగం	ధనం	లాభం	అమృత	అమృత
	రా8	రోగం	జ్వరం	ధనం	లాభం	ఉద్యోగం	విషప్రాప్తి	లాభం

రాహుకాలము గంటలలో		గుళికకాలము	
సూర్యోదయము గం. 6.00 అయినపుడు			
ఆది	సా.4.30 నుండి 6.00వరకుకు	ఆది	ప. 3.00 నుండి 4.30 వరకు
సోమ	ఉ. 7.30 నుండి 9.00వరకు	సోమ	ప. 1.30 నుండి 8.00 వరకు
మంగ	ప. 3.00 నుండి 4.30 వరకు	మంగ	ప. 2.00 నుండి 1.30 వరకు
బుధ	ప. 12.00 నుండి 1.30 వరకు	బుధ	ఉ. 10.30 నుండి 12.30 వరకు
గురు	ప. 1.30 నుండి 3.00 వరకు	గురు	ఉ. 9.00 నుండి 10.30 వరకు
శుక్ర	ఉ. 10.30 నుండి 12.00 వరకు	శుక్ర	ఉ. 7.30 నుండి 9.00 వరకు
శని	ఉ. 9.00 నుండి 10.30 వరకు	శని	ఉ. 6.00 నుండి 7.30 వరకు

యమగండ కాలము		వార దుర్ముహూర్తములు
పగలు	రాత్రి	మొదలు నుండి 0.48 ని॥ యుండును
ఆది ప.12.00-1.30	రా. 6.00-7.30	ఆది సా. 4.24 నుండి 5.12 వరకు
సోమ ప.10.30-12.00	రా.3.00-4.30	సోమ మ.12.24ల. పునః.మ.2.48
మంగ ప.9.00-10.30	రా.1.30-3.00	మంగ ఉ.8.24ల పునః రా.10.48ల
బుధ ప.7.30-9.00	రా.12.00-1.30	బుధ ఉ.11.36ల పునః మ.12.24కు
గురు ప.6.00-7.30	రా.10.30-12.00	గురు ఉ.10.00ల పునః మ.2.48ల
శుక్ర ప.3.00-4.30	రా.9.00-10.30	శుక్ర ఉ.8.24ల పునః మ.12.24ల
శని ప.1.30-3.00	రా.7.30-9.00	శని ఉ.6.00నుండి ఉ.7.36కు

గమనిక : పైన చూపిన యమగండ దుర్ముహూర్తములు ప్రతివారము స్పృశించును. ప్రతి దుర్ముహూర్త కాలం రెండు ఘడియలు మాత్రము సర్వ శుభకార్యములందు (వర్జ్యము) త్యజింపదగినది.

తిథి సంధిగత గండములు

అమావాస్య-ప్రతిపత్తి (పాడ్యమి) సంధి, పూర్ణిమ - ప్రతిపత్తి (పాడ్యమి) సంధి, పంచమి - షష్ఠి - సంధి, దశమి -ఏకాదశి - సంధి ఈ సంధి సమయమంలో 2 ఘడియలు శిశుగండము.

గండ పురుష స్థితి

గండ పురుషుడు భిన్న మాసాల్లో వేర్వేరుచోట్ల సంచరించుచు విబిన్న ఫలితాలనిచ్చును.

చైత్రము, భాద్రపదము, ఆశ్వయుజము, కార్తీకములందు పాతాళమునందు చరించును. శుభకరుడు, వైశాఖము, శ్రావణము, మాఘము, ఫాల్గుణ మాసములలో స్వర్గలోకమునందును, శుభకరుడు, జ్యేష్ఠము , ఆషాఢము, మార్గశీర్షము, పుష్యములందు భూలోకమున సంచరించును. గండపురుషుడు భూలోకమున సంచరించునపుడు రజస్వల ప్రసూతి సమయాన మరణము నిచ్చును.

మేషాది రాశులకు పుష్కరాంశములు

లగ్నములు	ఘ.వి.	గం.ని.	పుష్క	గం.ని
మేషం	04-00	1.36	02-48	1.07
వృషభం	04-30	1.48	02-06	0.50
మిథునం	05-15	2.06	04-12	1.41
కర్కాటకం	05-30	2.12	01-17	0.31
సింహం	05-30	2.12	03-51	1.32
కన్యా	05-15	2.06	04-12	1.41
తులా	05-15	2.06	04-12	1.41
వృశ్చికం	05-30	2.12	03-36	1.26
ధనుస్సు	05-30	2.12	03-36	1.26
మకరం	05-15	2.06	02-27	0.59
కుంభం	04-30	1.48	03-36	1.26
మీనం	04-00	1.36	00-56	0.22

సూచన : పైన పుష్కరాంశములకు సరియగు ఘడియలు మరియు విఘడియలు గంటలు, నిముషములు చూపబడినవి. ఆయా రాశుల లగ్న ప్రవేశము కాలము అంశలలో కాని లేక ఘడియ విఘడియలలోనేకాని గంటలు నిమిషములలోనే కాని పుష్కరముండును. అనగా షడ్వర్గములలో అన్ని శుభములే వచ్చును.

శాంతి కొరకు అగ్ని మరియు ఆహుతి చూచు పద్ధతి

శ్లో॥ సైకాతిథిర్వారయుతా యుగాప్తా శేషేగ్రే భువివహ్నివాసః
సౌఖ్యాయ హోమే శశియుగ్మ శేషే ప్రాణార్ధనాశౌ దివిభూతలేచ ॥

గ్రహశాంతి లేదా హోమము మొదలైనవి జరుపదలచి నిర్ణయించిన దినమునందు గల తిథి సంఖ్యకు ఒకటి కలిపి ఆ వచ్చినదానికి ఆ దినమునాటి వారసంఖ్య కూడా కలిపి ఆ మొత్తమును నాలుగుచే భాగించినచో వచ్చిన శేషము.

'0' లేదా 3 అయినచో అగ్ని మృత్యులోకమున నుండుటచే శాంతికి హోమానికి సౌఖ్యకారకము. శేషము '1' అయినచో అగ్ని ఆకాశములోనుండుటచే అది ప్రాణనాశనము. శేషము '2' అయినచో అగ్ని పాతాళముననుండుటచే అది ధననాశకారియగును. కావున '0' లేదా 3 శేషములుగా వచ్చినపుడే శాంతిహోమాలు నిర్వహించుట శ్రేయస్కరము.

శ్లో॥ తరణి విట్భృగుభాస్కర చంద్రమా కుజసురేజ్యవిదుంతుదకే తవ ।
శ్లో॥ సూర్యభాద్గణ సంకృత్వా ప్రత్యేకం చ త్రయం న్యసేత్ ।
హోమాహుతిః ఖలేవేష్టా శుభదాశుభ ఖే చరే !!

భావము : సూర్యనక్షత్రము నుండి ప్రారంభించి నిత్యనక్షత్రముల వరకూ లెక్కించి ముందు చెప్పిన విధంగా వరుస ప్రకారము ప్రతి గ్రహమునకు మూడేసి నక్షత్రముల చొప్పున విభజన చేయాలి. 27 నక్షత్రములు 9 విభాగములుగా వచ్చును. ఆదికి సూర్యుడు ఉండాలి. సూర్యుడు, బుధుడు, శుక్రుడు, శని, చంద్రుడు, కుజుడు, గురుడు, రాహువు, కేతువు అను క్రమాన్ని పాటించాలి. పాపగ్రహ ముఖములయందు అనగా రవి, కుజ, శని, రాహు-కేతు గ్రహములలో వచ్చు నక్షత్ర సమయంలో హోమ కర్మ అశుభకరమనియు, మిగిలిన నాలుగు అనగా చంద్ర, బుధ, గురు శుక్రుల ముఖములయందు హోమకర్మ శుభకరమనియు, అనగా చంద్ర, బుధ, గురు, శుక్రుల ముఖములయందు హోమకర్మ శుభకరమనియు, మిగిలిన నాలుగు అనగా చంద్ర, బుధ, గురు, శుక్రుల ముఖములయందు హోమకర్మ శుభప్రదమని శాస్త్రనిర్ణయము.

అపశకున శాంతి

ఒక శుభకార్యారంభమున అపశకున ప్రాప్తి జరిగినచో ఆ కార్యమును అక్కడితో విరమించి పాద ప్రక్షాళనము చేసికొన భగవన్నామస్మరణము చేసి విరామము తరువాత ఆ కార్యమును ప్రారంభించినచో ఆ కార్యము దిగ్విజయముగా సిద్ధించును.

జ్వరమునకు క్రూర నక్షత్ర శాంతి

క్రూర నక్షత్రములలో, వారములలో, తిథులలో జ్వరము వచ్చినచో, మృత్యుభయ నివారణము కొరకై ఒక క్రొత్త ప్రమిదను తీసుకొని దానిలో ఆముదమును, నూనె, నెయ్యి, సమాన భాగములుగా కలిపి, మూడు వర్ణములుగల నూలు వత్తిని సిద్ధం చేయాలి. ఆ ప్రమిద క్రింద నవధాన్యాలు పోసియుంచి, మూడు దినముల పాటు దీపారాధనచేయాలి. ఈ ప్రక్రియను మృత్యుభయ నివారణ దీపారాధన అంటారు. దీనిద్వారా అపమృత్యుభయముండదు.

జ్వరచక్రము

ఆర్ద్ర పునర్వసు పుష్యమి మృగశిర	ఆశ్రేష మఘ పుబ్బ	ఉ.ఫ. హస్త చిత్త	స్వాతిజ్యేష్ట విశాఖ అనూ	ఉ.షా మూల పూ.షా	శతభిషం శ్రవణం ధనిష్ఠ	రేవతి పూ.భా. ఉ.భా.	కృత్తిక అశ్విని భరణి	రోహిణి

ఈ చక్రాధారముగా జ్వరదినమున రవి, చంద్ర గ్రహాలున్న రేఖపైననే జన్మనక్షత్రము కూడా వచ్చినచో అది మృత్యుఘడియ సమీపించినదని యర్థము.

రోగనక్షత్ర సంబంధిత విషయ వివేచన

రోగము ప్రారంభమైనర దినమున ఉన్న నక్షత్రమును బట్టి ఆ రోగము ఎన్ని దినములుండునో చెప్పవచ్చును.

1. అశ్విని-కృత్తిక-మూల నక్షత్ర దినములలో వచ్చు రోగములు 9 దినములు.
2. రోహిణి-పూర్వఫల్గుణి-పునర్వసు-పుష్యమి-ఉత్తర ఫల్గుణిలలో వచ్చు రోగములు 7 దినములు.
3. మఖ నక్షత్రమందు ఆరంభమగు రోగము 2 దినములు.
4. ధనిష్ఠ, విశాఖ, హస్త నక్షత్రములలో వచ్చునది 15 దినములు.
5. మృగశిర, ఉత్తరాభాద్ర 30 దినములు.

రేవతి, అనూరాధలలో వచ్చునది కష్టముతో నివారణకు వచ్చును.

ఆశ్రేష-హస్త-స్వాతి-పూర్వఫల్గుణిలలో వచ్చినవి అతి కష్టముతో నివారింపబడును.

శీఘ్ర రోగ నివారణకు శాంతి

రోగము ప్రారంభమైన దినమునందుగల నక్షత్రమును చూచుకొని, ఆ నక్షత్రాధి దేవత రూపమును సువర్ణ పత్రము (బంగారు రేకు)పై వ్రాయించాలి. షోడశోపచారసంయుతముగా పూజలు చేయించాలి. ఆవిధంగా పూజించిన ఆ చిత్రమును బ్రాహ్మణులకు దక్షిణ తాంబూల సహితంగా దానమివ్వాలి. తద్వారా రోగము శాంతించి ఆరోగ్యము చేకూరును.

నష్టవస్తు ప్రాప్తి ప్రశ్న

ప్రశ్నవేసిన తిథివార నక్షత్రములు కలిపి 10చే గుణించాలి. ఆ వచ్చినదానితో 3 భాగిస్తే వచ్చే శేషము. 1 అయినచో పోయిన వస్తువు భూమిలోను, 2 అయినచో భాండమునందు, 3 అయినచో జలమునందు 4 అయినచో సేడయందును, 7 అయినచో భస్మము లేదా ఇసుకలోనున్నదని ఊహించుకొనవలెను.

శరీరభాగాల అదిరిపాటు ఫలములు

అవయవము	ఫలము	అవయవము	ఫలము
కుడిప్రక్క	శుభం	క్రింది పెదవి	విందు వినోదం
ఎడమప్రక్క	మిశ్రఫలం	గడ్డము	లాభం
నడినెత్తిన	విందుభోజనం	కుడిచెక్కిలి	అర్థలాభం
నొసటిభాగం	శుభం	ఎడమచెక్కిలి	చోరభయం
కుడిచెంప	అధికారభయం	కుడిభుజం	రతిసౌఖ్యం
ఎడమచేయి	ఉద్యోగప్రాప్తి	ఎడమభుజం	ప్రమాదం
కుడికన్ను (స్త్రీ)	కీడు	రొమ్ముభాగం	అర్థప్రాప్తి
ఎడమకన్ను (స్త్రీ)	శుభం	చేతులు	వాహనసౌఖ్యం
కుడికన్ను (పురు)	శుభం	అరచేయి	సంతానవృద్ధి
ఎడమకన్ను (పురు)	కీడు	కుడితొడ	భయం
ఉభయనేత్రములు	సర్వభుభం	మోకాళ్లు	రుగ్మత
అరికాళ్ళు	సౌఖ్యము	మీదుకాళ్ళు	ధాన్యవృద్ధి
ముక్కు	రోగం	ప్రక్కలందు	భూషణసిద్ధి
పైపెదవి	విరోధము		

తులసి వృక్ష మహిమ

ప్రతి ఇంటి ముందు తులసిమొక్కకు పూజలు జరుగుచుండుట శ్రేయస్కరము. తులసి విష్ణువుకు ప్రీతికరము. నిరంతరము భక్తిశ్రద్ధలతో తులసిని పూజించువారు విష్ణులోకమున వసించెదరని పురాణోక్తము. తులసి ఆరోగ్యకారి, అనేక ఆయుర్వేద ఔషధములతో అనుపానముగా తులసిని చెప్పుదురు.

తుమ్ములకు శకునములు

కం॥ రెండును తుమ్మిన సఫలము ఖండితముగ తుమ్మి చీదగా మరణమగున్ ।
మెండుగ తుమ్ముచు నడచిన జెందును దోషములు నరుదు శిఖి నరసింహ ॥

భావం : రెండుసార్లు తుమ్ము సత్ఫలితములనిచ్చును. ఒకసారి తుమ్మిన వెంటనే చీదితే మరణము సంభవించును. వరుసగా తుమ్ముచూ నడుచుచున్నచో పలు దోషములు కలుగును.

కం॥ పసిబాల శిశువువేశ్యయు పసిగల బాలెంతతుమ్ము బంగారు సుమీ ।
వెస మాల కుంటి క్లుత మొనసిన బహుకార్యముల సిద్ధి శిఖి నరసింహ ॥

భావం : పసిబాలుడుగానీ, శిశువుగానీ, వేశ్యగానీ, బాలెంతరాలుగానీ తుమ్మినచో అది సర్వశుభప్రదము. మాలవాని తుమ్ము, కుంటివాని తుమ్ము సర్వకార్య విజయకారకము. మాల యనగా కటిక వృత్తి చేయుటచే నస్పృశ్యుడైనవాడని గ్రహించునది.

కం॥ నాలుగు పదముల జీవము నాలోచనమపుడు నయనమానడ తుమ్మిన ।
వాలాయము మరణాంతము శ్రీలొలా తప్పదండ్రు శిఖినరసింహ ॥

భావం : మనము ఏదైనా తీవ్రంగా ఆలోచించుచున్నప్పుడు చతుష్పాదజీవి (నాలుగు కాళ్ళు జంతువు) తుమ్మినచో అది మరణసూచనమని గ్రహించాలి.

సర్పభీతి నివారణ

సర్పములు సంచరించు స్థలమందు మనము సంచరించవలసినచో ఎక్కువగా చప్పట్లు కొడుతూ మనసులో **"ఆస్తికమహాఋషి"** అని మాటిమాటికి స్మరించిన సర్పభీతి తొలగును.

కూపారంభము

పూర్ణచంద్రుడు గురు-శుక్రులనుండి చూచుచున్న పాపగ్రహముల దృష్టి లేకుండ యుండి దశమకేంద్రమున శుభగ్రహములుండి యుండవలెను. వానితోపాటు తదియ, పంచమి, సప్తమి త్రయోదశి తిథులు.

సోమ, బుధ, గురు, శుక్రవారములు - రేవతి,ఉత్తరాషాఢ, హస్త, అనూరాధ, శ్రవణ, రోహిణి, మఘ, పునర్వసు నక్షత్రములు.

మీన, కర్కాటక, మిథున లగ్నములు కూపారంభమునకు శుభకరములు.

బీజావాపనము

అష్టమశుద్ధి శ్రేష్ఠము - విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి త్రయోదశులు.

సోమ, బుధ, గురు, శుక్రవారములు.

ధనిష్ఠ, శతభిషం, రేవతి, స్వాతి, పునర్వసు, మఖ, మృగశిర, రోహిణి, ఉత్తరఫల్గుణీ, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, అనూరాధ, మూల, శ్రవణం, హస్త, నక్షత్రములు.

వృషభము, మీనం, కర్కాటకము, కన్య, తుల, ధనుర్లగ్నములు శ్రేష్ఠములు.

ఉలూఖల (రోలు) స్థాపనం

విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, ఏకాదశి, త్రయోదశి, చతుర్దశి తిథులు.

సోమ, బుధ, గురు శనివారములు - అశ్విని, మృగశిర, అనూరాధ, హస్త, చిత్త, స్వాతి, రోహిణి, పునర్వసు, ఉత్తరఫల్గుణి, మూల, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర నక్షత్రములు.

సింహము, వృశ్చికము, కుంభలగ్నములు మంచివి.

నాలుగు దిక్కులు, వెన్నుకర్రలు, స్తంభములు, బావి పోటీలేకుండా చూచుకోవాలి. శని నవమ స్థానంలో ఉంటే శుభకారకం.

క్రొత్త పొయ్యి వేయుటకు

పాడ్యమి, విదియ పంచమి, సప్తమి, అష్టమి, ద్వాదశి, త్రయోదశి, పౌర్ణమి తిథులు.

ఆది, మంగళ, గురువారములు - మీనము, సింహము, కన్య, వృషభం, ధనుస్సు, తుల, మేషలగ్నములు శుభప్రదములు.

కుజుడు ఏడవ ఇంట ఉన్నచో శుభప్రదం. ఇంటిలో ఆగ్నేయంలో మాత్రమే పొయ్యి వేయాలి.

గోశాల నిర్మాణము (పశువులపాక)

విదియ, తదియ, పంచమి, సప్తమి, ఏకాదశి, త్రయోదశి తిథులు. సోమ, బుధ, గురు, శుక్రవారములు.

మృగశిర, పూర్వాభాద్ర అశ్విని, పుష్యమి, హస్త, పునర్వసు నక్షత్రములు యోగ్యములు. వృషభలగ్నమున్నపుడుగానీ, తదంశమునందుగానీ, గురువారం - పుష్యమి నక్షత్రము కలిసిననాడు గోశాల నిర్మిస్తే మృగముల భయం, చోరభయం ఉండవు.

నూతన ధాన్యము వాడకమునకు

విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, ఏకాదశి, త్రయోదశి తిథులు. మేషము, వృశ్చికము, మీన లగ్నములు.

పునర్వసు, పుష్యమి, అశ్విని, మూల, ధనిష్ఠ, రోహిణి, రేవతి, చిత్త, శ్రవణం, శతభిషం, హస్త, స్వాతి, మఘ, మృగశిర, అనూరాధ, ఉత్తరాత్రయం నక్షత్రములు యోగ్యములు.

రెండింట చంద్రుడు లేకుండా చూసుకోవాలని శాస్త్రనిర్ణయం.

పంక్తిభోజన నిర్ణయం

పంక్తిభోజనమందు కూర్చున్నయెడల ఎవరైనా దుర్మార్గుడున్నచో అతని పాతకములు అందరికీ అంటును. ఉత్తముడైనవాడు పంక్తిలో భుజింపరాదు. అట్టి అవసరమున్నయెడల ఒకరికొకరి మధ్య జలమో, బస్మమో, తృణమో, సూత్రమో వ్యవధానముండాలని శాస్త్రోక్తము.

శూన్యతిథులు

చైత్రాష్ట మీన వమ్యోచ వైశాఖే ద్వాదశీ తిథీ । శ్రావణే ద్వితృతీయేచ భాద్రే భూనేత్ర సమ్మితే ॥ అశ్వినే దశమీ రుద్రా సప్తమ్యష్టో చ మార్గకే । చతుర్థీ పంచమీ పౌశ్యే శూన్యాస్తాః పక్ష యోర్ద్వ యే ॥ కార్తీకే పంచమీ కృష్ణా తదా శుక్ల చతుర్దశీ । ఆషాఢే బహుళా షష్టీ శుక్ల పక్షేతు సప్తమీ ॥ చతుర్థీ ఫల్గుణే కృష్ణా శుక్లే పక్షే తృతీయకా । జ్యేష్టే చతుర్దశీ కృష్ణా శుక్లే చైవ త్రయోదశీ కృష్ణాతు పంచమీ మాఘే షష్టీ శుక్లే ప్రకీర్తితా ॥

తా॥ చైత్రమాసమునందు - అష్టమీ, నవమీ; శ్రావణమాసమునందు - ద్వితీయ, తృతీయ, భాద్రపదమాసమునందు -ప్రతిపదా - ద్వితీయ, పౌష్యమాసమునందు - చతుర్థీ, పంచమి, ఆశ్వీయుజ మాసము - దశమీ, ఏకాదశీ, మార్గశిర మాసమున - సప్తమీ, అష్టమీశూన్యతిథులుగా గమనించగలరు.

ఈ క్రింద తెలుపబడిన తిథులు ఆయా మాస, పక్షములందు శూన్యతిథులనబడును.

కార్తీక : బ. పంచమి, శు. చతుర్దశి **ఆషాఢ** : బ. షష్ఠి శు. సప్తమి **ఫాల్గుణ** : బ. చతుర్థి, శు. తదియ **జ్యేష్ఠ** : బ. చతుర్దశి, శు. త్రయోదశి **మాఘ** : బ. పంచమి, శు. షష్ఠి

శ్రీరామచక్రము

9	6	5	4
7	5	10	14
12	13	11	8
16	3	1	15

బాలునిచేత చక్రములో పుల్లను తాకించి దాని ఫలము తెలుసుకొనవలెను. 1. రాముని వలనస్థానశనం. 2. సీతవలన దుఃఖ సంభవం 3. లక్ష్మణునివలన కార్యసిద్ధి. 4. విభీషణుని వలన కార్యసిద్ధి, 5. కుంభకర్ణునివలన మరణం, 6. రావణునిచే కులక్షయం, 7. అంగదునిచే రాజ్యనిశ్చయం, 8. సుగ్రీవునిచే బంధు దర్శనం, 9. ఇంద్రజిత్తుచే మంగళప్రదము, 10. జాంబవంతుని వలన దీర్ఘాయుష్యం, 11. ఆంజనేయునివలన సంతోషము, 12. కైకేయి వలన కార్యనాశనము, 13. కౌసల్య వలన కార్యసిద్ధి, 14. శూర్పణఖచే మహాభయం, 15. భరతునివలన కార్యసఫలం, 16. గుహునివలన సంతోషము.

